# సీఎం రేవంత్ రెడ్డికి హైకోర్టులో ఊరట

**కేసులో వ్యక్తిగత హాజరు నుంచి మినహాయింపు**



**హైదరాబాద్,సెప్టెంబర్2:** తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డికి హైకోర్టులో ఊరట లభించింది. 2021లో నమోదైన కేసులో వ్యక్తిగత హాజరు నుంచి తెలంగాణ హైకోర్టు మినహాయింపు ఇచ్చింది. కౌంటర్ దాఖలు చేయాలని పబ్లిక్ ప్రాసిక్యూటర్ పల్లె నాగేశ్వర్ రావును కోర్టు ఆదేశించింది. తదుపరి మిగతా 2లో...


# DD9 వార్త

తెలుగు దినపత్రిక

www.dd9vaartha.com

సంపుటి : 01 సంచిక : 28 బుధవారం, సెప్టెంబర్ 03, 2025 , పేజీలు - 12 వెల : 3/-



DD9 వార్త & పత్రికకు
CHANNEL
ఈ క్రింద సూచించిన ప్రాంతాలకు
విలేకరులు కావలెను
కూకట్ పల్లి | పటాన్ చెరు | ఎల్ బి నగర్ | మెదక్ | చార్మినార్ | అల్వాల్ | ఖైరతాబాద్ | మోండా | బంజారాహిల్స్ | శ్రీనగర్ కాలని | మియాపూర్ | కంటోన్మెంట్ | గజ్వేల్ | హిమాయత్ నగర్ | గోల్నాక | శేరిలింగంపల్లి | నార్సింగ్ | వివేక్ నగర్ | కుత్బుల్లాపూర్ | పేట్ బషీరాబాద్ | నాచారం | సికింద్రాబాద్
Call: 7013974008
DD9 VARTHA


- **నేడు కవిత పదవికి పార్టీకి రాజీనామా?**
- **కవిత కొత్త పార్టీ పేరు దాదాపు ఖరారు?**
- **టిజెఆర్ఎస్ లేదా న్యూటిఆర్ఎస్**
- **రెండు మూడు రోజుల్లో కొత్త పార్టీ ప్రకటన?**
- **రాష్ట్రమంతటా కవిత దిష్టిబొమ్మల దహనం,ఫ్లెక్సీ లలో కవిత ఫోటో లు తొలిగింపు**
- **బతుకమ్మ అంటే కవిత-కవిత అంటే బతుకమ్మ**




**డిడి9 వార్త పొలిటికల్ బ్యూరో**

రాష్ట్రమంతటా కవిత దిష్టిబొమ్మల దహనం,ఫ్లెక్సీ లలో కవిత ఫోటో లు తొలిగింపు,పదేళ్లపాటు తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ సంపూర్ణాధికారాన్ని చెలాయించింది. ఆ కాలంలో కవిత పేరు,పార్టీ రెండో వరుసలో కాకుండా మొదటి వరుసలోనే వినిపించేది. ముఖ్యమంత్రి కుమార్తెగా, పార్టీ అధ్యక్షుని వారసురాలిగా, అన్న కేటీఆ ర్‌కు తోడుగా కవితకు ప్రత్యేకమైన గౌరవం, స్థానమూ దక్కాయి. అభివృద్ధి కార్యక్రమాలు, పార్టీ వ్యూహాలు, అం తర్జాతీయ వేదికలపై తెలంగాణ ప్రతినిధిత్వం అన్నింటి లోనూ ఆమెకు చోటు ఉండేది.కానీ 2023 ఎన్నికలతో బీఆర్ఎస్ అధికారం కోల్పోయిన తర్వాత పరిస్థితులు క్రమ ంగా మారాయి. అధికారం కోల్పోయిన పార్టీ లోపలే విభే దాలు, అసంతృప్తులు పెరిగాయి. కవితపై కేసులు, వివా దాలు ప్రభావం చూపించాయి. చివరికి పార్టీ సస్పెన్షన్ వరకు వెళ్లడం ఆమె రాజకీయ జీవనంలో పెద్ద మలుపుగా నిలిచింది. ఒకప్పుడు అందరూ వెంట నడిచిన పరిస్థితి, ఇప్పుడు ఒక్కరే మిగిలిపోయిన దశగా మారింది.ఒక ముఖ్యమంత్రి కుమార్తెగా కవిత అన్ని అవకాశాలను, సుఖా లను, గౌరవాలను అనుభవించారు. మంత్రుల సమాన స్థాయిలో గౌరవం, అధికారం, ప్రతిష్ట ఆమెకు సహజంగానే వచ్చాయి. కానీ అదే కవిత, నేడు పార్టీ నుంచి బయటకు రావాల్సిన దశ ఎదుర్కొంటున్నారు.ఇది కేవలం ఒక రాజకీయ మార్పు మాత్రమే కాదు ఒక "మానవీయ కథ". నిన్నటి వరకు అందరి మధ్యలో వెలుగొందిన నాయకురాలు, నేడు ఒంటరిగా నిలబడటం సహజంగానే ప్రజల్లో సహానుభూతి రేకెత్తిస్తోంది. ఇది ఒక భావోద్వేగ దృశ్యం "ఎంత ఉన్నత స్థానంలో ఉన్నా, రాజకీయాల్లో ఒంటరితనం తప్పదని" చూపిస్తోంది.కవిత పరిస్థితుల్లో అనేక అంశాలు ప్రజల్లో సహానుభూతిని పెంచుతున్నాయి:ఒక ముఖ్యమంత్రి కుమా ర్తెగా ఉన్న గౌరవం నుంచి బయటపడటం.పదేళ్లపాటు కీలక స్థానంలో ఉన్నా, నేడు ఒంటరితనంలో మిగలడం.నిన్న టివరకు అందరూ వెంట ఉన్నా, నేడు ఒక్కరే వదిలేయడం" అనే భావన.కేసులు, రాజకీయ ఒత్తిళ్లు, పార్టీ లోపలి అసంతృప్తులు ఇవన్నీ కలిసి ఆమెను మానవీ యంగా మరింత బలహీనంగా చూపిస్తున్నా యి.కానీ రాజకీయ విశ్లేషకుల దృష్టిలో ఇదే పరిస్థితి, కొత్త శక్తిని కలిగించే అవకాశం కూడా అవుతుంది. ఎందుకంటే సహానుభూతి అనే భావోద్వేగం, ఓటర్ల మనసుల్లో పెద్ద మార్పు తేగల శక్తి అంటున్నారు

**కవిత కొత్త పార్టీ పేరు దాదాపు ఖరారు?**

ఈ నేపథ్యంలోనే నేడు కవిత పదవికి పార్టీకి రాజీనామా చేసే యోచనలో ఉన్నట్లు సన్నిహిత వర్గాల సమాచా రం,అంతేకాదు "కవిత కొత్త పార్టీ" పెడుతున్నట్లు,రెండు మూడు రోజుల్లో ప్రకటిస్తున్నారనే ఊహాగానాలు కూడా బలంగానే వినిపిస్తున్నాయి. పేర్ల పరంగా కూడా రెండు మూడు వేరియంట్లు బయటకొస్తున్నాయని "టిజెఆర్ఎస్ (తెలంగాణ జాగృతి రాష్ట్ర సమితి) లేదా "న్యూటీఆర్ఎస్" (న్యూతెలంగాణ రాష్ట్ర సమితి)లు అని,పార్టీ నిజంగానే పెడితే అది కేవలం ఒక రాజకీయ వేదిక మాత్రమే కాదు కవిత వ్యక్తిగతంగా తనను తిరిగి నిరూపించుకునే ఒక వేదిక. బీఆర్ఎస్‌లో లభించని గుర్తింపు, గౌరవం ఆమెకు కొత్త పార్టీ ద్వారా లభించే అవకాశం ఉంది. ముఖ్యంగా మహిళా వర్గాలు, అసంతృప్తి బీఆర్ఎస్ నాయకులు, కొత్త తరానికి చెందిన యువకులు వీరు ఆమెకు బలంగా నిలబడే అవకాశముంది.

**బీఆర్ఎస్, తెలంగాణ రాజకీయాలపై ప్రభావం**

కవిత కొత్త పార్టీ నిజమైతే, బీఆర్ఎస్‌కి ఇది గట్టి దెబ్బ. రెండు సంవత్సరాలుగా ఇప్పటికే బలహీనమవుతున్న బీఆర్ఎస్, ఈ కొత్త విభజనతో మరింత దెబ్బతినే అవకాశం ఉంది. ముఖ్యంగా, మహిళా ఓటు బ్యాంక్, మైనార్టీ వర్గాలు, నిజామాబాద్ వంటి ప్రాంతాల్లో బీఆర్ఎస్‌కి కష్టాలు పెరుగుతాయి.ఇక కాంగ్రెస్, బీజేపీ పరోక్షంగా లాభం పొందవచ్చు. కాంగ్రెస్ ఇప్పటికే అధికారంలో ఉండడంతో బీఆ ర్ఎస్ బలహీనతను సద్వినియోగం చేసుకోగలదు. బీజేపీ వ్యూహాత్మకంగా కవిత పార్టీని ఎదుర్కొనే ప్రయత్నం చేస్తుంది.కవిత రాజకీయ ప్రయాణం ఇప్పటివరకు ఒక ప్రత్యేక కథ. ముఖ్యమంత్రి కుమార్తెగా అన్ని సకల భాగ్యాలు అనుభవించి, నేడు ఒంటరిగా నిలబడటం సహజంగానే ఒక మాన వీయ భావనను రేకెత్తిస్తోంది. అదే సమ యంలో, ఈ ఒంటరితనమే ఆమెకు కొత్త దిశగా మారవచ్చు.కవిత కొత్త పార్టీ నిజంగా వస్తే, మిగతా 2లో...

**పదేళ్ల పాలనలో రాజాభోగాలు అనుభవించి,బిఆర్ఎస్ పార్టీ లో కీలకపాత్ర వహించిన,మాజీ ముఖ్యమంత్రి బిఆర్ఎస్ అధ్యక్షుడు కెసిఆర్ కుమార్తె కల్వకుంట్ల కవిత,నేడు ఓడిపోయింది.మంగళవారం కవిత పెట్టిన అత్యవసర ప్రెస్ మీట్ లో కాళేశ్వరం అవినీతి వెనుక హరీష్ రావు,సంతోష్ రావులు ఉన్నారని తేల్చిచెప్పేసింది,వారిని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెనుకేసుకొస్తున్నారని,అందుకే విచారణ అని రోజులు గడుపుతున్నారని...కాళేశ్వరం నిర్మించిన అధికారులు వద్ద వందల కోట్లు ఉన్నాయని,వాళ్ళని నిలదీస్తే అసల నిందితులు బయట పడతారని కానీ అది ఏమి చేయకుండా ప్రభుత్వం అసల నిందితులని వదిలేసి,తన తండ్రి కెసిఆర్ మీద ఈ వయస్సులో సిబిఐ విచారణ అంటే కడుపు తరుక్కుపోయి ప్రెస్ మీట్ పెట్టి అసలు నిందితుల పేర్లను బయటపెట్టినట్లు పేర్కొన్నారు.ఈ కారణంగా పార్టీ వ్యతిరేక కార్యకలాపాలు బిఆర్ఎస్ పార్టీకి నష్టం కలిగించే రీతిలో ఉన్నందున పార్టీ అధిష్ఠానం కవితను,అధ్యక్షులు కెసిఆర్ సస్పెండ్ చేసిన విషయం తెలిసిందే.అయితే కాళేశ్వరం అవినీతి కారకులు హరీష్ రావు అని అందుకే తన తండ్రి ఆ సమయములో ఇరిగేషన్ నుండి తొలిగించారని నిజాయితీగ ఉన్న తన తండ్రి మీద విచారణ ఏంటి అని ఇన్నాళ్లు చూస్తూ కూర్చున్న ఇక ఊరుకునే ప్రసక్తి లేదని చెప్పిన,కవితని మంగళవారం సస్పెండ్ చేసేరు.కవిత పోరాడింది బిఆర్ఎస్ అధినేత తన తండ్రి మీద అవినీతి మరకలని తొలిగించడానికి కానీ సస్పెండ్ చేసింది కూడా వాళ్ళ నాన్ననే,ఇదే ఇప్పుడు తెలంగాణ హాట్ టాపిక్ గా మారింది.**

---

వారం రోజుల్లో 27,470 మెట్రిక్ టన్నుల


# యూరియా

**సరఫరాలో రైతులకు ఇబ్బందులు రాకుండా పంపిణీ**
**5 రోజులలో పంట నష్టం సర్వే పూర్తి**
**అధికారులకు మంత్రి తుమ్మల ఆదేశాలు**



**హైదరాబాద్,సెప్టెంబర్2:** రైతుల ప్రయోజనా లను దృష్టిలో ఉంచుకొని ఎరువుల సరఫరా విషయంలో రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటు-ందని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గారు స్పష్టం చేశారు. రైతులకు అవసరమైన యూరి యాను అందుబాటు-లో ఉంచడానికి, కేంద్ర ంతో ఎప్పటికప్పుడు సంప్రదింపులు జరుపు తున్నామని చెప్పారు. నిన్న ఒక్కరోజులోనే రాష్ట్రానికి 9,000 మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా కాగా, ఈ రోజు మరో 5,000 మెట్రిక్ టన్నులు చేరనున్నాయని వెల్లడించారు. ఈ యూరియా రైల్వే రేక్ పాయింట్లయిన సనత్ నగర్, మిగతా2లో...

---



ఘోష్ మిషన్ నివేదిక ఆధారంగా

# సిబిఐకి నో

**తెలంగాణ ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశం**

**హైదరాబాద్,సెప్టెంబర్2:** కాళేశ్వరం ప్రాజెక్టు వ్యవహారంలో జస్టిస్ పీసీ ఘోష్ నివేదిక ఆధారంగా సీబీఐ విచారణ చేపట్టవద్దని తెలంగాణ హైకోర్టు ఆదేశించింది. కాళేశ్వరం కమిషన్ నివేదికను సవాల్ చేస్తూ మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావు దాఖలు చేసిన పిటిషన్‌పై ఉన్నత న్యాయస్థానంలో విచారణ జరిగింది. కేసీఆర్, హరీశ్‌రావు దాఖలు చేసిన మధ్యంతర పిటిషన్లకు మిగతా2లో...

---




**ఎవ్వరు కూడా రద్దు చేయని పథకాలు అవి**
**వైఎస్ బాటలోనే తానూ ముందుకు వెళుతున్నా**
**వైఎస్ కలలుకన్న ప్రాణహిత చేపట్టి పూర్తి చేస్తాం**
**వైఎస్సార్ మెమోరియల్ అవార్డుల కార్యక్రమంలో సిఎం రేవంత్**
**సేంద్రియ వ్యవసాయవేత్త సుభాష్ పాలేకర్‌కు అవార్డు అందచేత**

# ఉచిత విద్యుత్ అంటే వైఎస్

**హైదరాబాద్,సెప్టెంబర్ 02:** రైతులకు ఉచితవిద్యుత్ అందించా లన్న సంకల్పంతో దానిని అమలు చేయడం ద్వారా మాజీ సీఎం దివంగత వైఎస్సార్ చెరగని ముద్ర వేశారని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. భవిష్యత్తులోనూ ఎవరూ రద్దు చేయలేని పథకాలను వైఎస్సార్ అమలు చేశారు. ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్‌మెంట్ వంటి పథకాలను రద్దు చేసే ధైర్యం ఎవరికీ లేదు. ఆయన స్ఫూర్తిని తమ ప్రభుత్వం కొనసాగిస్తోందన్నారు. హైదరాబాద్‌లోని హోటల్ దస్‌పల్లాలో మిగతా2లో...



(మొదటి పేజీ తరువాయి)

అది కేవలం ఒక రాజకీయ సంస్థ మాత్రమే కాదు, ఒక మహిళా నాయకురాలి పునరావిష్కరణ. తెలంగాణ రాజకీయాల్లో ఇది ఒక కొత్తఅధ్యాయం, కొత్త సమీకరణాలకు నాంది పలికే పరిణామం. ఎంత చిన్నచూపు చూసినా, ఎంత విమర్శించినా, బీఆర్ఎస్ స్థాపనలోనూ, దాన్ని బలపరచడంలోనూ కవిత పాత్ర గట్టిగానే ఉంది అని చెప్పడం తప్పు కాదు.

**స్థాపన దశలో కవిత పాత్ర**

తెలంగాణ ఉద్యమం ఉధృతంగా సాగుతున్న సమయంలో, ముఖ్యంగా ఢిల్లీలో, దేశవ్యాప్తంగా "తెలంగాణ జాగృతి" పేరిట కవిత చేపట్టిన కార్యక్రమాలు పార్టీకి ఒక బలమైన వేదికను అందించాయి. ఉద్యమానికి సాంస్కృతిక రంగంలో ఊపునిచ్చింది కూడా కవితే. జాగృతి ద్వారా ఉత్సవాలు, సాహిత్య కార్యక్రమాలు, సమ్మేళనాలు నిర్వహించడం వల్ల తెలంగాణ భావజాలం గడ్డకట్టింది. ఒకవైపు కెసిఆర్ ఢిల్లీలో పోరాడుతుంటే, రాష్ట్రంలో కవిత కదలికలు ఉద్యమానికి త్రివిధ బలాన్ని ఇచ్చాయి.

**పార్టీ బలపరిచే దశలో కవిత పాత్ర**

2014 తర్వాత అధికారంలోకి వచ్చిన టిఆర్ఎస్ బలపడటంలో కవితకున్న పాత్ర విస్మరించలేం. నిజామాబాద్ లోక్‌సభ సభ్యురాలిగా ఆమె రికార్డు స్థాయిలో గెలవడం పార్టీకి మానసిక బలం ఇచ్చింది. జాతీయ స్థాయిలో టిఆర్ఎస్ కి వన్నె అందించిన వ్యక్తి కవితే. ఇతర పార్టీలతో, జాతీయ మాధ్యమాలతో మాట్లాడి టిఆర్ఎస్ స్థాయిని పెంచింది. బృందంలో మహిళా నాయకత్వాన్ని తీసుకువచ్చిన వ్యక్తి కూడా ఆమె. టిఆర్ఎస్ ను కేవలం కెసిఆర్ లేదా కెటిఆర్ మాత్రమే మోశారని అనడం సగం సత్యం. టిఆర్ఎస్ కవిత కృషి, ఆవేశం, ఉద్యమం, మహిళా వర్గాల మద్దతు లేకుండా అంత బలపడేది కాదు. కాబట్టి కవితకు ఆ క్రెడిట్ ఇవ్వడం తప్పు కాదు అంటున్నారు

**బతుకమ్మ అంటే కవిత - కవిత అంటే బతుకమ్మ**

తెలంగాణ సాంస్కృతిక ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిన పండుగ బతుకమ్మ. ఈ పండుగకు అంతర్జాతీయ గుర్తింపు తెచ్చిన వ్యక్తి ఎవరు అన్న ప్రశ్న వస్తే, ఒక్క పేరు గట్టిగా వినిపిస్తుంది – కవిత. బతుకమ్మను ప్రపంచానికి పరిచయం చేసిన కవితతెలంగాణ ఉద్యమ కాలంలోనే బతుకమ్మ పండుగను ఉత్సాహభరితంగా జరుపుకునేలా కవిత ముందడుగు వేశారు. రాష్ట్రం ఏర్పడిన 2014 తర్వాత, బతుకమ్మను కేవలం ప్రాంతీయ ఉత్సవం కాకుండా ప్రపంచవ్యాప్తంగా జరుపుకునే వేడుకగా మార్చారు. అమెరికా, లండన్, దుబాయ్ సహా అనేక దేశాల్లో ప్రవాస తెలంగాణ ప్రజలతో కలిసి బతుకమ్మ పండుగను ఘనంగా నిర్వహించారు.

**తెలంగాణ జాగృతి ద్వారా సాంస్కృతిక జాతర**

తన సంస్థ తెలంగాణ జాగృతి ద్వారా బతుకమ్మ పండుగను ఒక సాంస్కృతిక జాతరగా నిలిపారు. యువత, మహిళలు, ప్రవాస తెలంగాణ ప్రజలతో బతుకమ్మ పండుగను అనుసంధానం చేసి, ఈ ఉత్సవం వెనుకనున్న సంప్రదాయాలు, విలువలు, గౌరవం ప్రపంచానికి పరిచయం చేశారు.


**ఆధునికతలో సంప్రదాయం**

నేటి ఆధునిక జీవనశైలిలో సంప్రదాయ పండుగలు మసకబారిపోతున్న తరుణంలో, కవిత చేసిన కృషి వలన బతుకమ్మ ఒక ఆధునిక ఉత్సవంగా రూపుదిద్దుకుంది. పూలతో చేసే ఈ ఆరాధన మహిళా శక్తికి ప్రతీకగా నిలిచింది.

**ప్రజల హృదయాల్లో కవిత - బతుకమ్మ**

ప్రతి ఏడాది బతుకమ్మ పండుగ వస్తే, సహజంగానే కవిత పేరు వినిపిస్తుంది. ఎందుకంటే, బతుకమ్మను తెలంగాణ ఆత్మగౌరవ పండుగగా నిలబెట్టడంలో కవితకున్న పాత్ర అపారమైనది. అందుకే ప్రజలు చెబుతారు –
"బతుకమ్మ అంటే కవిత – కవిత అంటే బతుకమ్మ"పూలు, పాటలు, నృత్యం, సంతోషం, అనుభూతులు %–% ఇవన్నీ బతుకమ్మను కవితాకారంలోకి మార్చుతాయి. మన సంస్కృతిని, సాహిత్యాన్ని, మహిళా శక్తిని మనసులో నిలిపి ఉంచే ఇది నిజమైన జీవ కవిత.

# సవాళ్లు ఎదురైనా.. భారత్ 7.8 శాతం వృద్ధి రేటు



**పరోక్షంగా అమెరికా సుంకాలపై ఘాటు వ్యాఖ్యలు**

**సెమీకాన్ ఇండియా సదస్సులో ప్రధాని మోడీ**

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 02:** ఎన్ని సవాళ్లు ఎదురైనప్పటికీ భారత్ 7.8 శాతం వృద్ధి రేటును సాధించిందని.. దేశ ఆర్థిక వ్యవస్థ అంచనాలను మించి రాణిస్తోందని ప్రధాని మోడీ అన్నారు. దిల్లీలోని యశోభూమిలో నిర్వహించిన సెమీకాన్ ఇండియా 2025 సదస్సులో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. అమెరికా విధిస్తున్న సుంకాలను ఉద్దేశిస్తూ.. ప్రధాని నరేంద్ర మోడీ కీలక వ్యాఖ్యలు చేశారు. ఇతరుల ఆర్థికస్వార్థం వల్ల ప్రపంచ పరిస్థితుల్లో అనిశ్చి తి నెలకొన్నప్పటికీ భారత్ మాత్రం స్థిరంగా అభివృద్ధి వైపు ముందడుగు వేస్తోందన్నారు. ప్రపంచంలోని వివిధ కంపెనీలు మేకిన్ ఇండియా కోసం భారత్‌కు రావాలని.. ప్రపంచం కోసం తయారీలు చేపట్టాలని పిలుపునిచ్చారు. సెమీకాన్ ఇండియా 2025 సదస్సులో 40 దేశాల ప్రతినిధులు పాల్గొనడంపై సంతోషం వ్యక్తం చేశారు. తమ ప్రభుత్వ పాలనలో భారత్‌లో రాజకీయ స్థిరత్వం, ఆర్థిక స్థిరత్వం, విధానా ల్లో పారదర్శకత వంటి పలు మార్పులు చోటు చేసుకున్నాయని అన్నారు. ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న భారత్.. త్వరలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించనుందని విశ్వాసం వ్యక్తంచేశారు. ఈ వృద్ధి కేవలం ఒకే రంగానికి పరిమితం కాకుండా అన్నిరంగాల్లో కనిపిస్తో ందని మోదీ అన్నారు. ఆర్థిక స్వార్థం వల్ల ఎదురయ్యే సవాళ్లు ఎదుర్కొంటామని ప్రధాని మోడీ అన్నారు. జూన్ త్రైమాసికంలో భారతదేశం బలమైన ఆర్థిక పనితీరును కనబరించిందని ప్రశంసించారు. ఆర్థిక స్వార్థం ద్వారా నడిచే సవాళ్లను దేశం ఎలా ఎదుర్కొందో ఇదే చక్కని ఉదాహరణ అన్నారు. భారత్ 7.8 శాతం వృద్ధి రేటును సాధించిందని.. దేశ ఆర్థిక వ్యవస్థ అంచనాలను మించి రాణిస్తోందన్నారు. ఇక భారతదేశంలో సెమీకండక్టర్ భవిష్యత్తును నిర్మించ డానికి అంతర్జాతీయ సమాజం సిద్ధంగా ఉందనే స్పష్టమైన సందేశాన్ని సెమికాన్ ఈవెంట్ పంపిందని తెలిపారు. తాము మేడిన్ ఇండియా ఉత్పత్తులను వినియోగిస్తున్నట్లు– ప్రపంచదేశాలన్నీ చెప్పుకొనే రోజు త్వరలోనే రానుందని పేర్కొన్నారు. ప్రస్తుతం దేశంలో ఐదు సెమీకండక్టర్ యూనిట్ల నిర్మాణం వేగంగా జరుగుతోందని అన్నారు. ఇటీవల జపాన్ పర్యటనకు వెళ్లిన ప్రధాని మోదీ భారత్–జపాన్ సంయుక్త ఆర్థిక సదస్సు లో ప్రసంగించారు. సెమీకండక్టర్ల పరిశ్రమల నుంచి స్టార్టప్‌ల వరకూ జపాన్ భారత్‌కు అత్యంత కీలక భాగస్వామిగా ఉందని ప్రధాని పేర్కొన్నారు. జపాన్ సంస్థలు భారత్‌లో 40 బిలియన్ డాలర్లకు పైగా పెట్టుబడులు పెట్టాయని గుర్తుచేశారు. జపాన్ ప్రధాని ఇషిబాతో ఏఐ, సెమీ కండక్టర్లు, బుల్లెట్ రైలు, పెట్టుబడులే అజెండాగా ద్వైపాక్షిక చర్చలు జరిపారు.

# కవిత సంచలన నిర్ణయం



**హైదరాబాద్, సెప్టెంబర్ 1:** బీఆర్ఎస్ నాయకురాలు ఎమ్మెల్సీ కవిత మరో సంచలన నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. తన ఎమ్మెల్సీ పదవికి రాజీ నామా చేయాలని భావిస్తున్నట్లు సమా చారం అందుతోంది. అదే సమయంలో బీఆర్ఎస్ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి కూడా రాజీనామా చేయాలని భావిస్తు న్నారట. త్వరలో కవిత కొత్త పార్టీని ప్రకటిస్తారని కూడా ఆమె అనుచరులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలోనే బుధవారం నాడు ఎమ్మెల్సీ కవిత మీడియా ముందుకు వస్తారని.. మీడియా ముఖంగానే భవిష్యత్ కార్యాచరణను ప్రకటిస్తారని ఆమె అనుచరులు చెబుతున్నారు. ఇటీవలి కాలంలో కవిత ప్రవర్తనా తీరు పార్టీకి నష్టం చేకూర్చే విధంగా ఉందంటూ బీఆర్ఎస్ అధిష్టానం ఆమెను పార్టీ నుంచి సస్పెండ్ చేస్తున్నట్లు ప్రకటించింది. ఈ మేరకు అధికారిక ప్రకటన విడుదల చేసింది బీఆర్ఎస్ అధిష్టానం. అయితే, తనను పార్టీ నుంచి సస్పెండ్ చేయడంతో కవిత.. తన ముఖ్య అనుచరు లతో సమాలోచనలు జరుపుతున్నారు. ఈ క్రమంలోనే బీఆర్ఎస్ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేయాలని నిర్ణయించుకున్నారు. అంతేకాదు.. ఎమ్మెల్సీ పదవిపై బీఆర్ఎస్ ఫిర్యాదు చేయకముందే ఆ పదవికి కూడా రాజీనామా చేయాలని కవిత భావిస్తున్నారు. ఈ విధంగా బీఆర్ఎస్ పార్టీతో పూర్తిగా తెగదెంపులు చేసుకోవాలనే యోచనలో కవిత ఉన్నారని ఆమె అనుచరులు చెబుతున్నారు. త్వరలో కొత్త పార్టీ.. లిక్కర్ స్కామ్ కేసులో జైలు నుంచి బయటకు వచ్చినప్పటి నుంచి పార్టీ లైన్ దాటి అడుగులు వేస్తూ వస్తున్న కల్వకుంట్ల కవిత.. త్వరలోనే కొత్త పార్టీ పెట్టాలని నిర్ణయం తీసుకున్నారట. ఇప్పటికే జాగృతిని బలోపేతం చేస్తూ వచ్చిన కవిత.. అదే పేరుతో గానీ.. మరో పేరుతో గానీ కొత్త పార్టీ పెట్టాలని భావిస్తున్నారట. కొత్త పార్టీ ఏర్పాటుకు సంబంధించి సన్నాహాలు కూడా ప్రారంభించారని సమాచారం. బీఆర్ఎస్ నుంచి సస్పెన్షన్ రావడంతో.. కొత్త పార్టీ వ్యవహారంలో కవిత మరింత స్పీడ్ పెంచనున్నట్లు తెలుస్తోంది.

# సీఎం రేవంత్ రెడ్డికి

విచారణ అక్టోబర్ 7వ తేదీకి వాయిదా వేసింది. సైఫాబాద్ పోలీస్‌స్టేషన్‌లో తనపై నమోదైన కేసును కొట్టేయాలని సీఎం రేవంత్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఏఐసీసీ పిలుపు మేరకు 2021లో పీసీసీ ఆధ్వర్యంలో రేవంత్ రెడ్డి రాజ్ భవన్ ముట్టడి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సైఫాబాద్ పోలీస్ స్టేషన్‌లో ఆయనపై కేసు నమోదు అయింది. రేవంత్ రెడ్డిపై పలు సెక్షన్ల కింద పోలీసులు కేసు నమోదు చేశారు. ప్రస్తుతం నాంపల్లి ప్రజాప్రతినిధుల కోర్టులో ఈ కేసు పెండింగ్‌లో ఉంది. ఈ కేసును కొట్టివేయాలని హైకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్‌పై విచారణ జరిపిన కోర్ట్.. రేవంత్ రెడ్డికి హాజరు మినహాయింపు ఇచ్చింది. తదుపరి విచారణ వచ్చే నెల 7వ తేదీకి వాయిదా వేసింది. మరోవైపు మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ–ఆర్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్‌లో తనపై నమోదైన కేసును కొట్టేయాలని పిటిషన్ దాఖలు చేశారు. సృజన్ అనే వ్యక్తి ఇచ్చిన ఫిర్యాదు మేరకు బంజారాహిల్స్ పోలీసులు కేసు నమోదు చేశారు. దీనిపై కౌంటర్ దాఖలు చేయాలని తెలంగాణ హైకోర్టు పీపీని ఆదేశించింది. తదుపరి విచారణ వచ్చే నెల 9కి వాయిదా వేసింది.

# ఉచిత విద్యుత్ అంటే వైఎస్

(మొదటి పేజీ తరువాయి)

వైఎస్సార్ మెమోరియల్ అవార్డును ప్రదానం చేశారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. రైతుల విద్యుత్ బకాయిలు రద్దు చేయడంతో పాటు–, వారిపై కేసులు కొట్టివేసి వైఎస్సార్ గొప్ప నిర్ణయం తీసుకున్నారని కొనియాడారు. ఉచిత విద్యుత్ ఎవరు ఇచ్చినా ఆయన పేరే గుర్తుకు తెచ్చుకుంటారని చెప్పారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితి రూ.2లక్షలు ఉంటే రూ.10లక్షలు చేశాం. అధికారంలోకి వచ్చిన 3 నెలల్లోనే రైతుల రుణమాఫీ అమలు చేశాం. కేంద్ర ప్రభుత్వం సహకారం లేకపోవడంతో రాష్ట్రంలోని రైతులకు యూరియా సమస్య వచ్చింది. సుభాష్ పాలేకర్ చెప్పినట్లు– సేంద్రియ వ్యవసాయం చేస్తే ఉపయోకరంగా ఉంటుంది. ఆ దిశగా రసాయన వ్యవసాయం నుంచి సేంద్రీయ వ్యవసాయం వైపు అడుగులు వేయాలని అన్నారు. వైఎస్సార్‌తో తనకున్న అనుబంధాన్ని, ఆయన పాలన స్ఫూర్తిని గుర్తుచేసుకున్నారు. స్నేహానికి, పాలనకు వైఎస్సార్ ఒక నిలువుటద్దమని, ఆయన ఆశయాలను తమ ప్రభుత్వం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు. అధికారంలో ఉన్నప్పుడు చాలా మంది మిత్రులుగా మన చుట్టూ చేరతారు. కానీ అధికారం పోగానే ఆ మిత్రులు కూడా మాయమైపోతారు. అయితే, వైఎస్సార్–కేవీపీల స్నేహం అలాంటిది కాదు. విద్యార్థి దశ నుంచి వైఎస్సార్ మరణం వరకు కేవీపీ ఆయనకు తోడుగా నిలిచారు. ఇప్పటికీ వైఎస్సార్ ఆలోచనలనే కేవీపీ కొనసాగిస్తున్నారని సీఎం రేవంత్ రెడ్డి కొనియాడారు. నేను సీఎం అయ్యాక వారానికి ఒకరిద్దరు నన్ను కలిసి, 'అన్నా, నేను మీకు కేవీపీలా పనిచేస్తా, అన్నీ నేనే చూసుకుంటా' అని చెబుతుంటారు. నేను వారికి ఒకటే చెప్పాను.. ఈ తరానికి వైఎస్ ఒక్కరే ఉంటారు.. కేవీపీ కూడా ఒక్కరే ఉంటారు. ఎవరూ కేవీపీ కాలేరు. అందుకు సర్వం వదులుకోవడానికి సిద్ధంగా ఉండాలి. వైఎస్సార్ సైతం తనపై వచ్చిన తప్పిదాలను తన ఖాతాలో వేసుకొని, జరిగిన మేలును కేవీపీ ఖాతాలో వేసే గొప్ప మనసున్న వ్యక్తి అని రేవంత్ రెడ్డి ఉద్వేగంగా ప్రసంగించారు. వైఎస్సార్ రైతుల గుండెల్లో చెరగని ముద్ర వేశారని, ముఖ్యమంత్రులు మారినా ఆయన ప్రవేశపెట్టిన పథకాలను మార్చే సాహసం కూడా చేయలేని విధంగా వాటిని తీర్చిదిద్దారని సీఎం అన్నారు. 'వైఎస్సార్ స్ఫూర్తితోనే మేము రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిధిని రూ.10 లక్షలకు పెంచాం. ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని కూడా కొనసాగిస్తున్నాం. రాష్ట్రంలో మూడు కోట్ల పది లక్షల మందికి సన్న బియ్యం అందిస్తున్నామంటే, ఆ స్ఫూర్తి కూడా వైఎస్సార్‌దేనని స్పష్టం చేశారు. దాన్ని పూర్తి చేసే బాధ్యత మా ప్రభుత్వం తీసుకుంటుందని సీఎం రేవంత్ రెడ్డి పునరుద్ఘాటించారు. గోదావరి జలాలు చేవెళ్ల నుంచి ప్రాణహిత వరకు తరలించాలని వైఎస్సార్ ఆలోచన చేశారు. గోదావరిపై తుమ్మిడిహెట్టి ప్రాజెక్ట్ మేమే కడతాం. ఫ్లోరైడ్ వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతుంటే.. వాటిని అధిగమించడానికి రూ.2వేల కోట్లతో ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టును చేపట్టారు. అది పూర్తయితే నల్గొండ జిల్లాలో 3.60లక్షల ఎకరాలకు సాగు, తాగునీరు వచ్చేది. ఎస్ఎల్‌బీసీ పూర్తి చేసి నల్గొండ ప్రజల రుణం తీర్చుకుంటాం. ఈదేశానికి రాహుల్‌గాంధీని ప్రధాని చేయాలని వైఎస్సార్ అనే వారు. ఆయన కోరిక తీర్చే బాధ్యతను నేను, షర్మిల, కేవీపీ సహా మేమంతా తీసుకుంటాం. ప్రజల సహకారం కూడా కావాలని రేవంత్‌రెడ్డి అన్నారు. పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో డిప్యూటీ– సీఎం భట్టి విక్రమార్క, మంత్రి శ్రీధర్‌బాబు, కేవీపీ రామచందర్‌రావు తదితరులు హాజరయ్యారు. ఏపీ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల సభికుల మధ్యలోనే కూర్చొని కార్యక్రమాన్ని వీక్షించారు.

# ఘోష్ మిషన్ నివేదిక ఆధారంగా సిబిఐకి నో

(మొదటి పేజీ తరువాయి)

నివేదిక ఆధారంగా సీబీఐ దర్యాప్తు చేపడుతుందని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. తదుపరి విచారణను న్యాయస్థానం అక్టోబర్ 7కి వాయిదా వేసింది. కాళేశ్వరం కమిషన్ నివేదిక ఆధారంగా తమపై చర్యలు తీసుకోకుండా.. ఆదేశాలు ఇవ్వాలని పిటిషన్‌లో కేసీఆర్, హరీశ్‌రావు పేర్కొన్నారు. న్యాయస్థానంలో వారు వేసిన పిటిషన్లకు అర్హత లేదని అడ్వకేట్ జనరల్ ధర్మాసనం దృష్టికి తెచ్చారు. కాళేశ్వరం ప్రాజెక్టు రిపోర్ట్‌పై అసెంబ్లీలో చర్చించినట్లు– కోర్టు దృష్టికి ఏజీ తీసుకెళ్లారు. ఈ కేసును తెలంగాణ ప్రభుత్వం సీబీఐకి అప్పగించనున్నట్లు– హైకోర్టుకు తెలిపారు. ఇప్పటివరకూ వారిపై ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోలేదని న్యాయస్థానానికి స్పష్టం చేశారు. సీబీఐ విచారణ తర్వాత కేసీఆర్, హరీశ్‌రావులపై చర్యలు ఉంటాయని హైకోర్టుకు అడ్వకేట్ జనరల్ వెల్లడించారు. కాగా, తదుపరి విచారణ వరకు వారిపై చర్యలు తీసుకోవద్దని రాష్ట్ర ప్రభుత్వానికి తెలంగాణ హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది

# వారం రోజుల్లో 27,470 మెట్రిక్ టన్నుల యూరియా

వరంగల్, జడ్చర్ల, నాగిరెడ్డిపల్లి, మిర్యాలగూడ, కరీంనగర్, నిజామాబాద్ ప్రాంతాలకు చేరుకుంటు–ందని తెలిపారు. ఇంకా, వచ్చే వారం రోజుల్లో కరాయికల్, గంగవరం, దామ్ర పోర్టుల ద్వారా మరో 27,470 మెట్రిక్ టన్నుల యూరియా రాష్ట్రానికి చేరనుందని తెలిపారు. ఈ ఎరువులను రైతులకు ఎటు–వంటి ఇబ్బందులు కలగకుండా డిమాండ్ కు అనుగుణంగా పంపిణీ చేయాలని సంబంధిత అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినట్లు– మంత్రిగారు పేర్కొన్నారు. రైతులకు ఎరువుల కొరత ఉండకుండా, అవసరమైన చోట తక్షణమే అందేలా సమన్వయం చేయాలని అధికారులు కృషి చేయాలని ఆదేశించారు. అదేవిధంగా ఇటీ–వల వర్షాల కారణంగా జరిగిన పంట నష్టానికి పరిహారం చెల్లించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని మంత్రి తెలిపారు. రైతులకు ఎటు–వంటి అన్యాయం జరగకుండా, సకాలంలో సహాయం అందించడమే ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు.

DD9 వార్త
తెలుగు దినపత్రిక
బుధవారం,
సెప్టెంబర్ 03, 2025



# పేద ప్రజల ఆరాధ్య దైవం డాక్టర్ వైఎస్. రాజశేఖర రెడ్డి - కాంగ్రెస్ బ్లాక్ అధ్యక్షులు చిడం సాంబశివరావు


**- వెంకటాపురంలో ఘనంగా వైఎస్ఆర్ వర్ధంతి వేడుకలు.**



**వెంకటాపురం, సెప్టెంబర్ 2 (డిడి9 వార్త)** మాజీ ముఖ్యమంత్రి డా. వైయస్ రాజశేఖర రెడ్డి వర్ధంతి సందర్భంగా ఈరోజు వెంకటాపురంలో ఘనంగా నివాళి వైఎస్ఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి, రెండు నిమిషాల నిశ్శబ్ధ ప్రణామం అర్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, గ్రామ ప్రజలు, యువత పెద్ద సంఖ్యలో హాజరై వైఎస్ఆర్ సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు చిడం సాంబశివరావు మాట్లాడుతూ డాక్టర్ వైఎస్. రాజశేఖర రెడ్డి ఆఖరి శ్వాస వరకు ప్రజల సంక్షేమం కోసం పరితపించిన నాయకుడు, పేద ప్రజల ఆరాధ్య దైవం అని సేవలను కొనియాడారు. పేద ప్రజల గుండెల్లో సుస్థిరమైన స్థానాన్ని సంపాదించుకున్న మహనీయులు డాక్టర్ వైఎస్. రాజశేఖర రెడ్డి అని అన్నారు. ప్రతి ఒక్కరం కూడా డాక్టర్ వైఎస్. రాజశేఖర రెడ్డి ఆశల బాటలో నడవాలని కోరారు. పలువురు ప్రసంగిస్తూ వైఎస్ఆర్ పాలనలో అమలైన అభివృద్ధి, సంక్షేమ పథకాలను కొనియాడారు. ముఖ్యంగా రైతుల కోసం పథకాలు, ఆరోగ్యశ్రీ వంటి సంచలనాత్మక కార్యక్రమాలను గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు చిడం సాంబశివరావు ములుగు జిల్లా ఉపాధ్యక్షులు మన్యం సునీల్ బాబు యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చిట్టెం సాయికృష్ణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు జలిగంపల కళాధర్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు సాధనపల్లి శ్రీనుసీనియర్ నాయ కులు మద్దుకూరి ప్రసాదు. బాలసాని వేణు గాంధర్ల నాగేశ్వ రరావు ఇప్పని సమ్మయ్య. రంగా నాయుడు కారం వీర్రాజు. దారావి గుండమ్మల కిరణ్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు

# భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామివారిని దర్శించుకున్న ఆంధ్ర ప్రదేశ్ గౌరవ

**- పియుసి చైర్మన్ మరియు ఆముదాలవలస శాసనసభ్యులు కూన రవికుమార్**



**భద్రాచలం, సెప్టెంబర్ 2 (డిడి9 వార్త)** ఆంధ్ర ప్రదేశ్ గౌరవ పియుసి చైర్మన్ మరియు ఆముదాలవలస శాసనసభ్యులు కూన రవికుమార్ కు ఆలయఅధికారులు అర్చకులు ఆలయమర్యాదలతో గౌరవంగా స్వాగతం పలికారు. తదుపరి సీతారామచంద్రస్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. లక్ష్మీ తాయారు అమ్మ వారి దేవాలయంలో వేద పండితులు వేద ఆశీర్వచనం అందించారు. ఆలయ అధికారులు శాలువాతో సన్మానించారు. భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి వారి ఆలయ చరిత్రను అభివృద్ధి పనులను అడిగి తెలుసుకున్నారు.

# ఎంపి కాలనీ యూత్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం.

**- అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న భద్రాచలం నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు.**





**భద్రాచలం,సెప్టెంబర్ 2 ,( డిడి9 వార్త):** భద్రాచలంలోని ఎంపీ కాలనీ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న శ్రీ మహాగణపతి నవరాత్రి మహోత్సవంలో భాగంగా స్వామివారి మండపం వద్ద మంగళవారం నాడు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని స్థానిక శాసనసభ సభ్యులు డాక్టర్ తెల్లం వెంకటరావు ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించడం జరిగింది. 2011 సంవత్సరం నుండి ఎంపీ కాలనీ యూత్ సభ్యులు విఘ్నేశ్వర స్వామి వారి నవరాత్రి మహోత్సవములను నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో అతిథులుగా భద్రాచలం మండల రెవెన్యూ అధికారి ధనియాల వెంకటేశ్వరరావు ,పరిమి శ్రీనివాసరావు (కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు), నక్కాప్రసాద్ (నందిని రెసిడెన్సి), మరియు తమ్మళ్ళ వెంకటేశ్వరరావు (కాంగ్రెస్ పార్టీ నాయకులు) మరియు %వీెూ%. కాలనీ యూత్ సభ్యులు పాల్గొన్నారు.

# పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా గోపాల్ నగర్‌లో సేవా కార్యక్రమాలు





**కూకట్ పల్లి, సెప్టెంబర్2,(డిడి9 వార్త):** పవర్‌స్టార్ పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా గోపాల్ నగర్‌లో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు, అభిమానులు కేరింత కొలహలం కేక్ కటింగ్ లతో సేవా కార్యక్రమాలు రక్తదానం, మెడికల్ క్యాంపు, అన్నదాన కార్యక్రమాలు ఆకర్శించ్చాయి, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ యువనాయకులు శివ చౌదరి రక్తదాతలకు అప్రిసేషన్ సర్టిఫికెట్లను అందించారు. ఈ సందర్భంగా శివ మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ గొప్పతనం, తను చేసిన కార్యక్రమాలు గూర్చి కొనియాడారు ఈ కార్యక్రమంలో రామకృష్ణ గారు,అజయ్ గారు, అనిల్ గారు, యువ నాయకులు రమణ, వరుణ్ మరియు పవన్ కళ్యాణ్ అభిమానులు పాల్గొన్నారు

# ఆది కర్మయోగి అభియాన్ పథకం ద్వారా గిరిజనులకు మౌలిక సదుపాయాలు కల్పించాలి

**- భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్**




**భద్రాచలం సెప్టెంబర్ 2 (డిడి9 వార్త)** ఏజెన్సీ మారుమూల దట్టమైన అటవీ ప్రాంతాలలో నివసిస్తున్న గిరిజనులకు ఆది కర్మయోగి అభియాన్ పథకంలో భాగంగా సేవ, సంకల్ప, సమర్పణ అనే నినాదంతో వివిధ శాఖల అధికారులు గిరిజనులను చైతన్య పరిచి వారికి కావలసిన మౌలిక సదుపాయాలు కల్పించాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. మంగళవారం నాడు భద్రాచలం ఐటీడీఏ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్,ఇతర శాఖల అధికారులు మరియు మండల్ లెవెల్, బ్లాక్ లెవెల్ మాస్టర్ శిక్షకులతో ఆది కర్మయోగి అభియాన్ పథకం విజయవంతం అవ్వడానికి మండల్ లెవెల్ శిక్షకుల శిక్షణా కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండల్ లెవెల్ శిక్షకులకు పలు సూచనలు ఇచ్చిన అనంతరం ఆయన మాట్లాడుతూ మారుమూల అటవీ ప్రాంతాలలో నివసించే గిరిజన కుటుంబాలు వారి ఆచారాలు, వారి జీవన శైలి, పద్ధతులు చాలా పురాతనంగా ఉంటాయని, ఆ గిరిజనులకు ప్రభుత్వం ద్వారా ప్రవేశపెట్టే ప్రతి సంక్షేమ పథకాలు అందించడానికి గ్రామంలోనీ గిరిజన యువకులు మరియు మహిళల సహాయంతో గ్రామములో ఇంటింటికి మరియు పొలాల గట్ల వెంబట తిరిగి సమస్యలు తెలుసుకుని వారికి కావలసిన మౌలిక వసతులు కల్పించాలని అన్నారు. గ్రామంలో ప్రత్యేకంగా గ్రామసభలు నిర్వహించాలని, ముఖ్యంగా గిరిజన సంక్షేమం, విద్య, వైద్యం, వ్యవసాయం, లవ్లీ వుడ్, ఫారెస్ట్ మంచినీరు, మేకల పెంపకం, మునగ చెట్ల సాగు, అంగన్వాడి మరియు పాఠశాల భవనాలు, జీవిత బీమా, ఆది సురక్ష బీమా వంటి పథకాలు గిరిజనులకు తెలియజేసి కావలసిన వారికి అక్కడే దరఖాస్తులు రాయించుకొని పరిష్కారం అయ్యే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ శిక్షణ శిబిరంలో మాస్టర్ ట్రైనర్స్ చెప్పింది ప్రతి అంశం మండల్ లెవెల్, బ్లాక్ లెవెల్ శిక్షకులు శ్రద్ధగా విని గ్రామములో తప్పనిసరిగా అమలు చేయాలని, గ్రామంలో నిర్వహిస్తున్న ప్రతి కార్యక్రమం ఫోటో కవరేజ్ వీడియో కవరేజ్ తప్పనిసరిగా చేయాలని అన్నారు గిరిజనుల సంక్షేమం కొరకు నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాలు ప్రతి శాఖ అధికారి నిర్లక్ష్య వైఖరి కనబరచకుండా ప్రత్యేక శ్రద్ధతో అమలుచేసి ప్రతి ఒక్క గిరిజనులకు లబ్ధి చేకూరేలా కృషి చేయాలని అన్నారు. అనంతరం ఐటీడీఏ పి ఓ రాహుల్ మాట్లాడుతూ సెంట్రల్ మరియు స్టేట్ గవర్నమెంట్ ద్వారా విడుదల అయ్యే సంక్షేమ పథకాలు గిరిజన గ్రామాలలో అమలవు తున్నాయని, ఈ పథకాలు గిరిజన గ్రామాలలో నివసిస్తున్న గిరిజనులకు అందించి వారి సంక్షేమానికి దోహదపడుతున్న అధికారులు గిరిజనులకు సేవ చేయడం అదృష్టంగా భావించాలని, ఈ పథకాలు ప్రతి గిరిజనులకు అందించి వారి జీవనోపాధికి మరియు సంక్షేమానికి లబ్ధి చేకూరేల మినిస్టర్ ఆఫ్ ట్రైబల్ ఎఫైర్స్ ఆది కర్మయోగి అభియాన్ అనే కొత్త కార్యక్రమం అమల్లోకి తీసుకువచ్చిందని, ఈ పథకాలు గ్రామములో విస్తృతంగా అమలు చేయడానికి ప్రత్యేకంగా కొన్ని శాఖలను గుర్తించి వారికి స్టేట్ లెవెల్ లో శిక్షణ ఇవ్వడం జరిగిందని, ముఖ్యంగా గిరిజన సంక్షేమం, విద్య, వైద్యం, ఫారెస్ట్, ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్, రూరల్ వాటర్ డిపార్ట్మెంట్ శాఖల అధికారులు గ్రామాలలో చేపట్టవలసిన కార్యాచరణ గురించి ఇక్కడ మూడు రోజులు శిక్షణ అందిస్తారని, శిక్షణ తీసుకున్న అధికారులు ఈనెల 9, 10 తేదీలలో గ్రామాలలో పర్యటించి గ్రామంలోని ఎన్జీవోస్ సహకారంతో వ్యక్తిగత మరియు కమ్యూనిటీ పరంగా బెనిఫిట్స్ గురించి గిరిజన ప్రజలకు తెలియజేసి వారి సంక్షేమానికి పాటుపడే విధంగా కృషి చేసి ఈ కార్యక్రమాన్ని అందరం కలిసి ముందుకు తీసుకొని పోవాలని ఆయన అన్నారు. ఆది కర్మయోగి అభియాన్ పథకం మారుమూల గ్రామాలు ఎక్కువగా ఉన్న 19 మండలాలలోని 130 గ్రామాలలో పగడ్బందీగా అమలయ్యేలా అధికారులు ప్రత్యేక చర్యలతో పాటు శ్రద్ధ తీసుకోవాలని అన్నారు. అనంతరం ఆది కర్మయోగి అభియాన్ పథకం కింద గ్రామాలలో బ్లాక్ లెవెల్ అధికారులు చేపట్టవలసిన కార్యాచరణ గురించి శిక్షణ అందించారు. ఈ కార్యక్రమం లో ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ, డిడబ్ల్యూఓ స్వర్ణలత లేనినా, డిఎంహెచ్ఓ విజయలక్ష్మి, ఏవో సున్నం రాంబాబు,జిల్లా మాస్టర్ శిక్షకులు మధువన్, మాధవరావు, జస్వంత్ ప్రసాద్, సంతోష రూపా, మరియు ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# మహానేత వైఎస్ రాజశేఖర రెడ్డి వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళులర్పించిన స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు



**భద్రాచలం,సెప్టెంబర్ 2 (డిడి9 వార్త):** భద్రాచలం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ వైఎస్ రాజశేఖర రెడ్డి వర్ధంతి సందర్భంగా మహానేతకు ఘనంగా నివాళులర్పించిన స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావుఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రజల కోసమే బతికినవాడు.. ప్రగతి కోసమే జీవించిన నాయకుడు.. చరిత్ర మర్చిపోలేని పేరు.. జనం గుండెల్లో శాశ్వతంగా నిలచిపోయిన పేరు వైఎస్ రాజశేఖర్ రెడ్డి అన్నారుఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజా ప్రతినిధులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు


# ప్రభుత్వ గిరిజన బీఈడీ కళాశాలలో ప్రవేశాలకు

**- అర్హుల జాబితా విడుదల చేసిన ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి బి. రాహుల్**



**భద్రాచలం,సెప్టెంబర్2 ,(డిడి9 వార్త):** గిరిజన సంక్షేమ శాఖ, భద్రాచలం నందు అత్యంత ప్రతిష్టాత్మక%శీ%గా నిర్వహిస్తున్న గిరిజన బీఈడీ కళాశాలలో 2025%-%2027(27వ బ్యాచ్) విద్యాసంవత్సరం నకు గాను మెరిట్ ప్రకారం ఎంపికైన అభ్యర్థుల జాబితను విడుదల చేయడం జరిగిందని ఐ టి డి ఎ ప్రాజెక్ట్ అధికారి బి.రాహుల్ అన్నారు. మంగళవారం నాడు తన చాంబర్లో డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ, బీఈడీ కళాశాల ప్రిన్సిపాల్ వీరు నాయక్ సమక్షంలో మెరిట్ జాబితాను విడుదల చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ బీఈడీ కళాశాలలో శిక్షణ పొందగోరే అర్హులైన ఏజెన్సీ ప్రాంత గిరిజన అభ్యర్థులనుండి దరఖాస్తులు స్వీకరించి మెరిట్ ప్రాతిపదికన ఎంపిక చేయడం జరిగిందని, అభ్యర్థులకు ఎటువంటి ప్రవేశ పరీక్ష ఉండదని, డిగ్రీ పార్ట్ 2 లో వచ్చిన మార్కుల ఆధారంగానే ప్రవేశం కల్పించడం జరుగుతుందని అన్నారు. ఈ విద్యాసంవత్సరానికి మొత్తం 500 అప్లికేషన్లు వచ్చాయని, వారినుండి 100 మందిని ఎంపిక చేయడం జరిగిందని అన్నారు. నిబంధనల ప్రకారం కళాశాలలో పూర్తిగా తెలంగాణా రాష్ట్ర ఏజెన్సీ గిరిజన విద్యార్థులకు మాత్రమే ప్రవేశానికి అర్హత ఉందని అన్నారు. తెలంగాణా రాష్ట్రంలో గల భద్రాచలం,ఏటూరు నాగారం, మన్ననూరు, ఉట్నూరు ఐటిడిఎ పరిధిలో గల డిగ్రీ పూర్తి చేసిన ఏజెన్సీ గిరిజన అభ్యర్థుల నుండి దరఖాస్తులు స్వీకరించి ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. పూర్తి పారదర్శకంగా అభ్యర్థుల ఎంపిక జరిగిందని అన్నారు. ఎంపికైన అభ్యర్థుల జాబితను నోటీసు బోర్డులో ఉంచడం జరిగిందని తెలిపారు. సీటు పొందిన విద్యార్థులకు కౌన్సిలింగ్ కొరకు కాల్ లెటర్ పంపించడం జరుగుతుందని అన్నారు. సెప్టెంబర్ 10 న సెలెక్టెడ్ లిస్టులో అభ్యర్థులకు మరియు సెప్టెంబర్ 12 న వెయిటింగ్ లిస్టులో అభ్యర్థులకు కళాశాలలో కౌన్సిలింగ్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ ఎంపిక ప్రక్రియ కళాశాల సిబ్బంది సహాయ సహకారలతో పూర్తి పారదర్శకంగా చేసామని అన్నారు. ప్రభుత్వ గిరిజన బీఈడీ కళాశాల 1999%-%2000 విద్యాసంవత్సరంలో స్థాపించబడిన నాటి నుండి ఇప్పటి వరకు 26 బ్యాచ్ లు పూర్తి చేసుకోవడం జరిగిందని,ఉమ్మడి తెలుగు రాష్ట్రాలలోని అన్నీ మారుమూల ఏజెన్సీ ప్రాంత గిరిజన విద్యార్థులు ఉత్తమ శిక్షణ పూర్తి చేసుకొని 95 శాతం పైగా విద్యార్థులు ప్రభుత్వ ఉద్యోగాలలో స్థిరపడి గిరిజన సమాజానికి విద్యా సేవ చేస్తున్నారని అభిప్రాయపడ్డారు. తెలంగాణా రాష్ట్రంలోనే అత్యుత్తమ ఉపాధ్యాయ శిక్షణా కళాశాలగ ప్రభుత్వ గిరిజన బీఈడీ కళాశాలకు మంచి గుర్తింపు ఉందని, ఫలితాలలో నూటికి నూరుశాతం మార్కులు సాధించబడుతున్న కళాశాలగ యూనివర్సిటీ స్థాయిలో మంచి గుర్తింపు ఉందని తెలిపారు. మరింత సమాచారం కోసం కళాశాల ప్రిన్సిపాల్ డా. యం. వీరనాయక్ 8978477345 సంప్రదించవచ్చు నని ఆయన తెలిపారు.

# గాయత్రి నగర్ వినాయక లడ్డూ కైవసం చేసుకున్న శిరసనగండ్ల రామారావు



**కూకట్‌పల్లి, సెప్టెంబర్ 2 (డిడి9 వార్త):** పట్టణంలోని గాయత్రి నగర్‌లో స్థానిక యువకులు కావేటి నాగార్జున మరియు ఆయన స్నేహితుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక లడ్డూను రూ. 1,07,000 కి శిరసనగండ్ల రామారావు గారు కైవసం చేసుకున్నారు. ప్రతిష్టాపన ఘనంగా జరగగా, లడ్డూ వేలంపాట కూడా విశేష ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగా నిర్వహించిన వేలంపాటలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సాహం ప్రదర్శించారు. ప్రతి సంవత్సరం ప్రత్యేకంగా నిర్వహించే ఈ లడ్డూ వేలంపాట, వినాయక నిమజ్జన మహోత్సవాలకు ప్రధాన ఆకర్షణగా నిలుస్తోంది. లడ్డూను శుభప్రదంగా భావించే భక్తులు దానిని కుటుంబ సభ్యులు, స్నేహితులు, గ్రామస్థులతో పంచుకుంటారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు, స్థానిక ప్రముఖులు పాల్గొని విజయవంతంగా పూర్తి చేశారు.


# బిజెవైఎం మండల అధ్యక్షుడిగా శెట్టి ప్రేమ్‌చంద్ నియామకం



**భీమ్‌గల్, సెప్టెంబర్ 2 (డిడి9 వార్త):** భారతీయ జనతా యువ మోర్చా (బిజెవైఎం) భీమ్‌గల్ మండల అధ్యక్షుడిగా యువ బచెన్‌పల్లి గ్రామానికి చెందిన శెట్టి ప్రేమ్‌చంద్ నియమితులయ్యారు. మంగళవారం మండల కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో బాల్కొండ నియోజకవర్గ పార్టీ ఇన్‌చార్జి డాక్టర్ మల్లికార్జున్ రెడ్డి అధికారికంగా నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ప్రేమ్‌చంద్ మాట్లాడుతూ తనపై ఉంచిన విశ్వాసానికి కృతజ్ఞతలు తెలుపుతూ, పార్టీని బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని సంకల్పబద్ధత వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రముఖులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి పర్యటన నూ విజవంతం చెయ్యాలి

**- భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పొదెం. వీరయ్య**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, సెప్టెంబర్2, (డిడి9 వార్త):** అశ్వారావుపేట నియోజకవర్గం, చంద్రుగొండ మండలం, బెండాలపాడు గ్రామంలో సెప్టెంబర్ 3న గౌరవ ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి పాల్గొనబోయే బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరుతూభద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పొదెం. వీరయ్య పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి జిల్లా అన్నియోజకవర్గంలోని కాంగ్రెస్ కుటుంబ సభ్యులు అందరూ - మండల ప్రెసిడెంట్లు టౌన్ ప్రెసిడెంట్లు మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు, మాజీ జడ్పీటీసీలు, కౌన్సిలర్లు కాంగ్రెస్ సీనియర్ నాయకులు యువజన కాంగ్రెస్ నాయకులు మహిళా కాంగ్రెస్ నాయక ులుమరియు అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు, అభిమానులుఅందరూ ఏకతాటిపైకి ముఖ్యమంత్రి గారి బహిరంగ సభను జయప్రదం చేయాలని లిపొదెం. వీరయ్య తెలియచేశారు.

# విద్య రంగా సమస్యల పరిష్కారం కోసం పీడియస్యూ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముట్టడి.

**విద్యార్థి పోరుబాట యాత్రలో వెలుగులోకి వచ్చిన సమస్యలు**

**పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్స్ ,కాస్మోటిక్,డైట్ బిల్లులు వెంటనే విడుదల చేయాలన్న**

**పిడియస్యూ రాష్ట్ర అధ్యక్షులు కాంపాటి పృధ్వి**






**భద్రాచలం, సెప్టెంబర్2, (డిడి9 వార్త)** విద్యారంగ సమస్యలను కాంగ్రెస్ ప్రభుత్వం పట్టింపు లేకుండా గాలికి వదిలేసిందని, రెండేళ్లుగా విద్యార్థులకు స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్మెంట్, కాస్మోటిక్, డైట్ బిల్లులు విడుదల చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరితో ఉందని పి డి యస్ యూ రాష్ట్ర అధ్యక్షులు కాంపాటి పృథ్వీ అన్నారు. సోమవారం పిడిఎస్యు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో విద్యార్థులు భారీ ర్యాలీ నిర్వహించి కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా చేపట్టారు. ఈ కార్యక్రమానికి మునిగెల శివ ప్రశాంత్ అధ్యక్షత వహించగా వారు పాల్గొని మాట్లాడారు. విద్యార్థి పోరబాటయాత్ర గత వారం రోజులుగా జిల్లాలో విస్తృతంగా పర్యటించి విద్యార్థుల సమస్యలను పోరుబాట యాత్ర బృందం సర్వే నిర్వహించిందని తెలిపారు. ఈ క్రమంలో విద్యార్థులను వేధిస్తున్న అనేక సమస్యలు హాస్టల్స్ లో విద్యాసంస్థలలో ఉన్నాయని పేర్కొన్నారు. సంవత్సరాల తరబడి హాస్టల్స్ బిల్డింగులకు కనీసం రంగులు కూడా వేయలేని స్థితి ఉందని స్కావెంజర్లు లేకపోవడంతో మరుగుదొడ్లు పరిశుభ్రత లేక కంపుకొడుతున్నాయని అన్నారు. బిల్డింగ్ శిధిల అవస్థలో ఉన్నాయని తెలిపారు నూతన గురుకులాలకు సొంత భవనాలు లేవని అద్దె భవనాలలో ఇరుకు గదులలో అవస్థలు పడుతూ విద్యార్థులు తలదాచుకుంటున్నారని ప్రభుత్వం అద్దెను కూడా చెల్లించకపోవడంతో బిల్డింగ్ ఓనర్స్ విద్యార్థులను ఎప్పుడు బయటకు పంపుతారోనని విద్యార్థులు బిక్కుబిక్కున ఉంటున్నారని అన్నారు. లక్షల రూపాయలు జీతాలు తీసుకుంటున్న అధికారులు కనీసం వసతి గృహాల పర్యవేక్షణ చేయడంలో కూడా వెనుకబడి నిర్లక్ష్యం అలసత్వాన్ని ప్రదర్శిస్తున్నారని ఆరోపించారు. ఫీజు రియంబర్స్మెంట్ కు మోక్షం ఎన్నడు అని ఆందోళన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు వరుస్తున్న ఫీజు రియంబర్స్మెంట్ విద్యార్థులకు ఇవ్వకుండా ఫ్లీజ్ భాదలను కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థులపై మోపుతోందని అన్నారు. సుమారుగా 10 లక్షల మంది విద్యార్థులు తమ చదువులను రియంబర్స్మెంట్ పై ఆధారపడి కొనసాగిస్తున్నారని రేవంత్ సర్కారు ఒక్క పైసా చెల్లించకపోవడంతో విద్యాసంస్థలు విద్యార్థులకు పరీక్షలు నిర్వహించలేమని చేతులెత్తేసినా, విద్యార్థి సంఘాలు సీఎం ఇంటిని ముట్టడించినా ఎలాంటి స్పందన లేకుండా ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం ఎలా అవుతుందని ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే విద్యా కమిషన్ ఏర్పాటు చేసి ఆ కమిటీ సూచించిన మధ్యాహ్న భోజనం నాణ్యతకు మెస్ చార్జీలు పెంచాలని, ఫీజు నియంత్రణ చట్టం చేయాలని ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతుల కల్పించాలని ప్రతిపాదించినా కనీసం పరిగణలోకి తీసుకోకుండా రేవంత్ రెడ్డి రాజకీయ మైలేజ్ కోసం స్పోర్ట్స్, స్కిల్ యూనివర్సిటీలు, యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ రెసిడెన్షియల్ స్కూల్స్ స్థాపన అంటూ వాటి అభివృద్ధికి ఒకొక్క స్కూలుకు 200 కోట్లు కేటాయిస్తామని రెండేళ్ల కాలంగా ఒక్క పునాదిరాయి కూడా వేయలేదని విమర్శించారు. ఇప్పటికైనా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ప్రణాళికలో చెప్పిన విధంగా విద్యారంగ సమస్యలు పరిష్కారానికి కృషి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పి డి యస్ యూ నాయకులు రామ్ చరణ్, అబ్దుల్ గని, జార్జి, విష్ణువర్ధన్, శ్రావణి, సంధ్య, భవాని తదితరులు పాల్గొన్నారు

# రైతులకు యూరియా అందించాలని బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ రాస్తారోకో

**వెంకటాపురం, సెప్టెంబర్ 2 (డిడి9 వార్త):** ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రైతులకు యూరియా అందించాలని భారీ ఎత్తున రాస్తారోకో చేపట్టారు. భద్రాచలం %-% భూపాలపట్నం ప్రధాన రహదారిపై బైఠాయించి గంటల పాటు ఆందోళన కొనసాగింది. ఈ సందర్భంగా బిఆర్ఎస్ మండల అధ్యక్షులు గంప రాంబాబు మాట్లాడుతూ, "కాంగ్రెస్ పార్టీ కల్లబొల్లి హామీలతో అధికారంలోకి వచ్చి రైతులను రోడ్లమీద నిలబెడుతోంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ వాస్తవమై, రైతులు తెల్లవారుజామునే షాపుల ముందు క్యూల్లో నిలబడే పరిస్థితి వచ్చింది. కానీ కేసీఆర్ ప్రభుత్వంలో పదేళ్ల పాటు రైతులు యూరియా కోసం ఎప్పుడూ లైన్లో నిలబడలేదని" విమర్శించారు. అలాగే, "మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ వ్యవసాయ సీజన్‌కి ముందుగానే రైతుల కోసం యూరియా బస్తాలను నిల్వ ఉంచేవారు. కానీ ముందుచూపు లేని కాంగ్రెస్ పాలన కారణంగా ఇప్పుడు రైతులకు రెండు బస్తాలు దొరకాలంటే రోజు మొత్తం ఎండలో కష్టపడాల్సి వస్తోంది" అని ఆవేదన వ్యక్తం చేశారు.





ఇక కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ చేస్తున్న ఆరోపణలను తిప్పికొట్టారు. "ప్రపంచంలోనే అతిపెద్ద లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు అయిన కాళేశ్వరం, కోట్లాది ఎకరాలకు సాగునీరు అందించి, వరదలను తట్టుకుని నిలబడింది. కానీ కాంగ్రెస్ మాత్రం రాజకీయ లాభాల కోసం ప్రాజెక్టును దెబ్బతీసే ప్రయత్నం చేస్తోంది" అని మండిపడ్డారు. అలాగే, "తెలంగాణ రాష్ట్ర హక్కులను విస్మరించి, నీటిని ఆంధ్రప్రదేశ్‌కు విడుదల చేయడం ప్రజలు గమనిస్తున్నారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలే గుణపాఠం చెబుతారు" అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు వేల్పూరి లక్ష్మీనారాయణ, మలిదశ ఉద్యమ నాయకులు సిడేం రవికుమార్, పార్టీ ప్రతినిధి దర్ర దామోదర్, మాజీ సర్పంచులు పూనెం శ్రీదేవి, పూజారి ఆదిలక్ష్మి, తురస సూరిబాబు, మాజీ ఎంపీటీసీ సాంబశివరావు, యువ నాయకులు చెరుకూరి సతీష్, గడ్డం వివేక్, బట్ట నాగేంద్రబాబు, రామెల్ల మోహన్ రావు, బేగా సాంబశివరావు, గుండారపు పోతురాజు, తోట ప్రశాంత్, సతీష్, మాజీ మహిళా అధ్యక్షురాలు జానకమ్మ, ఎస్సీ సెల్ అధ్యక్షులు చిట్టిబాబు, కొప్పుల వినోద్, యూత్ అధ్యక్షులు నాని, నామణ సాయి, తుమ్మ రామకృష్ణ, నారాయణమ్మ పాల్గొన్నారు.

# ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన బైక్ రైసర్ ప్రమాదం?

**అనంతపురం :** సింగనమల నియోజకవర్గం పరిధిలో రెండు రోజుల క్రితం వరకు జోరుగా సాగిన కారు-బైక్ రేసులు. పుట్లూరు మండలం ఎల్లుట్ల గ్రామం వద్ద రైతు బాలాజీని రేస్ జరుగుతున్న సమయంలో బైక్ ఢీ కొని తీవ్రంగా గాయ పరిచిన ఘటన తాజాగా వెలుగులోకి వచ్చింది. ఈ ప్రమాదాన్ని ఇప్పటి వరకు గోప్యంగా ఉంచడమే కాకుండా, కేసు నమోదు చేయని పోలీసుల వ్యవహారం చర్చ నీయాంశంగా మారిందని చిన్న చిన్న సంఘ టనలకే కేసులు నమోదు చేసే పోలీసులు, ఇంతటి ప్రమాదంపై ఎందుకు చర్యలు తీసుకోలేదనే ప్రశ్నలు ప్రజల్లో విని పిస్తున్నాయి. బాధ్యత ఎవరిదన్న అంశంపై గ్రామాల్లో చర్చలు జోరుగా సాగుతున్నాయని రైతుల ప్రాణాలను ప్రమాదంలో పెట్టే ఇలాంటి కారుబైక్ రేసులు అవసరమా అని గ్రామస్థులు ప్రశ్నిస్తున్నారు

# నసనకోట గ్రామంలో ఎస్సీ ఎస్టీలకు ఇంటి స్థలాలు పరిశీలించిన మాజీ జెడ్పిటిసి రామ్మూర్తి నాయుడు

**అనంతపురం :** రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ ఆదేశాలు మేరకు నసనకోట గ్రామ ఎస్సీ కాలనీ ఇంటి స్థలాలను బీసీ కాలనీ లో ఉన్న లే అవుట్ ను పరిశీలించిన టీడీపీ సీనియర్ నాయకులు రామమూర్తి నాయుడు మండల తహసీల్దార్ రవి ఎస్సీ ఎస్టీ బీసీ మరియు లలో ఇల్లు లేని ప్రతి ఒక్కరికీ (అర్హులు అయిన ప్రతి ఒక్కరికీ) కూడా ఇల్లు స్థలం ఇచ్చి ఇల్లు మంజూరు చేసి ఇల్లు కట్టివడమే కూటమి ప్రభుత్వం యొక్క లక్ష్యం అని సీనియర్ నాయకులు మాజీ జడ్పీటీసీ రామమూర్తి నాయుడు తెలిపారు ఈ కార్యక్రమం లో సిబ్బంది ఆర్ ఐ వి ఆర్ ఓ, సర్వేయర్ తో పాటు నాయకులు దళిత సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ ఏపీ ముత్యాలు హెచ్ ముత్యాలప్ప, కట్టుబడి రామాంజనేయులు ,శ్రీనివాసులు రామకృష్ణ, నాగరాజు తదితరులు పాల్గొన్నారు

# లింగపాలెం వైఎస్ఆర్ విగ్రహం వద్ద 16వ వర్ధంతి.

**ఏలూరు జిల్లా :** ఏలూరు జిల్లా. లింగపాలెం మండలం లింగపాలెం ప్రాధాన సెంటర్లో ఉన్న వైయస్సార్ విగ్రహం దగ్గర ఈరోజు వైయస్సార్ 16వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అన్నపనేని శాంతారావు, లింగపాలెం జడ్పిటిసి వడ్లాని హరినాథ్ రాజు, మాజీ రాష్ట్ర లేబర్ వెల్ఫేర్ వైస్ చైర్మన్ దయాల నవీన్ బాబు ఎంపీపీ ముసునూరు వెంకటేశ్వరరావు మాజీ వైస్ ఎంపీపీ మట్ట సురేష్, రాష్ట్ర లిడ్ క్యాప్ మాజీ డైరెక్టర్ సొంగ సందీప్, మండల ఎస్సీ సెల్ ప్రెసిడెంట్, సుమన్, పంచాయతీ సర్పంచులు, జడ్పిటిసిలు ఎంపిటిసిలు, వైయస్సార్ గ్రామ పార్టీ అధ్యక్షులు, వైఎస్ఆర్ కుటుంబ సభ్యులు నాయకులు కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొని వైయస్ రాజశేఖర్ రెడ్డి గారికి నివాళులర్పించారు.ద

# ధర్మాజీగూడెంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతి

**ఏలూరు జిల్లా :** స్వర్గీయ డా..వై యస్ రాజశేఖరరెడ్డి గారి 16 వ వర్ధంతి సందర్భంగా ధర్మాజీగూడెంలోని పేద, వృద్ధ మహిళలు మరియు వింతంతువులకు మాజీ లిడ్ క్యాప్ డైరెక్టర్ సొంగా సందీప్ ఆధ్వర్యంలో 40 దుప్పట్లు అందజేశారు. ఈ కార్యక్రమం లో దివంగత నేత వైస్సార్ సంక్షేమాన్ని, ఆయన స్మృతులను గుర్తు చేస్కుంటూ మహనీయుని సేవలను కొనియాడారు. వీరితో పాటుగా వైస్ ఎంపీపీ మట్టా సురేష్ , మాజీ సొసైటీ అధ్యక్షులు ఉప్పలపాటి ప్రసాద్ , జిల్లా ప్రధాన కార్యదర్శి మోరంపూడి జగన్ ధర్మాజీగూడెం గ్రామ పార్టీ అధ్యక్షులు గోపీ గ్రామ వైసీపీ నాయకులు మేకల రాజు మైనారిటీ సెల్ వలీ ఎస్సీ సెల్ నూతులపాటి శ్రీనివాస్ విజిలెన్స్ మానిటరింగ్ భూపతి పుల్లయ్య , ముళ్ళపూడి సుమన్ నాయి బ్రాహ్మణి నేత శ్రీను (వీరప్పన్) వైసీపీ యూత్ అధ్యక్షులు నాగేంద్ర, సోమరాజు, అశోక్, మధు, కాట్రూ సురేష్ తదితరులు పాల్గొని మహానేత కు మరొకసారి ఘన నివాళులు అర్పించారు.

# నగరం లో రోడ్డు పనులు ను పరిశీలిచిన జిల్లా కలెక్టర్

**కర్నూలు :** కర్నూలు నగరంలోని సిల్వర్ జూబ్లీ కళాశాల, విజ్ఞాన మందిర్, బంగారు పేట, మున్సిపల్ కార్యాలయం, సుంకేసుల రోడ్, తదితర ప్రాంతాల్లో మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న రోడ్డు విస్తరణ, రోడ్డు నిర్మాణ పనులకు సంబంధించిన అభివృద్ధి పనులను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అనంతరం నగరంలోని వినాయక్ ఘాట్ వద్ద వినాయక నిమజ్జనం కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాష

# మండల అధికారులతో సమావేశం ఏర్పాటు చేసిన తాడిపత్రి ఎమ్మెల్యే జె.సి.అష్మిత్ రెడ్డి

**తాడిపత్రి :** తాడిపత్రి నియోజకవర్గం లోని యాడికి మండల కేంద్రమైన యాడికిలో మంగళవారం ఎంపీడీవో మీటింగ్ హాల్ నందు తాడిపత్రి శాసనసభ్యులు జెసి అష్మిత్ రెడ్డి అన్ని శాఖల మండల అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించినారు. శాసనసభ్యులు జె.సి. అష్మిత్ రెడ్డి మాట్లాడుతూ పంచాయతీకి సంబంధించిన ఆదాయం గురించి పంచాయతీ ఇన్చార్జ్ ఈ.వో. శశికళలను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా నేను యాడికి గ్రామ ప్రజలకు త్రాగునీటి సమస్య లేకుండా చేయడమే నా మొదటి లక్ష్యం అని ఆయన తెలిపారు. ఎక్కడైనా మంచినీటి సమస్య ఉంటే నా దృష్టికి తీసుకురావాలని అధికారులను కోరారు. డ్రైనేజీ సమస్యపై ప్రజలు నాకు వ్యక్తిగతంగా కలిసి చెత్తను తీసుకుపోయే రిక్షాలు వీధులలో వారాలు, గడిచిన వారాల నుంచి చెత్తను తీసుకువెళ్లే రిక్షాలు రావడంలేదని నాకు వ్యక్తిగతంగా చెప్పారని ఆయన అధికారులకు తెలిపారు. చాలా వీధులలో వీధిలైట్లు లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారని త్వరలోనే సొంత నిధులతో వీధులలో వీధిలైట్లు ఏర్పాటు చేస్తానని తెలిపారు. కోన రోడ్డులో చౌడేశ్వరి దేవాలయం ఎదురుగా డ్రైనేజీ సమస్య చాలా విపరీతంగా ఉందని దానిని అధికారులు ఒక ప్రణాళిక వేసి విధివిధానాలు రూపొందించాలని ఆయన అధికారులకు కోరారు. తాడిపత్రి పట్టణాన్ని ఎలాగైతే అభివృద్ధి చేశామో యాడికి ని అలా చేయడమే తమ లక్ష్యం అని తెలిపారు. అన్ని శాఖల అధికారులు ఒక ప్రణాళిక ప్రకారం ముందుకెళ్లాలని కోరారు. ప్రతి ఒక శాఖకు సంబంధించిన అధికారులను మీకు ఏమైనా సమస్యలు ఉంటే నా దృష్టికి తీసుకురండి తక్షణమే పరిష్కరిస్తానని శాసనసభ్యులు జె.సి. అష్మిత్ రెడ్డి అన్ని శాఖల అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖలకు సంబంధించిన మండల అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు .





# చైతన్య రథసారది, పార్టీ కోసం అహర్నిశలు పనిచేసిన గొప్ప నాయకుడు నందమూరి హరికృష్ణ..ఎమ్మెల్యే అమిలినేని

**అనంతపురం :** సినీ, సామాజిక సేవ, రాజకీయాల్లో పవన్ కళ్యాణ్ ఒక సంచలనం ఎమ్మెల్యే అమిలినేనిఅన్నారు నందమూరి హరికృష్ణ 69వ జయంతి వేడుకలు సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులు అర్పించారుఅలాగే ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ 54వ పుట్టినరోజు వేడుకలుకూడా కళ్యాణదుర్గం ఎమ్మెల్యే కార్యాలయం ప్రజావేదికలో నందమూరి హరికృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు అనంతరం స్థానిక నాయకులతో కలసి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు మాట్లాడుతూ రాజ్యసభలో తెలుగు వారి గొంతును తెలుగులోనే వినిపించిన మేధావి, టీడీపీ పార్టీ వ్యవస్థాపకులు అన్న నందమూరి తారక రామారావు చైతన్య రథసారది, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు క్యాబినెట్ లో రాష్ట్ర రవాణా శాఖ మంత్రిగా హిందూపురం ఎమ్మెల్యేగా, పొలిట్ బ్యూరో సభ్యులుగా పనిచేశారని గుర్తుచేసారు. ఘనంగా ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ 54వ పుట్టినరోజు సందర్భంగా ఎమ్మెల్యే అమిలినేని స్థానిక టీడీపీ, జనసేన నాయకులతో కలసి కేక్ కట్ చేసారు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, పర్యావరణం, అటవీ, సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖల మంత్రి వర్యులు కొణిదెల పవన్ కళ్యాణ్ కూటమి ప్రభుత్వం ఏర్పడటంలో కీలక పాత్ర పోషించారని, నేడు రాష్ట్ర అభివృద్ధిలో కూడా ముఖ్యమంత్రి కి చేదోడు వాదోడుగా ఉంటున్నారని ఎమ్మెల్యే అమిలినేని అన్నారు.



# వరంగల్‌లో కీటెక్స్ ఉత్పత్తి ప్రారంభం మాజీ మంత్రి కేటీఆర్ హర్షం

**హైదరాబాద్ :** ప్రముఖ వస్త్ర తయారీ సంస్థ కీటెక్స్ వరంగల్‌లోని కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్కులోని కొత్త యూనిట్‌లో వాణిజ్య ఉత్పత్తిని అధికారికంగా ప్రారంభించింది. ఈ కీలక పరిణామంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ హర్షం వ్యక్తం చేశారు. ఇది తెలంగాణ పారిశ్రామిక ప్రగతిలో ఒక చారిత్రాత్మక ఘట్టమన్నారు. ఈ సందర్భంగా ఎక్స్ వేదికగా తన సంతోషాన్ని కేటీఆర్ పంచుకున్నారు. ఈ వార్త తనకు ఎంతో ఆనందాన్ని ఇచ్చిందని తెలిపారు. ప్రపంచమంతా కరోనా మహమ్మారితో పోరాడుతున్న క్లిష్ట సమయంలో కీటెక్స్ అధినేత సాబు జాకబ్‌తో జరిపిన వాట్సాప్ చర్చలు తనుకు ఇంకా గుర్తున్నాయన్నారు. కేరళ నుంచి కీటెక్స్‌ను తెలంగాణకు రప్పించడానికి చేసిన ప్రయత్నం అంతా ఇంకా తన కళ్ల ముందే కనిపిస్తుందన్నారు. కీటెక్స్‌తో వందలాది తెలంగాణ యువతకు ఉద్యోగాలు లభిస్తాయన్న తన నమ్మకం వృథా కాలేదన్నారు. వాణిజ్య ఉత్పత్తి ప్రారంభించడంపై కీటెక్స్ యాజమాన్యానికి, ఉద్యోగులకు కేటీఆర్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని మైలురాళ్లను అందుకోవాలని ఆకాంక్షించారు. కేసీఆర్ దార్శనికతకు దేశంలోనే అతిపెద్ద టెక్స్‌టైల్ పార్క్ అయిన కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్క్ నిలువుటద్దం అని కేటీఆర్ అన్నారు. తమ బీఆర్ఎస్ ప్రభుత్వ పారిశ్రామిక విధానాలు, కేసీఆర్ నాయకత్వం, అవినీతిరహిత పాలనతోనే కీటెక్స్ వంటి ప్రతిష్టాత్మక సంస్థ తెలంగాణకు తరలివచ్చిందని, రాబోయే రోజుల్లో తెలంగాణ ఆర్థిక ప్రగతిలో కీటెక్స్ కీలక పాత్ర పోషిస్తుందన్న ఆశాభావాన్ని కేటీఆర్ వ్యక్తం చేశారు. కీటెక్స్ వరంగల్ యూనిట్ వివరాలుప్రపంచంలోని అతిపెద్ద పిల్లల వస్త్రాల తయారీ సంస్థలలో కేరళకు చెందిన కీటెక్స్ గార్మెంట్స్ ఒకటి. వరంగల్‌లో కొత్తగా ప్రారంభమైన ఈ యూనిట్ తో రోజుకు 1.1 మిలియన్ (11 లక్షల) పిల్లల రెడీమేడ్ వస్త్రాలను ఉత్పత్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ప్రస్తుతం అమెరికా మార్కెట్‌పై ఎక్కువగా ఆధారపడిన కీటెక్స్ ఈ వరంగల్ యూనిట్ తో త్వరలోనే యూకే, రష్యా వంటి కొత్త మార్కెట్లలోకి ప్రవేశించి తన వ్యాపారాన్ని విస్తరించాలని భావిస్తుంది. ఇప్పటికే కంపెనీ హైదరాబాద్ సమీపంలోని సీతారాంపూర్‌లో తన రెండవ భారీ యూనిట్‌కు శంకుస్థాపన చేసింది. దీని ఉత్పత్తి సామర్థ్యం కూడా దాదాపు వరంగల్ యూనిట్‌కు సమానంగా ఉండనుంది.



# జస్టిస్ ఘోష్ కమిషన్ నివేదిక ఆధారంగా సీబీఐ దర్యాప్తు వద్దు - హైకోర్టు ఉత్తర్వులు

**హైదరాబాద్ :** కాళేశ్వరం ప్రాజెక్టు వ్యవహారంలో జస్టిస్ పీసీ ఘోష్ నివేదిక ఆధారంగా సీబీఐ విచారణ చేపట్టవద్దని తెలంగాణ హైకోర్టు ఆదేశించింది. కాళేశ్వరం కమిషన్ నివేదికను సవాల్ చేస్తూ మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్?రావు దాఖలు చేసిన పిటిషన్‌పై ఉన్నత న్యాయస్థానంలో విచారణ చేపట్టింది. కేసీఆర్, హరీశ్‌రావు దాఖలు చేసిన మధ్యంతర పిటిషన్లకు విచారణార్హత లేదని ఏజీ న్యాయస్థానానికి తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై విచారణను సీబీఐకి ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని ఏజీ వివరించారు. సీబీఐ విచారణకు ఘోష్? కమిషన్ నివేదికకు సంబంధం లేదని అడ్వకేట్ జనరల్ తెలిపారు. ఎన్‌డీఎస్ఏ నివేదిక ఆధారంగా సీబీఐ దర్యాప్తు చేపడుతుందని ఏజీ కోర్టుకు వివరించారు. వాదనలు విన్న హైకోర్టు విచారణను అక్టోబర్ 7వ తేదీకి వాయిదా వేసింది. ఎన్‌డీఎస్ఏ నివేదిక ఆధారంగా సీబీఐ విచారణకు సిపారసు : ఎన్‌డీఎస్ఏ నివేదిక ఆధారంగా సీబీఐ విచారణకు సిఫారసు, సీబీఐ విచారణ కోరుతూ కేంద్ర హోంశాఖకు రాష్ట్ర ప్రభుత్వం లేఖ రాసింది. కాళేశ్వరం ఆనకట్టలపై విచారణ సీబీఐతో జరిపించాలని లేఖలో పేర్కొంది. కాళేశ్వరం నిర్మాణంలో లోపాలు ఉన్నట్లు ఎన్?డీఎస్?ఏ గుర్తించిందని రాష్ట్ర ప్రభుత్వం లేఖలో పేర్కొంది. ప్రణాళిక డిజైన్? నాణ్యత, నిర్మాణంలో లోపాలు ఉన్నాయని తెలిపింది. జస్టిస్ పీసీ ఘోష్ విచారణ కమిటీ కూడా లోపాలను గుర్తించిందన్నారు. ఎన్‌డీఎస్ఏ నివేదికపై అసెంబ్లీలో చర్చించామని తెలిపారు. 2022లో అప్పటి ప్రభుత్వం రాష్ట్రంలోకి సీబీఐ రాకుండా ఇచ్చిన ఆదేశాలను సడలిస్తూ, ఇప్పటి ప్రభుత్వం జీవో విడుదల చేసిందని పేర్కొన్నారు. సీబీఐ విచారణకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాలుగా సహకరిస్తుందని వెల్లడించారు. నిర్మాణ లోపాల వల్ల రాష్ట్ర ఖజానాకు భారీ నష్టం వాటిల్లిందని చెప్పారు. కాళేశ్వర నష్టంపై సీబీఐ విచారణే సరైనదని అసెంబ్లీ అభిప్రాయ పడిందని అడ్వకేట్ జనరల్ న్యాయస్థానానికి తెలిపారు. రాష్ట్రంలో సీబీఐకి ప్రవేశంపై ఉన్న అడ్డంకిని తొలగిస్తూ జీవో జారీ : కాళేశ్వరం ప్రాజెక్టుపై సీబీఐ దర్యాప్తు కోసం ప్రభుత్వ ం ప్రక్రియను వేగవంతం చేసింది. రాష్ట్రంలో సీబీఐకి ప్రవేశంపై ఉన్న అడ్డంకిని తొలగిస్తూ జీవో జారీ చేసింది. తెలంగాణలో సీబీఐకి ప్రవేశం నిషేధిస్తూ 2022లో గత ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఆంక్షల నుంచి మినహాయింపు ఇస్తున్నట్లు జీవో ఇచ్చింది. కాళేశ్వరం అవకతవకలపై సీబీఐ విచారణకు సహకరిస్తామని జీవోలో వెల్లడించింది. ఎన్‌డీఎస్ఏ, పీసీ ఘోష్ నివేదికలను జీవోలో ప్రభుత్వం ప్రస్తావించింది. పీసీ ఘోష్ నివేదికపై చర్చించామని జీవోలో పేర్కొంది. ప్రాజెక్టులో కేంద్ర ప్రమేయం దృష్ట్యాసీబీఐకిఇవ్వాలని నిర్ణయించినట్లు ప్రభుత్వం వెల్లడించింది.





# హైదరాబాద్ గణేష్ నిమిజ్జనం శోభాయాత్రకి ప్రత్యేక అతిథిగా అమిత్ షా.

**హైదరాబాద్:** హైదరాబాద్‌లో వినాయక చవితి వేడుకలు అంగరంగ వైభవంగా జరుగుతాయి. అలానే గణేష్ నిమజ్జన శోభాయాత్ర కూడా కన్నుల పండువగా సాగుతుంది. ఈ వేడుకల్లో పాల్గొనేందుకు పెద్ద సంఖ్యలో జనాలు తరలి వస్తుంటారు. అయితే ఈసారి హైదరాబాద్ గణేష్ నిమజ్జన శోభాయాత్రలో పాల్గొనేందుకు కేంద్ర హోం మంత్రి అమిత్ షా సెప్టెంబర్ 6న నగరానికి విచ్చేస్తున్నారు. భాగ్యనగర్ ఉత్సవ సమితి ఆహ్వానం మేరకు గణేష్ శోభాయాత్రలో పాల్గొనబోతున్నారు. దీనికి సంబంధించిన పూర్తి వివరాలు ఇక్కడ. హైదరాబాద్‌లో ప్రతి సంవత్సరం వినాయక చవితి ఘనంగా నిర్వహిస్తారు. మరీ ముఖ్యంగా ఖైరతాబాద్ బడా గణేష్ దర్శనం కోసం ప్రతి రోజు వేల మంది భక్తులు తరలి వస్తుంటారు. ఇక సెలవు దినాల్లో ఈ సంఖ్య మరింత ఎక్కువగా ఉంటుంది. అలానే ఖైరతాబాద్ వినాయకుడి నిమజ్జనానికి కూడా భారీ సంఖ్యలో భక్తులు హజరవుతుంటారు. ఖైరతాబాద్ అనేకాక భాగ్యగనరంలో గణేష్ నిమిజ్జనం శోభాయాత్ర చాలా ఘనంగా నిర్వహిస్తారు. ఈ క్రమంలో ఈ ఏడాది శోభాయాత్ర పాల్గొనడం కోసం కేంద్ర హోం మంత్రి అమిత్ షా హైదరాబాద్ వస్తున్నారు. ఆ వివరాలు...వినాయకుడి నిమజ్జనం నేపథ్యంలో ఆగస్టు 6, శనివారం నాడు కేంద్రం హోంశాఖ మంత్రి అమిత్ షా హైదరాబాద్ రానున్నారు. భాగ్యనగర్ ఉత్సవ సమితి ఆహ్వానం మేరకు అమిత్ షా నిమజ్జనం వేడుకలో పాల్గొనబోతున్నారు. ఖైరతాబాద్ వినాయకుడి నిమజ్జనం కార్యక్రమానికి అమిత్ షా ముఖ్య అతిథిగా హాజరు కానున్న నేపథ్యంలో నగర పోలీసులు భద్రతా ఏర్పాట్లు చేస్తున్నారు. సెప్టెంబర్ 6న ఉదయం 11 గంటలకు అమిత్ షా బేగంపేట ఎయిర్ పోర్ట్‌కు చేరుకుంటారు. ఉదయం 11.30 గంటల నుంచి 12.30 గంటల వరకు ఐటీసీ కాకతీయలో బీజేపీ ముఖ్య నేతలతో సమావేశం కానున్నారు. అనంతరం మధ్యాహ్నం ఒంటి గంటకు చార్మినార్ దగ్గర వినాయక నిమజ్జన శోభాయాత్రలో పాల్గొననున్నారు. శనివారం మధ్యాహ్నం ఎంజే మార్కెట్ వద్ద నిమజ్జన శోభాయాత్రలో పాల్గొని.. ఆయన ప్రసంగిస్తారు. ఈ సంవత్సరం వినాయక నిమజ్జనం మీద అనేక సందేహాలు పుట్టుకొచ్చాయి. అందుకు కారణం చంద్రగ్రహణం. దీంతో నిమజ్జనం ఎప్పుడు అనే దానిపై అనేక ప్రచారాలు తెర మీదకు వచ్చాయి. ఈక్రమంలోగణేష్ ఉత్సవ కమిటీ దీనిప స్పష్టతనిస్తూ ప్రకటన జారీ చేసింది. శనివారం నాడు అనగా సెప్టెంబర్ 6వ తేదీనే గణపతి నిజమ్జనం నిర్వహించనున్నట్లు అధికారికంగా ప్రకటించింది. దీంతో వినాయక నిమజ్జనం మీద భక్తులకు క్లారిటీ వచ్చింది. హైదరాబాద్‌లో జరిగే వినాయక నిమజ్జన వేడుకలు ప్రత్యక్షంగా చూసేందుకు భారీ ఎత్తున జనాలు తరలి వస్తుంటారు. అందుకు తగ్గట్టుగానే ప్రభుత్వం, జీహెచ్ఎంసీ, పోలీస్ శాఖలు ఏర్పాట్లు చేస్తున్నాయి. నిమజ్జనం కోసం ట్యాంక్ బండ్ ప్రాంతంలో పెద్దసంఖ్యలో క్రేన్లను ఏర్పాటు చేస్తున్నారు. ఈ సంవత్సరం భారీ సంఖ్యలో విగ్రహాలు అక్కడికి చేరతాయని అధికారులు అంచనా వేస్తున్నారు. నిమజ్జనం వేడుకలు చూడటానికి వచ్చే భక్తులకు తాగునీరు, వైద్య సేవలు, అందిచడమే కాక ట్రాఫిక్ నియంత్రణ వంటి వాటి కోసం అధికారులు చర్యలు తీసుకుంటున్నారు.



# ఎమ్మెల్సీ కవిత విషయంలో ఏం జరిగింది

**హైదరాబాద్:** కల్వకుంట్ల కవిత రెండు తెలుగు రాష్ట్రాలకు.. పరిచయం ఉన్న పేరు. బీఆర్ఎస్ పార్టీ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ కూతురు అయినా.. తన నైపుణ్యంతో రాజకీయాల్లో తనకుంటూ ఒక గుర్తింపు సంపాదించుకుంది. తన నాయకత్వ పటిమతో.. బీఆర్ఎస్ పార్టీలో తనకంటూ ఓ స్థానం తెచ్చుకుంది. బీఆర్ఎస్ తరఫున గతంలో ఎంపీగా.. ప్రస్తుతం ఎమ్మెల్సీగా కవిత సేవలందిస్తున్నారు. అన్నిబానే ఉన్నాయి అనుకున్న టైమ్‌లో.. కవిత జీవితంలో పెను తుఫానుగా.. లిక్కర్ స్కామ్ కేసు వచ్చి పడింది. దీంతో ఒక్కసారిగా కవిత జీవితం.. అతాలకుతలం అయ్యింది. ఈ కేసులోనే ఆమె తీహార్ జైల్లో వంద రోజులుకు పైగా ఉన్నారు. బీఆర్ఎస్ పార్టీ అధిష్టానం కవితను అష్టకష్టాలు పడి బయటకు తీసుకొచ్చింది. బయటకు అయితే తీసుకొచ్చింది కానీ దగ్గరకు తీసుకోలేక పోయింది ఆ పార్టీ. దీంతో కవిత వెరు కుంపటి వైపు అడుగులు వేస్తూ వచ్చింది. ఈ క్రమంలోనే నాటి నుంచి నేటి వరకు కవిత ఏం మాట్లాడినా, ఏం చేసినా సెన్సేషన్‌గా మారిపోయింది. అయితే తాజాగా.. కవిత బీఆర్ఎస్ నేతలు హరీష్ రావు, సంతోష్ రావులపై చేసిన వ్యాఖ్యలు రాష్ట్ర రాజకీయాలను కుదిపేసింది. బీఆర్ఎస్‌లో సునామీ సృష్టించిందనే చెప్పాలి. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సంచలన నిర్ణయం తీసుకున్నారు. కవితను పార్టీ నుంచి సస్పెండ్ చేశారు. సుదీర్ఘ చర్చల తర్వాత నేతలు, కార్యకర్తల అభిప్రాయాల మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు పార్టీ విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు. ఇటీవల కాలంలో కవిత ప్రవర్తిస్తున్న తీరు.. పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నట్లు హైకమాండ్ ఆరోపించింది. ఈ క్రమంలో బీఆర్ఎస్ అధ్యక్షుడు కేసీఆర్ ఆదేశాల మేరకు కవితను తక్షణం పార్టీ నుంచి సస్పెండ్ చేస్తున్నట్లు ఉత్తర్వులు జారీ అయ్యాయి. కవిత సంచలన వ్యాఖ్యలు. సోమవారం నాడు మీడియాతో మాట్లాడిన కవిత.. మాజీ మంత్రి హరీశ్‌రావు, మాజీ ఎంపీ సంతోష్‌పై తీవ్ర ఆరోపణలు చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టులో హరీష్‌రావు, సంతోష్‌ది కీలకపాత్ర అని వెల్లడించారు. వీరిద్దరి వెనక సీఎం రేవంత్ రెడ్డి ఉన్నారని.. వారిని కాపాడుతున్నారని ఆరోపించారు. తానిప్పుడు మాట్లాడితే తన వెనుక ఎవరో ఉన్నారంటారని.. కానీ, అవినీతి అనకొండల మధ్య కేసీఆర్ బలిపశువు అవుతున్నారని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. కాళేశ్వరం అవినీతిలో హరీష్‌రావుది మేజర్ పాత్ర అని.. అందుకే హరీష్‌రావును ఇరిగేషన్ మంత్రిగా తొలగించారని అన్నారు కవిత. హరీష్‌రావు, సంతోష్‌రావు వల్లే కేసీఆర్‌కు ఈ పరిస్థితి దాపురించిందన్నారు. కేసీఆర్‌ను అడ్డుపెట్టుకుని హరీష్, సంతోష్ భారీగా ఆస్తులు కూడబెట్టారని ఆరోపించారు. హరీష్‌రావు, సంతోష్‌రావుకు డబ్బు మాత్రమే కావాలంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు కవిత. కేసీఆర్‌పై సీబీఐ విచారణ వరకు పరిస్థితి వచ్చాక.. పార్టీ ఉంటే ఎంత? లేకపోతే ఎంత? అని కవిత వ్యాఖ్యానించారు. అన్‌ఫాలో. సామాజిక మాధ్యమాల్లో కవితను వెంటనే అన్‌ఫాలో కావాలని బీఆర్ఎస్ ఐటీ విభాగం నుంచి పార్టీ శ్రేణులకు ఆదేశాలు వెళ్లినట్లు గులాబీ వర్గాలు చెబుతున్నాయి. ఆ వెంటనే ఎక్స్ ఖాతాలో కవితను ఫాలో అవుతున్న కార్యకర్తలు వెంటవెంటనే అన్‌ఫాలో అయ్యారు. సామాజిక మాధ్యమాల్లో ఆమెకు వ్యతిరేకంగా కామెంట్లు పెట్టడం మొదలుపెట్టారు. ఎలక్ట్రానిక్ మీడియాలో బీఆర్ఎస్ తరఫున చర్చలకు వెళ్లిన నేతలు కూడా కవిత తీరును తీవ్రంగా తప్పుబట్టారు. కొందరైతే కవిత తీరు వల్లే గత ఎన్నికల్లో పార్టీ ఘోర పరాజయం పాలైందని ఆరోపించారు. మరికొందరు తక్షణమే ఆమె పార్టీకి, ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ఎల్పీ వాట్సప్ గ్రూప్ నుంచి కవిత పీఆర్వోను తొలగించారు. హరీశ్‌రావు ఆరడుగుల బుల్లెట్ అంటూ బీఆర్ఎస్ సోషల్ మీడియా విభాగం పోస్టులు పెట్టింది. ఆ ట్వీట్‌ను కేటీఆర్ రిట్వీట్ చేశారు. ఇది కవితకు కౌంటర్ అనే చెప్పాలి. అసలేంటీ పంచాయతీ. ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో కవితను సీబీఐ, ఈడీ అధికారులు అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. ఈ కేసులో దాదాపు 100 రోజులకు పైగా జైల్లో ఉన్న కవితకు సుప్రీంకోర్టు బెయిల్ ఇవ్వడంతో జైలు నుంచి విడుదలయ్యాయి. కవిత జైల్లో ఉన్న సమయంలో ఆమెకు సంఘీభావం తెలిపేందుకు కేటీఆర్, హరీష్ రావు, సంతోష్ రావులు కూడా జైలుకు వెళ్లిన సందర్భాలూ ఉన్నాయి. ఆమె జైలు నుంచి విడుదలయ్యాక.. ఢిల్లీకి వెళ్లి మరీ ఘన స్వాగతం పలికారు. ఇంత వరకు బాగానే ఉంది. ఆ తరువాతే ఊహించని పరిణామాలు చోటు చేసుకున్నాయి. జైలు నుంచి విడుదలయ్యాక కవిత.. కొంత కాలం సైలెంట్‌గా ఉన్నారు. ఆ తరువాత బీసీ నినాదం ఎత్తుకుని.. ఊహించని రీతిలో యాక్టీవ్ పాలిటిక్స్ నిర్వహించారు. తెలంగాణ జాగృతి పేరుతో పార్టీ అధిష్టానానికి కనీస సమాచారం ఇవ్వకుండా జిల్లాల్లో సభలు, సమావేశాలు నిర్వహిస్తూ వచ్చారు. బీసీ నినాదంతో పెద్ద ఉద్యమాన్ని చేపట్టే ప్రయత్నం చేశారు. ఈ క్రమంలోనే పలు సభల్లో నాటి బీఆర్ఎస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా కామెంట్స్ కూడా చేశారు. 10 ఏళ్ల బీఆర్ఎస్ పాలనలో సామాజిక న్యాయం జరుగలేదంటూ బాంబ్ పేల్చారు. అప్పటి నుంచి ఈ వివాదం మొదలైంది.




# హరీశ్‌రావుపై ఆరోపణలు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఏమన్నారంటే

**హైదరాబాద్ :** కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో మాజీ మంత్రి హరీశ్‌రావుపై ఎమ్మెల్సీ కవిత తీవ్ర ఆరోపణలు చేసిన సంగతి తెలిసిందే. ఈ ఆరోపణలపై బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఎక్స్ వేదికగా స్పందించారు. హరీశ్‌రావుపై చేసిన ఆరోపణలు తనను షాక్‌కు గురి చేశాయన్నారు ఆర్ఎస్పీ. తాను బీఆర్ఎస్ పార్టీలో చేరి ఏడాది కాలం అయి ఉండొచ్చు. కానీ హరీశ్‌రావు సమయపాలన, ఓర్పు, స్నేహభావంతో పాటు ఆయన కృషి, ఆలోచన విధానాలపై తనకు అపార మైన అభిమానం ఏర్పడిందన్నారు. అధికార యంత్రాంగంలో కూడా చాలా మందికి ఈ లక్షణాలన్నీ లేవు అని ఆర్ఎస్పీ పేర్కొన్నారు. అవినీతిమయమైన కాంగ్రెస్, బిజెపి కూటమి నుండి తెలంగాణను విముక్తి చేయడానికి సన్నద్ధం కావాల్సిన సమయం ఇది అని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పేర్కొన్నారు.



# పంపకాల్లో తేడా వచ్చింది అందుకే ఎంపీ అనిల్ కుమార్ యాదవ్



**హైదరాబాద్, సెప్టెంబర్ 02:** కల్వకుంట్ల కవితను బీఆర్ఎస్ పార్టీ సస్పెండ్ చేయడంపై కాంగ్రెస్ పార్టీ ఎంపీ అనిల్ కుమార్ యాదవ్ మంగళవారం హైదరాబాద్‌లో స్పందించారు. కల్వకుంట్ల కవితది కుటుంబ సమస్య, డబ్బులు సమస్య అని ఆయన అవర్ణించారు. కవిత సస్పెన్షన్ విషయం కాంగ్రెస్ పార్టీతో సంబంధం లేని అంశమని స్పష్టం చేశారు. పంపకాలలో తేడా వచ్చినందుకే కవిత మాట్లాడుతోందని విమర్శించారు. గత పదేళ్ల పాలనలో జరిగిన అవినీతిపై పూర్తి విషయాలు బయట పెట్టాలంటూ కవితను ఎంపీ అనిల్ కుమార్ యాదవ్ డిమాండ్ చేశారు. హరీష్ రావు, సంతోష్ రావు వెనక రేవంత్ రెడ్డి ఎందుకు ఉంటారని ఆయన సందేహం వ్యక్తం చేశారు. హరీష్, సంతోష్ బాగోతాన్ని బయటపెట్టిందే సీఎం రేవంత్ రెడ్డి అని ఈ సందర్భంగా ఎంపీ అనిల్ గుర్తు చేశారు. ఇక ఇదే అంశంపై భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. కవిత చెప్పిన విషయాలను సాక్ష్యంగా తీసుకోవాలని ఆయన అభిప్రాయపడ్డారు. 10 ఏళ్ల అవినీతి విషయాలను రాతపూర్వకంగా సీబీఐకి ఇవ్వాలని ఈ సందర్భంగా కవితకు ఆయన సూచించారు. తన కుటుంబంలో ఎవరెంత అవినీతి చేశారో కూడా బయట వచ్చి చెప్పాలంటూ కవితను ఆయన డిమాండ్ చేశారు. అయితేకాంగ్రెస్ పార్టీలోకికవితను తీసుకునేదే లేదని ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు

# కాళేశ్వరం నివేదిక.. కేసీఆర్, హరీష్ రావుకి బిగ్ రిలీఫ్.

**హైదరాబాద్, సెప్టెంబరు 2 :** బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ , మాజీ మంత్రి హరీష్‌రావు పిటిషన్లపై తెలంగాణ హైకోర్టులో (మంగళవారం) విచారణ జరిగింది. కాళేశ్వరం కమిషన్ నివేదిక ఆధారం గా తమపై చర్యలు తీసుకోకుండా.. ఆదేశాలు ఇవ్వాలని పిటిషన్‌లో కేసీఆర్, హరీష్‌రావు పేర్కొన్నా రు. న్యాయస్థానంలో వారు వేసిన పిటిషన్లకు అర్హత లేదని అడ్వకేట్ జనరల్ ధర్మాసనం దృష్టికి తెచ్చారు. కాళేశ్వరం ప్రాజెక్టు రిపోర్ట్‌పై అసెంబ్లీలో చర్చించినట్లు కోర్టు దృష్టికి ఏజీ తీసుకెళ్లారు. ఈ కేసును తెలంగాణ ప్రభుత్వం సీబీఐకి అప్పగించనున్నట్లు హైకోర్టుకు తెలిపారు. ఇప్పటివరకూ వారిపై ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోలేదని న్యాయస్థానానికి స్పష్టం చేశారు. సీబీఐ విచారణ తర్వాత కేసీఆర్, హరీష్‌రావులపై చర్యలు ఉంటాయని హైకోర్టుకు అడ్వకేట్ జనరల్ వెల్లడించారు. కాగా, తదుపరి విచారణ వరకు వారిపై చర్యలు తీసుకోవద్దని రాష్ట్ర ప్రభుత్వానికి తెలంగాణ హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఈ మేరకు కేసీఆర్, హరీష్‌రావు పిటిషన్ల విచారణను అక్టోబర్ 7వ తేదీకి వాయిదా వేసింది.




# ఈసారి కొత్త వారందరికీ రేషన్ బియ్యం పంపిణీ

**హైదరాబాద్:** పదేళ్లుగా అర్హులైన చాలామందికి కార్డులు అనేవి అందలేదు. కుటుంబ సభ్యులు పెరిగినా, వారి పేర్లు అనుసంధానం మాత్రం కాలేదు. పెళ్లిళ్లు అయి అత్తగారింటికి వచ్చినా పేరు మాత్రం నమోదు కాలేదు. ఇలాంటి సమస్యలు దాదాపుగా ఇప్పుడు తొలగిపోయాయి. ఇప్పుడు వారందరికీ బియ్యం పంపిణీ చేస్తుండటంతో లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ ఏడాది మొదటి నుంచి దరఖాస్తు చేసుకున్న అర్హులైన వారందరికీ కొత్త కార్డులను విడతల వారీగా ఇస్తూ వస్తోంది. దీంతో పట్టణంలో కొత్తగా 37,147 రేషన్? కార్డులు మంజూరు చేశారు. అలాగే 73,987 మందిని చేర్చారు. కొన్ని నెలలుగా లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ చేస్తోంది. వర్షాకాలంలో కూడా ఇబ్బందులు తలెత్తకుండా కేంద్ర ప్రభుత్వం ఆదేశంతో జూన్? నెలలో మూడు నెలల కాలానికి అప్పటి వరకు ఉన్న పాత కార్డుదారులు వీటిని అందుకున్నారు. కార్డుదారులకు మాత్రం రేషన్? ఇవ్వలేదు. అప్పటి నుంచి వారు రేషన్? కోసం ఎదురు చూస్తూనే ఉన్నారు. నేటి నుంచి బియ్యం పంపిణీ : సెప్టెంబరులో గతంలో ఇచ్చిన మాదిరిగా ఒక నెల బియ్యం మాత్రమే ఇవ్వనున్నారు. పాత కార్డుదారులతో పాటు కొత్త కార్డులు వచ్చిన వారికీ ఈ నెలలో పంపిణీ బియ్యం పంపిణీ చేయనున్నారు. ఇప్పటికే సంబంధిత కోటా గోదాంల నుంచి రేషన్? దుకాణాలకు చేరవేశారు. సోమవారం నుంచి కొన్ని చోట్ల పంపిణీ చేశారు. మిగిలిన చోట ఈరోజు నుంచి రేషన్?ను పంపిణీ చేయనున్నారు. కొత్త కార్డుదారులు బియ్యం తీసుకోవచ్చని అధికారులు స్పష్టంగా చెబుతున్నారు.



# కేసీఆర్ నిర్ణయానికి సంపూర్ణ మద్దతు

**నర్సాపూర్, సెప్టెంబర్ 2 :** పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడిన కల్వకుంట్ల కవితను బీఆర్ఎస్ పార్టీ నుండి సస్పెండ్ చేస్తూ కేసీఆర్ తీసుకున్న నిర్ణయానికి సంపూర్ణ మద్దతు తెలుపుతున్నానని ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి ఓ ప్రకటనలో వెల్లడించారు. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించేందుకు కేసీఆర్ ఎన్నో ఆటుపోట్లు ఎదుర్కొని, చివరకు ప్రజల ఆశయాలను నెరవేర్చారని ఆమె గుర్తు చేశారు. ఇకపై కూడా ఎలాంటి ఇబ్బందులు వచ్చినా ఆయన ధైర్యంగా ఎదుర్కొని, తెలంగాణ ప్రజల అభీష్టానికి అనుగుణంగా ముందుకు నడిపిస్తారని నమ్మకాన్ని వ్యక్తం చేశారు. కేసీఆర్ తీసుకునే ప్రతి నిర్ణయం బీఆర్ఎస్ పార్టీకి మాత్రమే కాకుండా తెలంగాణ ప్రజల శ్రేయస్సుకు దోహదపడుతుందని ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి పేర్కొన్నారు.



## నీ చాలెంజ్ ఏడ్చినట్లే ఉంది ఏపీ సీఎం చంద్రబాబుపై సజ్జల వ్యంగ్యాస్త్రాలు





**అమరావతి:** వైసీపీ ఎమ్మెల్యేలకు ఏపీ సీఎం చంద్రబాబు విసిరిన సవాలుపై వైసీపీ నేత సజ్జల రామకృష్ణారెడ్డి కౌంటర్ ఇచ్చారు. నిన్న అన్నమయ్య జిల్లా రాజంపేటలో పర్యటించిన చంద్రబాబు.. ' సిద్ధం.. సిద్ధం.. అని ఎగిరిపడ్డారు కదా.. ఇప్పుడు అసెంబ్లీకి వచ్చి అభివృద్ధిపై చర్చించేందుకు సిద్ధమా? వివేకా హత్య కేసు, కోడికత్తి డ్రామా, గులకరాయి డ్రామాపై చర్చకు సిద్ధమా ' అని వైసీపీ ఎమ్మెల్యేలకు సవాలు విసిరారు. దీనిపై స్పందించిన సజ్జల.. నీ సవాలు ఏడ్చినట్లుగానే ఉందని ఎద్దేవా చేశారు. నీకు దమ్ము, ధైర్యం ఉంటే జగన్‌కు ప్రతిపక్ష హోదా ఇవ్వమని ప్రతి సవాలు విసిరారు.అసలు వైసీపీకి ప్రతిపక్ష హోదా ఇవ్వడానికి చంద్రబాబు ఎందుకు భయపడుతున్నారని సజ్జల ప్రశ్నించారు. ప్రతిపక్ష హోదా ఇస్తే ప్రజల పక్షాన అసెంబ్లీలో గొంతు వినిపిస్తామని తెలిపారు. మీ మంద బలంతో మా గొంతు నొక్కాలని చూస్తున్నారు. అందుకే జగన్‌కు ప్రతిపక్ష హోదా ఇవ్వడం లేదని చంద్రబాబుపై మండిపడ్డారు. ప్రతిపక్ష హోదా ఇస్తే మీకు సమాధానం చెప్పడానికి జగన్ ఒక్కరు చాలు అని స్పష్టం చేశారు. జగన్ మీడియా సమావేశంలో మాట్లాడితేనే.. వాటికి సమాధానాలు చెప్పలేక బూతులు తిడుతున్నారని విమర్శించారు.దమ్ము ఉంటే అసెంబ్లీకి రా అని చంద్రబాబు ఇప్పుడు ఎందుకు అంటున్నారో అర్థం కావడం లేదని సజ్జల అన్నారు.చంద్రబాబు ప్రజల్లోకి వెళ్తే వెంటపడి కొడతారని హెచ్చరించారు. చంద్రబాబు మోసం చేశారని ప్రజలు భావిస్తున్నారని.. అందుకే ప్రజల దగ్గరకు వెళ్లేందుకు ఆయన భయపడుతున్నారని తెలిపారు. చంద్రబాబు, నారా లోకేశ్‌కు అభిమానులు ఉండరని.. కానీ జగన్ ప్రతిపక్షంలో ఉన్నప్పటికీ ఆయన్ను కలిసేందుకు వేలాదిమంది ప్రజలు వస్తున్నారని తెలిపారు. జగన్‌ను కలిసి తమ సమస్యలు చెప్పుకుంటున్నారని పేర్కొన్నారు.చంద్రబాబు 30 ఏళ్ల సీఎం అంటే.. ఎన్టీఆర్‌ను ఎలా వెన్నుపోటు పొడిచారనేదే గుర్తుకొస్తుందని సజ్జల విమర్శించారు. చంద్రబాబు వెన్నుపోటుపై సంబురాలు చేసుకోవాలని సలహా ఇచ్చారు.

## ఓరి నీ పాసుగాల సొంత కార్యకర్తలను కలిసేందుకు వీఐపీ పాసులు ఏందయ్యా జగన్‌పై లోకేశ్ సెటైర్లు




**పులివెందుల:** దివంగత నేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా పులివెందులకు వచ్చిన వైసీపీ అధినేత వైఎస్ జగన్ ఇడుపులపాయలోని వైఎస్సార్ ఘాట్ వద్ద నివాళులర్పించారు. మత పెద్దలు నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. ఈ క్రమంలోనే ఏపీ రాజకీయాల్లో ఒక వార్త ప్రచారం జరుగుతోంది. పులివెందులలో జగన్‌ను కలిసేందుకు ప్రజలతో పాటు సొంత పార్టీ నేతలకు కూడా వీఐపీ పాస్‌లు ఇచ్చారనే వార్తలు వినిపిస్తున్నాయి.వైఎస్సార్‌కు నివాళు లర్పించేందుకు సోమవారం వైఎస్ జగన్ పులివెందులకు వచ్చారు. ఈ క్రమంలో పాసులున్న వ్యక్తులనే భద్రతా సిబ్బంది అనుమతించడం, గతంలో ఎన్నడూలేని విధంగా కొత్త పద్ధతిని ప్రవేశపెట్టారని వైసీపీ నేతలు కార్యకర్తలు దిగ్భ్రాంతికి గురయ్యారని ప్రచారం జరుగుతోంది. ఈ నేపథ్యంలోనే దీనిపై ఏపీ మంత్రి నారా లోకేశ్ స్పందించారు. ' ఓరి నీ పాసుగాల! సినిమా ఫంక్షన్లకు వీఐపీ పాసులు విన్నాం గానీ.. సొంత నియోజకవర్గంలోని సొంత పార్టీ కార్యకర్తలను కలవడానికి వీఐపీ పాసులు ఏందయ్యా? ఎప్పుడు వినలే..! చూడలే! ' అని వ్యాఖ్యానించారు. ఈ మేరకు ట్విట్టర్(ఎక్స్)లో పోస్టు చేశారు.

## ఏపీలో రేషన్‌కార్డులు ఉన్నవారికి శుభవార్త.



**అమరావతి:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కొత్తగా రేషన్ కార్డులు పంపిణీ చేసిన సంగతి తెలిసిందే. అయితే రేషన్ కార్డుదారులకు స్మార్ట్ రేషన్ పంపిణీకి సిద్ధమయ్యారు. రాష్ట్రవ్యాప్తంగా రేషన్ డీలర్లకు కొత్త స్మార్ట్ ఈ-పోస్ యంత్రాలను పంపిణీ చేస్తున్నారు. పాత కీప్యాడ్ ఈ-పోస్ యంత్రాల స్థానంలో ఈ కొత్త టచ్‌స్క్రీన్ యంత్రాలు వచ్చాయి. ప్రభుత్వం త్వరలో స్మార్ట్ రేషన్ కార్డులను జారీ చేయనుంది. ఈ కార్డులను ఈ యంత్రాల్లో స్వైప్ చేయవచ్చు.. పాత యంత్రాల వల్ల ఎదురైన సమస్యలను అధిగమించడానికి ఈ కొత్త యంత్రాలను తీసుకొచ్చారు.కొత్త ఈ-పోస్ యంత్రాలు పాత వాటితో పోలిస్తే సరికొత్త టెక్నాలజీ, ఫీచర్లతో వచ్చాయి. ఈ మెషిన్లు చాలా వేగంగా పనిచేస్తాయి.. పాత యంత్రాల్లో నెట్‌వర్క్ సమస్యలు ఉండేవి.. ఈ కారణంగా రేషన్ డీలర్లు పంపిణీ విషయంలో ఇబ్బంది పడేవారు. ఇప్పుడు తీసుకొచ్చిన కొత్త ఈపోస్ మెషిన్లకు ఆ సమస్య ఉండదు. ఈ మెషిన్‌లో సిమ్ ఉంటుంది. నెట్ లేకపోతే, వైఫైకి కనెక్ట్ చేసుకోవచ్చు. బ్లూటూత్ ద్వారా కూడా కనెక్ట్ చేసుకోవచ్చు.. డీలర్ తన మొబైల్ హాట్‌స్పాట్‌ను ఉపయోగించి కూడా ఈ మెషిన్ ఉపయోగిం చొచ్చు. ఈ ఈపోస్ స్మార్ట్ టచ్ స్క్రీన్ ఉంది. ఇది ఆండ్రాయిడ్ ఆపరేటింగ్ సిస్టమ్‌పై పనిచేస్తుంది.టచ్ చేస్తే వెంటనే లావాదేవీలు పూర్తవుతాయి.. స్మార్ట్ రేషన్ కార్డులను స్వైప్ చేయడానికి వీలుగా ఉంటుంది. స్మార్ట్ రేషన్ కార్డును ఈ మిషన్ పై పెట్టినా వైఫై ద్వారా ఆటోమేటిక్‌గా కనెక్ట్ అవుతుంది. ఈ పోస్ మెషిన్‌లో బయోమెట్రిక్ కోసం కూడా ఆప్షన్ ఉంది. వేలిముద్ర పడకపోతే, కెమెరా ద్వారా ఐరిస్ తీసుకుంటారు.. ఈ యంత్రంలో జీపీఆర్ఎస్ వ్యవస్థ ఉంది. ఇది డేటాను రికార్డ్ చేస్తుంది.. ఈ స్మార్ట్ మెషీన్లను ఉపయోగించడం ద్వారా డిపోల వద్ద రద్దీ ఉండదు.. క్యూ లైన్లు ఉండవం టున్నారు.. రేషన్ పంపిణీ వేగంగా పూర్తి చేయొచ్చు అంటున్నారు. అలాగే రేషన్ అక్రమాలకు అవకాశం ఉండదంటున్నారు. ఈ నెలలోకిన కొన్ని రేషన్ షాపుల్లో కొత్త మెషిన్లతో పంపిణీ ప్రారంభమైంది.. కొన్నిచోట్ల ఈ నెల 15 తర్వాత అందుబాటులోకి వస్తాయని చెబుతున్నారు.

## మాదక ద్రవ్య రహిత ఏపీ మా లక్ష్యం




**అమరావతి, సెప్టెంబర్ 2 :** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మాదక ద్రవ్య రహిత రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ ని మార్చాలని లక్ష్యంగా పెట్టుకున్నామని హోంమంత్రి వంగలపూడి అనితఉద్ఘాటించారు. ప్రజల రక్షణలో కీలకంగా వ్యవహరించే పోలీసు శాఖ మరింత చురుకుగా పని చేస్తోందని తెలిపారు. యువత మత్తుపదార్థాలకు బానిసగా మారి జీవితాలను నాశనం చేసుకుంటున్నారని చెప్పుకొచ్చారు. సాంకేతిక పరిజ్ఞానం ఉన్నా... మత్తుపదార్థాలను గుర్తించడంలో శిక్షణ పొందిన స్లీపర్ డాగ్స్ పని అద్భుతంగా ఉంటుందని పేర్కొన్నారు హోంమంత్రి అనిత.(మంగళవారం) గుంటూరు జిల్లాలోని ఆరో బెటాలియన్ వంగలపూడి అనిత, డీజీపీ హరీష్ కుమార్ గుప్తా, పలువురు ఐపీఎస్ అధికారులు, పోలీసు ఉన్నతాధికారులు పాల్గొన్నారు. పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు హోంమంత్రి అనిత. 31వ పోలీసు జాగిలాల ప్రదర్శన, విన్యాసాలు ఆకట్టుకున్నాయి. శిక్షణలో ప్రతిభ కనబరిచిన వారికి బహుమతి అందజేశారు అనిత. ప్రథమ స్థానం నెల్లూరు జిల్లాకు చెందిన సుబ్రహ్మణ్యం దక్కించుకున్నారు. రెండో స్థానంలో పల్నాడు అశోక్, గుంటూరు జిల్లాకు చెందిన వేణుబాబు సాధించారు. తృతీయ స్థానంలో రాజమండ్రికి చెందిన శివకుమార్ దక్కించుకున్నారు. ఈ సందర్భంగా హోంమంత్రి అనిత ప్రసంగించారు.


## ఉద్యాన పంటలకు మద్దతు ధరపై సీఎం చంద్రబాబు కీలక ఆదేశాలు



**అమరావతి, సెప్టెంబరు 2 :** ఉద్యాన పంటలు, ఎరువుల లభ్యత, మార్కెటింగ్ శాఖపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు (మంగళవారం) సీఎం క్యాంపు కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షకు వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు, సీఎస్ కె.విజయా నంద్, వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఈసందర్భంగా అధికారులకు పలు కీలక సూచనలు చేశారు సీఎం చంద్రబాబు.ఎరువుల లభ్యత, సరఫరా, ఎరువులు పక్కదారి పట్టకుండా చర్యలు తీసుకోవాలని దిశానిర్దేశం చేశారు. ఎరువులు బ్లాక్ మార్కెట్‌కు తరలకుండా కఠినంగా వ్యవహరించాలని సీఎం చంద్రబాబు ఆదేశాలు జారీ చేశారు. ఈసారి రెండు లక్షల మెట్రిక్ టన్నులకు పైగా ఎరువులు ఏపీకి వచ్చాయని తెలిపారు అధికారులు. ఈ క్రాప్ ద్వారా ఎంత సాగవుతుంది.. ఎంత వినియోగం జరుగుతుందో లెక్కించాలని సీఎం చంద్రబాబు సూచించారు. పంటల సాగు, సరఫరా, లభ్యత, వినియోగంపై నిరంతర పర్యవేక్షించాలని మార్గనిర్దేశం చేశారు సీఎం చంద్రబాబు.ఎరువులు, పురుగు మందుల వినియోగం తగ్గించిన రైతులకు పలు రకాల సబ్సిడీలు ఇచ్చే అంశాన్ని పరిశీలించాలని సీఎం చంద్రబాబు సూచించారు. ఉద్యాన పంటలకు ఆయా పంటల సాగు ఖర్చుల ప్రకారం అన్నదాతలకు మద్దతు ధర దక్కేలా చూడాలని ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేశారు. కాఫీ తోటలకు కొత్తగా వచ్చిన తెగుళ్లపై తక్షణమే చర్యలు చేపట్టాలని ఆదేశించారు సీఎం. కొత్త తెగులు వచ్చిన కాఫీ పంట 20 ఎకరాల్లో ఉందని... వీటిని తొలగించాల్సిన అవసరం ఉందని అధికారులు పేర్కొన్నారు. ఇతర ప్రాంతాలకు తెగుళ్ల వ్యాపించకుండా నష్టపరిహారం చెల్లించి అయినా తెగులు వచ్చిన పంటను వెంటనే తొలగించాలని సీఎం చంద్రబాబు ఆదేశాలు జారీ చేశారు.

## ప్రత్యేక ప్రసన్నం రిటైరైన మర్నాడు నుంచే ఉద్యోగం

**' అధికారిక ఉత్తర్వులు లేకుండానే విధులు**
**' ఓఎస్డీ నియామకం జరిగిందంటూ కేక్ కటింగ్‌లు**
**' ఎన్టీఆర్ కమిషనరేట్‌లో చర్చనీయాంశంగా మారిన అధికారి వ్యవహారం**



**విజయవాడ:** సాధారణంగా ఉద్యోగులు పదవీ విరమణ చేశాక ఇంటికే పరిమితమవుతారు. ఏదైనా పని ఉంటేనే కార్యాలయం మెట్లు ఎక్కుతారు. కొన్ని శాఖల్లో ఉద్యోగ విరమణ చేసిన వారిని ప్రత్యేకాధికారులు (ఓఎస్డీ)గా నియమించుకుంటారు. ప్రభుత్వం ఆమోదం తెలిపి ఉత్తర్వులు జారీ అయిన తర్వాత మాత్రమే ఓఎస్డీ హోదా వస్తుంది. అటువంటిది ఎన్టీఆర్ పోలీసు కమిషనరేట్‌ల ఎలాంటి అధికారిక ఉత్తర్వులు లేకుండానే ఓ అధికారి ఉద్యోగ విరమణ చేసిన మర్నాడు నుంచే అధికారిక విధుల్లో పాల్గొనడం చర్చనీయాంశంగా మారింది.ఆయనే విజయవాడ ట్రాఫిక్ ఏడీసీపీ ఏవీఎల్ ప్రసన్నకుమార్ దీనిపై కూటమి ప్రభుత్వంలో అసలు ఏం జరుగుతుందంటూ పోలీసు వర్గాల్లో చర్చ మొదలైంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఏవీఎల్ ప్రసన్నకుమారుకు 2024లో ఎన్టీఆర్ పోలీసు కమిషనరేట్‌లో పోస్టింగ్ ఇచ్చారు. ఆయన ఆదివారం ఉద్యోగ విరమణ చేశారు. సెలవు కావడంతో కమిషనరేట్ అధికారులు కమిషనర్ కార్యాలయంలో శనివారమే వీడ్కోలు కార్యక్రమాన్ని నిర్వహించారు. తర్వాత ట్రాఫిక్ విభాగంలో పనిచేసే ఇన్‌స్పెక్టర్లు, ఎస్ఐలు కలిసి ఆదివారం మరో వీడ్కోలు కార్యక్రమాన్ని బెంజిసర్కిల్‌లో ఉన్న ప్రైవేట్ ఫంక్షన్ హాల్లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తన వంతుగా కొంత మొత్తాన్ని ప్రసన్నకుమార్ ఇచ్చారుమాటే అధికారికమాఎన్టీఆర్ పోలీసు కమిషనరేట్ పరిధిలో అన్ని శాంతిభద్రతల పోలీస్‌స్టేషన్లకు అధికారులు దాతల విరాళాలతో డ్రోన్లు సమకూర్చాడు. అదేవిధంగా ట్రాఫిక్ విభాగానికి ఆరు డ్రోన్లను సమకూర్చారు. జూలై 31వ తేదీన కమిషనరేట్‌లో నిర్వహించిన ఇన్‌స్పెక్టర్లకు డ్రోన్లను అందజేసే కార్యక్రమానికి డీజీపీ హరీష్ కుమార్ గుప్తా హాజరయ్యారు. నగరంలో ట్రాఫిక్ నియంత్రణకు సాంకేతికంగా ఎటువంటి చర్యలు తీసుకుంటున్నారో ప్రసన్నకుమార్ పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. దీంతో అప్పటి నుంచి ప్రసన్నకుమార్ తనను ఓఎస్డీగా నియమించడం ఖాయమన్న భావనలో ఉన్నారు. ప్రసన్నకుమార్‌ని తిరిగి ట్రాఫిక్‌లో ఓఎస్డీగా నియమించాలని కమిషనర్ కార్యాలయం నుంచి డీజీపీ కార్యాలయానికి ప్రతిపాదనలు వెళ్లినట్టు విశ్వసనీయంగా తెలిసింది.ఆదివారం ఉద్యోగ విరమణ చేసిన ప్రసన్నకుమార్ ఎలాంటి అధికార ఉత్తర్వులు లేకుండానే సోమవారం నుంచి విధుల్లో పాల్గొన్నారు. పోలీసు కమిషనర్ రాజశేఖరబాబు రోజూ కమిషనరేట్ పరిధిలో ఉన్న డీసీపీలు, ఏడీసీపీలు, ఏసీపీలు, ఇన్‌స్పెక్టర్లతో సెల్ కాన్ఫరెన్స్ నిర్వహిస్తారు. ఈ కాన్ఫరెన్‌లో ప్రసన్నకుమార్ పాల్గొన్నారు. ట్రాఫిక్ విభాగంలో ఏమేమి చేస్తున్నారో ఆ చర్యలను సీపీకి వివరించడం గమనార్హం. ఇది పూర్తయ్యాక అధికారిక వాహనంలో మంగళగిరి వెళ్లారు. డీజీపీని కలిసి తిరిగి ట్రాఫిక్ కాంప్లెక్స్‌కు చేరుకున్నారు.పోలీసు శాఖ కానిస్టేబుల్ దగ్గర నుంచి ఉన్నతాధికారి వరకు ఏసీఆర్ (యాన్యువల్ కాన్ఫిడెన్షియల్ రిపోర్టు) ఉంటుంది. అధికారులు తమ కింద పనిచేసే సిబ్బందికి ఈ ఏసీఆర్‌ను రాయాల్సి ఉంటుంది. అది కార్ బదిలీపై వెళ్లినా, ఉద్యోగ విరమణ చేసినా దిగువన ఉన్న సిబ్బంది ఈ ఏసీఆర్ రాయించుకుంటారు. ఇలా ఏసీఆర్ రాయించుకోవడానికి వెళ్లిన ఇన్‌స్పెక్టర్లతో తనకు ఓఎస్డీ నియామకం జరుగుతుందని, డీజీపీ హామీ ఇచ్చారని చెప్పుకొచ్చారు. వెంటనే ఇన్‌స్పెక్టర్లు ఆగకుండా అప్పటికప్పుడు కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఈనెల 22 నుంచి నిర్వహించే దసర శరన్నవరాత్రి మహోత్సవాల క్యూలైన్లను పరిశీలించడానికి జిల్లా అధికారులు ఇంద్రకీలాద్రి వెళ్లారు. ప్రభుత్వం ఎలాంటి ఉత్తర్వులు జారీ చేయకుండానే ప్రసన్నకుమార్ విధుల్లో పాల్గొనడం పోలీసు శాఖలో చర్చనీయాంశంగా మారింది

## జమండ్రి జైల్లో మిథున్ రెడ్డితో పేర్ని నాని ములాఖత్



**రాజమండ్రి, సెప్టెంబరు 2:** రాజమండ్రి సెంట్రల్ జైల్లో వైసీపీ రాజంపేట ఎంపీ మిథున్ రెడ్డితో మాజీ మంత్రి, వైసీపీ కీలక నేత పేర్ని నాని (మంగళవారం) ములాఖత్ అయ్యారు. ఈ సందర్భంగా పలు కీలక అంశాలపై ఇద్దరు నేతలు మాట్లాడుకు న్నట్లు తెలుస్తోంది. అనంతరం మీడియాతో పేర్నినాని మాట్లాడారు. ఎంపీ మిథున్ రెడ్డిని అక్రమ కేసులో ఇరికించి అరెస్టు చేశారని.. ఇవాళ ఆయనను పరామర్శించానని చెప్పుకొచ్చారు. మిథున్ రెడ్డిని కూటమి ప్రభుత్వం అరెస్టు చేసి 40 రోజులు అయ్యిందని, ఒక్క రోజు కూడా కస్టడీకి ఎందుకు తీసుకోలేదని ప్రశ్నించారు పేర్ని నాని.మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కుటుంబాన్ని మానసింగా కుంగదీసేందుకే మిథున్ రెడ్డిని అక్రమంగా అరెస్ట్ చేశారని పేర్ని నాని ఆవేదన వ్యక్తం చేశారు. ఏపీ లిక్కర్ స్కాంలో సహా ముద్దాయిలు చెప్పిన ప్రకారం మిథున్ రెడ్డిని అరెస్ట్ చేశారని మండిపడ్డారు. జైల్లో ఉంచినా మిథున్ రెడ్డి కుంగిపోయేది లేదని స్పష్టం చేశారు. మిథున్ రెడ్డి బయటకు వచ్చాక రాజకీయంగా కూటమి ప్రభుత్వానికి చుక్కలు చూపిస్తారని హెచ్చరించారు. చంద్రబాబు ప్రభుత్వం చేస్తున్న పాపాలపై తిరుగుబాటు చేస్తారని పేర్ని నాని వార్నింగ్ ఇచ్చారు.మిథున్‌రెడ్డి పిటిషన్‌పై విచారణ వాయిదా..మరోవైపు.. ఏపీ లిక్కర్ స్కాం కేసులో నిందితుల పిటిషన్లపై విచారణను ఏసీబీ కోర్టు రేపటికి(బుధవారం) వాయిదా వేసింది. అలాగే, వైసీపీ ఎంపీ మిథున్‌రెడ్డి పిటిషన్‌పై విచారణ రేపటికి వాయిదా పడింది. మిథున్‌రెడ్డికి జైల్లో సౌకర్యాలపై జైళ్ల శాఖ రివ్యూ పిటిషన్‌పై రేపు(బుధవారం) విచారణ జరిపి ఆదేశాలు ఇస్తామని ఏసీబీ కోర్టు స్పష్టం చేసింది. ధనుంజయరెడ్డి, కృష్ణమోహన్‌రెడ్డి, గోవిందప్ప డిఫాల్ట్ బెయిల్ పిటిషన్లపై విచారణ రేపటికి ఏసీబీ కోర్టు వాయిదా వేసింది.

## డీజే గుండెలదిరే ఊరేగింపుల్లో హోరెత్తిస్తున్న డీజే పాటలు

**- భారీ సౌండ్‌తో వృద్ధులు, హృద్రోగులకు ప్రాణసంకటం**
**- సౌండ్ 70 డెసిబెల్ దాటితే వినికిడి శక్తి కోల్పోయే ప్రమాదం**



**లింగపాలెం(అమరావతి):** 'డీజే'.. పెళ్లి ఊరేగింపులు జరగాలన్నా, రాజకీయ నాయకులకు స్వాగతం పలకాలన్నా, దేవుళ్లను ఊరేగించాలన్నా తప్పనిసరిగా ఇది ఉండాల్సిందే. మితిమీరిన శబ్ద కాలుష్యాన్ని సృష్టించే డీజేలకు ప్రాధాన్యం ఎక్కువైంది.వీటి నుంచి వచ్చే అధిక శబ్దాలకు చిన్నారులు, వృద్ధులు గుండె సంబంధిత వ్యాధులున్న వారు భయంతో బిక్క చచ్చి పోతున్నారు. ప్రస్తుతం వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా వీటి వినియోగం ఎక్కువైంది డీజేల నుంచి వచ్చే విపరీత శబ్దాల వల్ల చెవిలో కర్ణభేరి ప్రభావితమై భవిష్యత్‌లో వినికిడి శక్తి కోల్పోయే ప్రమాదముందని వైద్యులు చెపుతున్నారు. అంతే కాకుండా గుండె సంబంధిత వ్యాధులున్నవారు చనిపోయే ప్రమాదం కూడా లేకపోలేదు. ఇటీవల కాలంలో డీజే శబ్దాలకు డ్యాన్స్ చేస్తూ మృతి చెందిన ఘటనలు అనేకం ఉన్నాయి. మనిషి చెవిలోని కర్ణభేరి సాధారణంగా 25 డెసిబెల్స్ శబ్దాలను మాత్రమే తట్టుకుంటుంది. 70 నుంచి 80 డెసిబెల్స్ వరకు శబ్దాలను వింటే వినికిడి శక్తి కోల్పోతారని ఈఎన్‌టీ వైద్యులు చెపుతున్నారు.ఇక ఉత్సవాలలో ఊరేగింపుల్లో ఎంత శబ్దం వస్తుందో వాటివల్ల మనుషులకు ఎలాంటి నష్టం జరుగుతుందో అర్థం చేసుకోవచ్చు. నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ 2015లో శబ్ద కాలుష్యంపై రూపొందించిన మార్గదర్శకాల ప్రకారం రాత్రి పది గంటల నుంచి ఉదయం ఆరు గంటల వరకు భారీ శబ్దాలతో ఊరేగింపులు చెయ్యకూడదనే ఆదేశాలు ఉన్నా ఎక్కడ వాటి అమలు జరగడం లేదు.ప్రపంచ ఆరోగ్య సంస్థ సూచనల ప్రకారం నివాస ప్రాంతాలలో 50 డెసిబెల్స్ వరకు శబ్దం ఉండవచ్చని అది దాటితే మానవుల ఆరోగ్యానికి ప్రమాదమని చెపుతున్నా అధికారుల అలసత్వంతో ఉత్సవాలు, ఊరేగింపులలో 100 నుంచి 150 డెసిబెల్స్ వరకు డీ జే శబ్దాలు వినిపిస్తున్నాయి. అధికారులు రాజకీయ నాయకుల ఒత్తిళ్లతో చూసీ చూడనట్లు వదిలేస్తున్నారనే విమర్శలున్నాయి. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని అధికారులు శబ్ద కాలుష్యాన్ని నివారించాలని కోరుతున్నారు.

## నామినేటెడ్ పోస్టులు ఎప్పుడు రగులుతున్న పసుపుసైన్యం

**అధికారం వచ్చి ఏడాది దాటినా భర్తీ కాని వైనం**
**వలస బ్యాచ్ కే పార్టీలో ప్రాధాన్యం**
**ఎమ్మెల్యేలకు, కేడరుకు మధ్య పెరిగిన అగాధం**
**రగులుతున్న పసుపుసైన్యం**



**కడప, ఆగస్టు 2 :** యువనేత, మంత్రి నారా లోకేశ్ టీడీపీకి భవిష్యత్తు ఆశాకిరణం. కార్యకర్తల కోసం ఎంతకైనా తెగిస్తారని ఆయనకు పేరుంది. అందుకే తక్కువ కాలంలోనే కేడరు లోకేశను సొంతం చేసుకుంది. తమ భవిష్యత్ నేతగా ఆయనకు బ్రహ్మరథం పడుతున్నారు. అలాంటి నేత మంగళవారం కడప జిల్లాలో పర్యటిస్తున్నారు. మంత్రి హోదాలో పరిశ్రమలు, కళాశాల, స్మార్ట్ కిచెన్ సెంటర్లను ప్రారంభించనున్నారు.. కేడరు మాత్రం ఈ పర్యటనపై ఎన్నో ఆశలు పెట్టుకుంది. ముఖ్యంగా నామినేటెడ్ పదవుల కోసం ఎదురు చూస్తున్నవారు తమకు లోకేశ్ భరోసా ఇస్తారని ఆశిస్తున్నారు.జగన్ సొంత జిల్లాలో టీడీపీకి కరుడుగట్టిన పసుపు సైన్యం ఉంది. గత ఏడాది జరిగిన ఎన్నికల్లో ఉమ్మడి జిల్లాలో కూటమికి ఏడు అసెంబ్లీ సీట్లు కట్టబెట్టారు. తరువాత జరిగిన మహానాడు సూపర్ సక్సెస్ అయింది. ఇటీవల పులివెందుల, ఒంటిమిట్ట. జడ్పీటీసీ ఉప ఎన్నికల్లో జగన్ కు మైండ్ బ్లాక్ చేసేలా టీడీపీకి పట్టం గట్టారు. టీడీపీపై, ఇటు పార్టీపై అభిమానం చూపుతున్నారు. అయితే అదే స్థాయిలో నామినేటెడ్ పోస్టుల భర్తీలో జిల్లాలోని కరుడుగట్టిన ఫ్యాన్స్ కు న్యాయం చేయకపోవడంతో కేడరు నిస్తేజంగా ఉంది.పదవుల కోసం వెయిటింగ్ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది దాటింది. అయితే కొన్ని చోట్ల టీడీపీ ఎమ్మెల్యేలు /ఇన్చార్జీలు కేడరు మధ్య భారీ గ్యాప్ వచ్చింది. తొలి ఆరు నెలల వరకు బాగున్నా తరువాత ఒక్కసారిగా కేడరులో అసంతృప్తి రగులుకుంది. కొందరు ఎమ్మెల్యేల తీరు మరీ అధ్వాన్నంగా ఉంది. టీడీపీ కేడరు కష్టపడితే గెలిచామన్న విషయాన్ని వదిలేసి తమ స్వశక్తితోనే గెలిచామనే స్థాయికి వచ్చేశారు. కేడరును పూర్తిగా వదిలేశారు. ఎన్నికల ముందు, ఎన్నికల తరువాత వైసీపీ నుంచి టీడీపీలోకి వచ్చిన వారికే ప్రాధాన్యం ఇస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఇప్పుడంతా టీడీపీలో ఇలాంటివారిదే పెత్తనం. దీంతో ముఖ్యంగా బలిజ, బీసీ, ఎస్టీ కులాల్లో అసంతృప్తి ఉంది. వారిని పట్టించుకోవడం వదిలేసి ఒక సామాజికవర్గాన్నే నెత్తి మంత్రి నారా లోకేశ్కు స్వాగతం పలుకుతున్న మంత్రి సవిత, పుత్తా చైతన్య రెడ్డి, పుట్టా సుధాకర్ యాదవ్, వరదరాజులరెడ్డి, మాధవిరెడ్డి, పుత్తా నరసింహారెడ్డి, భూపేశ్ రెడ్డి, శ్రీనివాసరెడ్డి, విజయమ్మ, సురేశ్ నాయుడు తదితరులున పెట్టుకుంటున్నారని అంటున్నారు. ఈ వ్యవహా రా న్ని పట్టించుకోకపోతే ఆ ప్రభావం రాబోవు రోజుల్లో కనిపిస్తుందని టీడీపీ అభిమానులు ఆందోళన చెందుతున్నారు.

DD9 వార్త
బుధవారం, సెప్టెంబర్ 03, 2025



# మొన్న కాళేశ్వరం కూలింది, నిన్న బీఆర్ఎస్ కూలింది



**ఢిల్లీ:** మొన్న కాళేశ్వరం కూలింది, నిన్న బీఆరెస్ కూలిందని బీజేపీ ఎంపీ లక్ష్మణ్ విమర్శించారు. కాళేశ్వరం మూడు పిల్లర్లు కూలిపోతే, బీఆర్ఎస్ మూడు ముక్కలు అయ్యిందని ఎద్దేవా చేశారు. అవినీతి పరులకు బీజేపీలో చోటులేదని స్పష్టం చేశారు. ఈ మేరకు ఆయన మీడియాతో మాట్లాడారు.. రాష్ట్ర ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్ట్ అవినీతి కేసు విషయంలో కేంద్రానికి లేఖ రాసిందని తెలిపారు. సీబీఐతో దర్యాప్తు చేయాలంటూ.. రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని చెప్పుకొచ్చారు. కాళేశ్వరం విషయంలో 22 నెలల నుంచి సీఎం రేవంత్ రెడ్డి ఎందుకు కాలయాపన చేశారో.. తెలంగాణ ప్రజలకు జవాబు చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.పీసీసీ ప్రెసిడెంట్‌గా ఉన్న సమయంలో తన దగ్గర ఆధారాలు ఉన్నాయని చెప్పిన సీఎం రేవంత్ రెడ్డి, ఇప్పుడు సీబీఐకి ఆ ఆధారాలు ఇచ్చి విచారణకు సహకరించాలని ఎంపీ లక్ష్మణ్ సూచించారు. కాగ్ కూడా అవినీతి జరిగింది, లోపాలు ఉన్నాయాని చెప్పిందని స్పష్టం చేశారు. ఘోష్ కమిషన్ నివేదికలో క్రిమినల్ రిఫరెన్స్ లేకుండా నాయకులు, అధికారులు, కాంట్రాక్టర్ల పాత్ర ఏంటో స్పష్టంగా చెప్పలేదని ఆరోపించారు. ఎమ్మెల్సీ కవిత బహిరంగంగా హరీష్ రావు, సంతోష్ అవినీతికి పాల్పడ్డారు అని చెప్పారని గుర్తు చేశారు. హరీష్ రావు, సంతోష్ అవినీతి ఆనకొండలు అని చెప్పిందని స్పష్టం చేశారు.ఇరువురు తెలంగాణ ఆస్తులు కొల్లగొట్టారని విమర్శించారు. రాష్ట్ర ఏర్పాటుకు అనేక మంది యువత, ఉద్యోగులు, ప్రజలు తెలంగాణ కోసం పోరాటం చేశారని గుర్తు చేశారు. అమరుల త్యాగాలను కేసీఆర్ కుటుంబం క్యాష్ చేసుకుని, కోట్లకు పడగలు ఎత్తిందని మండిపడ్డారు. నిష్పక్షపాతంగా సీబీఐ దర్యాప్తు జరగాలి, అవినీతిపరులకు శిక్ష పడాలని డిమాండ్ చేశారు. కేసీఆర్‌ను బలిపశువును చేసారని కవిత అంటున్నారు, అంటే హరీష్ రావు, సంతోష్ రావుల అవినీతి కేసీఆర్‌కు తెలుసా అని అనుమానం వ్యక్తం చేశారు. కాళేశ్వరం అవినీతిలో అధికారులు, కాంట్రాక్టులు ఎవరున్నా వారిని శిక్షించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

# సీఎం సిద్దూ సంచలన కామెంట్స్ బీజేపీది రాజకీయ యాత్ర



**బెంగళూరు:** బీజేపీ చేపట్టిన చలో ధర్మస్థల.. అదొక రాజకీయ యాత్ర అని, తద్వారా ఎలాంటి లాభం లేదని ముఖ్యమంత్రి సిద్దరామయ్య అన్నారు. కేవలం వారు రాజకీయలబ్ధికోసమే యాత్ర చేశారన్నారు. మైసూరులో మీడియాతో మాట్లాడిన ఆయన ధర్మస్థల, చాముండి కొండలు, దసరా ఉత్సవాల విషయంలో బీజేపీ బూటకపు నిరసన సాగిస్తోందన్నారు. హిందువులను ఆకర్షించుకోవాలని వారు ప్రయత్నిస్తున్నార న్నారు. అయితే అది తప్పు అని గుర్తిస్తారన్నారు. ధర్మస్థల పట్ల మాకు అపారమైన గౌరవం ఉందన్నారు.సిట్ ఏర్పాటు చేసినప్పుడు వ్యతిరేకించని బీజేపీ, ఇప్పుడు లబ్ధి పొందాలని ప్రయత్నిస్తోందన్నారు. తానూ ఓ హిందువేనని, మా పల్లెలో రామమందిరం నిర్మించలేదా అన్నారు. బాను ముస్తాక్ ఓ కన్నడ రచయిత్రి అని, అంతర్జాతీయస్థాయిలో గౌరవం పొందారని, ఆమెతో దసరా ఉత్సవాలు ప్రారంభించడంలో తప్పేముందన్నారు. చాముండి కొండలు హిందువుల ఆస్తి అనుకున్నా దసరా పండుగ నాడహబ్బ (రాష్ట్ర పండుగ) అని అందరూ కలసి జరుపుకొనే వేడుక అన్నారు.

# ప్రైవేట్ ఫామ్‌హౌస్‌కు మారిన ధన్‌ఖడ్- అధికారిక నివాసం ఖాళీ



**ఢిల్లీ:** భారత మాజీ ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ సోమవారం తన అధికారిక నివాసాన్ని ఖాళీ చేశారు. ఈ క్రమంలోనే సౌత్ దిల్లీలో ఛతర్‌పుర్ ప్రాంతంలోని ఓ ప్రైవేటు ఫామ్‌హౌస్‌కు షిఫ్ట్ అయ్యారు. ధన్‌ఖడ్ ఉపరాష్ట్రపతి పదవికి రాజీనామా చేసిన ఆరు వారాల తర్వాత అధికారిక నివాసాన్ని ఖాళీ చేశారు. ఆయన ఈ నివాసంలో దాదాపు 15 నెలలు ఉన్నారు. అయితే మాజీ ఉపరాష్ట్రపతికి టైప్-8 అధికారిక నివాసం కేటాయిస్తారు. సాధారణంగా టైప్?-8 బంగ్లాను సీనియర్ కేంద్ర మంత్రులు లేదా జాతీయ పార్టీల అధ్యక్షులకు కేటాయిస్తారు. ఈ నివాసం కేటాయించే వరకు ఆయన తాత్కాలికంగా అక్కడే ఉంటారని అధికారులు ఓ వార్తా సంస్థకు తెలిపారు. కాగా, ప్రస్తుతం ధన్?ఖడ్ షిఫ్ట్ అయిన ఫామ్?హౌస్ ఐఎన్ఎల్‌డీ నేత అభయ్ చౌతాలాకు చెందినదిగా సమాచారం.మధ్యలోనే రిటైర్మెంట్ఆరో గ్య కారణాలు వల్ల ధన్?ఖడ్ ఉపరాష్ట్రపతి పదవికి రాజీనామా చేస్తున్నట్లు జులై 21న ప్రకటించారు. అదే రోజు ఆయన పదవి నుంచి తప్పుకున్నారు. అప్పటి నుంచి ధన్‌ఖడ్ ప్రజా జీవితానికి దూరంగా ఉంటున్నారు. ఆయన ఇప్పటివరకు పార్లమెంట్ హౌస్ దగ్గర్లోని ఉపరాష్ట్రపతి భవనంలో ఉన్నారు.ప్రస్తుతం ఆయన తన సమయాన్ని కుటుంబ సభ్యులతో గడుపుతున్నారు. ఆయన టేబుల్ టెన్నిస్ ఆడుతున్నారని, యోగా సాధన చేస్తున్నారని ధన్‌ఖడ్ సన్నిహిత వర్గాలు వెల్లడించాయి. కాగా, ఇటీవల ఆయన మాజీ ఎమ్మెల్యే పింఛనుకు దరఖాస్తు చేసుకున్నారు.మాజీ ఉపరాష్ట్రపతికి కల్పించే సౌకర్యాలుభారత ఉపరాష్ట్రపతిగా పనిచేసిన వారికి రిటైర్మెంట్ తరువాత పెన్షన్?తో పాటు ఉండడానికి బంగ్లా ఇస్తారు. ఇంకా పలు ఇతర సౌకర్యాలు కూడా కల్పిస్తారు. అవేంటంటే?గతంలో ధన్?ఖడ్ రాజస్థాన్ అసెంబ్లీకి ఎన్నికయ్యారు. 1993 ఎలక్షన్?లో కిషన్‌గఢ్ నుంచి కాంగ్రెస్ పార్టీ తరఫున గెలుపొందారు. ఆ సమయంలో రూల్స్ కమిటీకీ సభ్యుడిగానూ పనిచేశారు. నిబంధనల ప్రకారం, రాజస్థాన్ మాజీ ఎమ్మెల్యేలు రూ.35వేల పింఛనుకు అర్హులు. వయసు ఆధారంగా ఆ మొత్తంలో పెంపుదల ఉంటుంది. 70 ఏళ్లు దాటిన మాజీ సభ్యుడికి 20 శాతం, 80 ఏళ్లు దాటితే 30 శాతం అదనపు పింఛను అందుతుంది. దీంతో 74 ఏళ్ల ధన్‌ఖడ్‌కు రూ.42 వేలవరకు పింఛను లభించనుంది.

# పవన్ ఖేరాకు ఎన్నికల సంఘం నోటీసులు



**ఢిల్లీ:** కాంగ్రెస్ అధికార ప్రతినిధి పవన్ ఖేరాకు ఎన్నికల సంఘం నోటీస్ జారీ చేసింది. ఆయనకు రెండు గుర్తింపు కార్డులు ఉన్న నేపథ్యంలో ఈసీ నోటీసులు జారీ చేసి సమాధానం కోరింది. న్యూఢిల్లీ జిల్లా ఎన్నికల కార్యాలయం కాంగ్రెస్ నాయకుడు పవన్ ఖేరాకు ఒకటి కంటే ఎక్కువ నియోజకవర్గాల ఓటరు జాబితాలో తన పేరును నమోదు చేసుకున్నందుకు నోటీస్ పంపింది.ఓట్ల చోరీపై కాంగ్రెస్‌ను తిడుతూ భారతీయ జనతా పార్టీ ఐటీ సెల్ చీఫ్ అమిత్ మాల్వియా పవన్ ఖేరాపై తీవ్రమైన ఆరోపణలు చేశారు. పవన్ ఖేరా రెండు నియోజకవర్గాల ఓటరు జాబితాలో తన పేరును నమోదు చేసుకున్నాడని ఆయన ఆరోపించారు. ఈ రెండు గుర్తింపు కార్డు నంబర్లను బయటపెట్టారు. ఒకటి జంగ్‌పురా అసెంబ్లీ నియోజకవర్గంలో.. మరొకటి న్యూఢిల్లీ అసెంబ్లీ నియోజకవర్గంలో ఉన్నది. ఈ రెండు నియోజకవర్గాలు తూర్పు ఢిల్లీ, న్యూఢిల్లీ లోక్‌సభ నియోజకవర్గాల పరిధిలోకి వస్తాయి.

# నేను చనిపోయినా సరే, దీక్ష విరమించను'

**- మరాఠా రిజర్వేషన్ ఉద్యమనేత మనోజ్ పాటిల్**



**మహారాష్ట్ర:** మరాఠాలకు రిజర్వేషన్లు కల్పించాలంటూ నిరాహార దీక్ష చేపట్టిన మనోజ్ జరంగే పాటిల్ మంగళవారం కీలక వ్యాఖ్యలు చేశారు. తను చనిపోయినా సరే నిరాహార దీక్ష చేస్తున్న ఆజాద్ మైదానాన్ని వదిలి వెళ్లేది లేదని తేల్చిచెప్పారు. ముంబయి పోలీసులు నిరాహార దీక్ష కొనసాగించడానికి అనుమతి నిరాకరించిన నేపథ్యంలో మనోజ్ ఈ కీలక వ్యాఖ్యలు చేశారు.ఇకపై నిరసనకారులు ముంబయిలోకి ప్రవేశించకుండా చర్యలు తీసుకోవాలని మహారాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేయడంపై మనోజ్ మండిపడ్డారు. 'మరాఠా రిజర్వేషన్లకు మద్దతుగా ఎగిసిపడతున్న ప్రజా నిరసనలను మీరు తట్టుకోలేరు' అంటూ మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్?కు గట్టి హెచ్చరిక చేశారు."నేను ముఖ్యమంత్రికి ఓ విన్నపం చేస్తున్నా. మీరు ప్రజా నిరసనలను తట్టుకోలేరు. నేను చనిపోయినా సరే, ఈ స్వేచ్ఛా మైదానం నుంచి లేవను. ఒక వేళ నేను చనిపోతే, మీరు మౌనంగా ఉండండి. ఒక వేళ మీరు పోలీసులను ఉపయోగించి, నిరసనకారులను తరిమికొట్టాలనుకుంటే, దానికి మీ ప్రభుత్వం భారీ మూల్యం చెల్లించకోకతప్పదు."- మనోజ్? జరంగే పాటిల, మరాఠా రిజర్వేషన్ ఉద్యమకారుడుస్తంభించి న జన జీవనంమరాఠాలకు రిజర్వేషన్లు కోరుతూ మనోజ్? జరంగే పాటిల్ చేపట్టిన నిరాహార దీక్ష వల్ల ముంబయి జనజీవనం స్తంభించింది. ముఖ్యంగా ఆజాద్ మైదాన్ వెలుపలు నిరసనకారుల వాహనాలు ఉండడంతో ట్రాఫిక్ జామ్ అయిపోయి, సామాన్య ప్రజానీకానికి తీవ్రమైన ఇబ్బంది ఏర్పడింది. ఈ నేపథ్యంలో బొంబాయి హై కోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. మనోజ్ పాటిల్ నిర్దేశిత నిబంధనలు, షరతులు ఉల్లంఘింటారని, అందువల్ల దీక్షకు ఇచ్చిన అనుమతులను రద్దు చేస్తున్నట్లు ప్రకటించింది. లేకుంటే కోర్టు ధిక్కరణ కింద కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేసింది. దీనితో ముంబయి పోలీసులు ఆజాద్? మైదాన్? ప్రాంగణాన్ని ఖాళీ చేయాలని నిరసనకారులను కోరారు. ఈ నేపథ్యంలో మనోజ్ కుమార్? కీలక వ్యాఖ్యలు చేశారు.న్యాయం జరుగుతుందని నమ్ముతున్నా! "మేము న్యాయదేవతను నమ్ముతాం. న్యాయం జరుగుతుందని నాకు 100 శాతం నమ్మకం ఉంది. ప్రస్తుతం ముంబయిలో ఎక్కడా ట్రాఫిక్? లేదు. మావాళ్లు తమ వాహనాలను రోడ్డుపై నుంచి తొలగించి, షెడ్లలో పార్క్? చేశారు. ఆజాద్ మైదాన్? నుంచి మమ్మల్ని తరిమికొట్టాలనుకుంటే, అది ప్రభుత్వానికే నష్టం. గత రెండేళ్లుగా మేము శాంతియుతంగా నిరసన తెలియజేస్తున్నాం. మేము ప్రజాస్వామ్య పద్ధతిలో, చట్టం పరిధిలోనే నిరసనలు కొనసాగిస్తున్నాం. కోర్టు కూడా మాకు న్యాయం చేస్తుందని మేము ఆశిస్తున్నాం."- మనోజ్ జరంగే పాటిల్, మరాఠా రిజర్వేషన్? ఉద్యమకారుడుడిమాండ్లు నెరవేరే వరకు ముంబయి నుంచి వెళ్లేదే లేదు!మరాఠాలకు రిజర్వేషన్లు కల్పించాలనే తమ డిమాండ్ నెరవేరే వరకు నిరసనకారులు ముంబయి విడిచి వెళ్లరని మనోజ్ పాటిల్? స్పష్టం చేశారు. "హైదరాబాద్ గెజిట్? అమలు చేయకపోతే మేము ముంబయిని వదిలి వెళ్లం. మేము శాంతియుతంగా నిరాహార దీక్ష చేస్తున్నాం. కోర్టు ఆదేశాలు వచ్చిన వెంటనే, కేవలం నాలుగైదు గంటల్లోనే మావాళ్లు రోడ్లపై ఉన్న వాహనాలను, కారు షెడ్లలోకి, మైదానాల్లోకి మళ్లించారు. న్యాయదేవత బలం మావైపు ఉంది" అని ఆయన అన్నారు.

# ఢిల్లీ అల్లర్ల కేసు ఉమర్ ఖలీద్ సహా ఏడుగురు నిందితులకు బెయిల్ నిరాకరణ





**ఢిల్లీ :** దేశ రాజధాని ఢిల్లీ లో 2020లో చోటుచేసుకున్న అల్లర్ల కేసు లో నిందితులుగా ఉన్న షర్జీల్ ఇమామ్ , ఉమర్ ఖలీద్ సహా ఏడుగురు నిందితులకు బెయిల్ మంజూరు చేసేందుకు ఢిల్లీ హైకోర్టు నిరాకరించింది. ఈ కేసులో ఇమామ్, ఉమర్ ఖలీద్ బెయిల్ పిటిషన్లు 2022 నుంచి పెండింగ్‌లో ఉండగా.. తాజాగా విచారణ జరిపిన ధర్మాసనం బెయిల్ పిటిషన్లను తోసిపుచ్చింది.నిందితులు ఉద్దేశపూర్వకంగానే కుట్రచేసి అల్లర్లకు పాల్పడ్డారని, దేశవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడిన వారు నిర్దోషులుగా తేలేవరకు జైల్లో ఉండటమే సరైనదని సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వాదించారు. 2020 ఫిబ్రవరిలో ఈశాన్య ఢిల్లీలో సీఏఏ వ్యతిరేక నిరసనలు హింసాత్మకంగా మారిన ఘటన దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. ఆ ఘటనలో దాదాపు 53 మంది దుర్మరణం పాలయ్యారు. మొత్తం 700 మందికిపైగా గాయపడ్డారు.ఇంటెలిజెన్స్ బ్యూరో అధికారి అంకిత్ శర్మను కూడా అత్యంత కిరాతకంగా హత్య చేశారు. అతడి హత్య కేసులో ఆమ్ ఆద్మీ పార్టీ నేత తాహిర్ హుస్సేన్‌ను పోలీసులు అరెస్టు చేశారు. అల్లర్లకు సంబంధించి 15 మందిని నిందితులుగా పేర్కొంటూ చట్ట వ్యతిరేక కార్యకలాపాల చట్టం కింద ఛార్జిషీట్

# చైనా పర్యటన బుల్లెట్ ప్రూఫ్ రైల్లో బయలుదేరిన ఉత్తరకొరియా అధ్యక్షుడు



**చైనా :** సంచలనాలకు కేరాఫ్‌గా నిలిచే ఉత్తరకొరియా అధ్యక్షుడు కిమ్ జాంగ్ ఉన్ తాజాగా బుల్లెట్ ప్రూఫ్ రైల్లో చైనా పర్యటనకు వెళ్లారు. తన ప్రత్యేకమైన ప్రేవేటు రైల్లో ఆయన సోమవారం సాయంత్రం చైనాకు బయలుదేరారు. రెండో ప్రపంచయుద్ధం ముగిసి 80 సంవత్సరాలు అయిన నేపథ్యంలో చైనాలో జరుగుతున్న మిలిటరీ పరేడ్‌లో పాల్గొనేందుకు వెళ్లిన ఆయన నేటి సాయంత్రం అక్కడకు చేరుకుంటారు.గతేడాది రష్యాలో పర్యటించిన కిమ్ తాజాగా చైనా పర్యటన చేపట్టారు. కిమ్ వెంట ఉత్తర కొరియా విదేశాంగ మంత్రి, ఇతర సీనియర్ అధికారులు కూడా ఉన్నారు. ఇక 2019లో చివరిసారిగా కిమ్, జీ సమావేశమయ్యారు. తాజా పర్యటనలో ఆయన రష్యా అధ్యక్షుడు పుతిన్, చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌తో కలిసి పరేడ్‌ను వీక్షించనున్నారు. శక్తిమంతమైన ఇద్దరు దేశాధినేతలతో కిమ్ వేదిక పంచుకోవడం ఉత్తర కొరియా ప్రాధాన్యత పెరగడానికి సంకేతమని విశ్లేషకులు వ్యాఖ్యానిస్తున్నారు. ఇక కిమ్ కుటుంబం కూడా ఇదే రైలును వినియోగించింది. ఉత్తర కొరియాను ఏలిన కిమ్ తండ్రి కూడా ఇదే రైల్లో ప్రయాణించేవారు. భద్రతతో పాటు జర్నీని ఎంజాయ్ చేసేందుకు ఈ రైలును కిమ్ ఇష్టపడతారని సమాచారం. గతంలో రష్యా పర్యటనకు కూడా ఇదే రైల్లో కిమ్ వెళ్లారు.ఉత్తరకొరియాకు చైనా ఎప్పటి నుంచో అండగా ఉంటున్న విషయం తెలిసిందే. అమెరికా, ఇతర పాశ్చాత్య దేశాల ఆంక్షలతో ఇక్కట్ల పాలైన ఉత్తరకొరియాకు ఒకే ఒక దిక్కుగా చైనా నిలుస్తోంది. ఇటీవల కాలంలో కిమ్ రష్యాకు కూడా దగ్గరయ్యారు. ఉక్రెయిన్ యుద్ధంలో రష్యాకు ఆయుధాలు, సైనికులను ఉత్తర కొరియా సమకూరుస్తోందని అమెరికా ఆరోప ించింది.రష్యా, చైనా, ఉత్తర కొరియా మధ్య బంధం మరింతగా బలోపేతం అవుతోందనేందుకు కిమ్ చైనా పర్యటన ప్రధాన సంకేతమని విశ్లేషకులు కామెంట్ చేస్తున్నారు. దౌత్య సంబంధాల్లో కిమ్ ప్రాముఖ్యత తాజా పర్యటనతో మరింత పెరిగిందని వ్యాఖ్యానిస్తున్నారు.ఇక 2019లో చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ ఉత్తరకొరియాలో పర్యటించారు. కొరియా ద్వీకల్పంలో అణ్వాయుధాలు ఉండకూడదని ఆ సందర్భంగా పిలుపునిచ్చారు. అంతకుమునుపు పది నెలల కాలంలో కిమ్ ఏకంగా నాలుగు సార్లు చైనాలో పర్యటించారు. అమెరికా, ఇతర పాశ్చాత్య దేశాలతో పెంపొందించుకునేందుకు చైనా సహకరించాలని కోరారు.

# 17 ఏళ్ల కుర్రాడితో పిల్లల తల్లి పరార్ ఆపై 600 కి.మీ. ప్రయాణం



**కేరళ :** ఓ వివాహిత 17 ఏళ్ల కుర్రాడిపై మనసు పారేసుకుంది. ఇంకేముంది.. తన భర్తను వదిలేసి పిల్లలతో కలిసి ఆ కుర్రాడితో పరారైంది సదరు మహిళ. ఈ ఘటన కేరళలోని అలప్పుజాలో చోటు చేసుకుంది.కేరళలోని అలప్పుజాకు చెందిన 27 ఏండ్ల మహిళకు కొన్నేండ్ల క్రితం పెళ్లైంది. ఈమెకు భర్త, ఇద్దరు పిల్లలు ఉన్నారు. అయితే కొద్ది కాలం క్రితం ఆమెకు 17 ఏండ్ల బాలుడితో పరిచయం ఏర్పడింది. ఈ క్రమంలో ఆ బాలుడిపై ఆమె మనసు పారేసుకుంది. దీంతో ఆ బాలుడికి మాయమాటలు చెప్పి రెండు వారాల క్రితం అలప్పుజా నుంచి 600 కిలోమీటర్లు ప్రయాణించి కర్ణాటకలోని కొల్లూరుకు చేరుకుంది.ఇక బాలుడు కనిపించడం లేదని అతని తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. వివాహిత మొబైల్ వినియోగించకపోవడంతో.. ఆమె ఎక్కడుందనే విషయాన్ని పోలీసులు కనుగోలేకపోయారు. అయితే పరారైన 12 రోజుల తర్వాత తాము బెంగళూరులో ఉన్నామని బంధువులకు మహిళ సందేశం పంపింది. దీంతో పోలీసులు ఆమె ఆచూకీని తెలుసుకున్నారు. ఆమెను అదుపులోకి తీసుకుని పోలీసులు విచారించగా, తనకు భర్త ఇష్టం లేదని తేల్చిచెప్పింది. ఈ యువకుడితోనే ఉంటానని, పిల్లలు కూడా తన వద్దే ఉంటారని పోలీసులకు తెలిపింది. అయితే ఆ అబ్బాయిని బలవంతంగా తన వెంట తీసుకొచ్చినట్లు పోలీసుల విచారణలో తేలింది. మొత్తానికి వీరిద్దరిని సోమవారం అలప్పుజాకు తీసుకొచ్చారు. మహిళపై పోక్సో కేసు నమోదు చేసి జ్యుడిషియల్ రిమాండ్‌కు తరలించారు. బాలుడిని అతని తల్లిదండ్రులకు అప్పగించారు. అలప్పుజా నుంచి బెంగళూరుకు వచ్చిన తర్వాత బాలుడిని లైంగికంగా ప్రేరేపించిందా..? లేదా..? అన్నది తేలాల్సి ఉందన్నారు పోలీసులు.

# అలాంటి విదేశీ పౌరులకు భారత్‌లోకి ప్రవేశం లేదు




దేశ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడి దోషులుగా తేలిన వారిని భారత్?లోకి ప్రవేశించకుండా అడ్డుకుంటామని కేంద్రం వెల్లడించింది. దీంతో పాటు గూఢచర్యం, అత్యాచారం, హత్య, ఉగ్రవాద చట్టాలు, పిల్లల అక్రమ రవాణా, నిషేధిత సంస్థల్లో సభ్యులుగా ఉన్నవారిని దేశంలోకి రానివ్వమని స్పష్టం చేసింది. ఈ మేరకు కేంద్ర హోం శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. తాజాగా ప్రవేశపెట్టిన ఇమ్మిగ్రేషన్? అండ్ ఫారెనర్స్ యాక్ట్? 2025 కింద ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది. దీని ప్రకారం ప్రతి రాష్ట్ర, కేంద్ర పాలిత ప్రాంత ప్రభుత్వాలు ఇందుకోసం చర్యలు తీసుకోవాలని సూచించింది. వీరిని దేశం నుంచి బహిష్కరించే వరకూ భారత్?లో తిరగకుండా ప్రత్యేక తనిఖీ కేంద్రాలు, నిర్బంధ క్యాంపులు ఏర్పాటు చేయాలని చెప్పింది. ఓవర్సీస్ సిటిజన్ ఆఫ్ ఇండియా కార్డ్ హోల్డర్ కోసం రిజిస్ట్రేషన్‌తో సహా ఏదైనా వీసా కోసం దరఖాస్తు చేసుకునే ప్రతి విదేశీ పౌరుడు తన బయోమెట్రిక్ సమాచారాన్ని తీసుకునేందుకు అనుమతి ఇవ్వాలని కేంద్రం పేర్కొంది. ఒకవేళ ఎవరైనా అక్రమ చొరబాటుదారుడు భారత్?లో పట్టుపడితే దేశంలో తిరగకుండా నిర్బంధ క్యాంపుల్లో పెట్టి స్వస్థలానికి తరలిస్తామని తెలిపింది. ముఖ్యంగా అక్రమ చొరబాటుదారులు దేశంలోకి ప్రవేశించకుండా సరిహద్దు గస్తీ దళాలు, కోస్ట్ గార్డ్? చర్యలు తీసుకోవాలని చెప్పింది. వారి వద్ద నుంచి వ్యక్తిగత వివరాలు తెలుసుకుని కేంద్రం రూపొందించిన పోర్టల్?లో నమోదు చేయాలని సూచించింది."దేశ వ్యతిరేక కార్యకలాపాలు, గూఢచర్యం, అత్యాచారం, హత్య, మానవ అక్రమ రవాణా, ఉగ్రవాద కార్యకలాపాలు, మనీ లాండరింగ్, హవాలా, మాదక ద్రవ్యాలు, సైబర్ క్రైమ్ కేసుల్లో విదేశీ పౌరులు దోషులుగా తేలితే భారత్?లోకి ప్రవేశించేందుకు అనుమతి ఉండదు. ఇంకా భారత్?లో ఉద్యోగం చేసేందుకు చెల్లుబాటు అయ్యే వీసా ఉన్న విదేశీ పౌరులు, అధికారుల అనుమతి లేకుండా విద్యుత్, నీటి, పెట్రోలియం రంగాల్లోని ప్రైవేట్? సంస్థలు పనిలో పెట్టుకోకూడదు."కేంద్ర హోం శాఖపర్వతారోహణ యాత్రల పైనా కేంద్రం ఆంక్షలు ఒక విదేశీ పౌరుడు ఏదైనా ఫీచర్ ఫిల్మ్, డాక్యుమెంటరీ ఫిల్మ్, రియాలిటీ టెలివిజన్, వెబ్ షోలు లేదా సిరీస్, టీవీ సీరియల్స్ లేదా షోలు లేదా ఇతర మాధ్యమాల్లోనైనా నిర్మిస్తుంటే కేంద్ర ప్రభుత్వ అనుమతి తీసుకోవాలని ఉత్తర్వులో పేర్కొంది. దీంతో పాటు విదేశీయులు చేసే పర్వతారోహణ యాత్రలపైనా కేంద్రం ఆంక్షలు విధించింది. ముందస్తు అనుమతి లేకుండా విదేశీ పౌరుడు లేదా విదేశీ గ్రూపు దేశంలోని ఏ పర్వత శిఖరాన్ని ఎక్కడానికి ప్రయత్నించకూడదని తేల్చి చెప్పింది. అంతేకాకుండా లేదా ఉండేందుకు అనుమతి పొందాల్సి ఉంటుందని చెప్పింది. ముఖ్యంగా ఆఫ్ఘనిస్థాన్, చైనా, పాకిస్థాన్?లో జన్మించిన ఎవరైనా నిషేధిత ప్రాంతాలను సందర్శించేందుకు అనుమతి లేదని పేర్కొంది. అరుణాచల్ ప్రదేశ్, మణిపుర్, మిజోరాం, నాగాలాండ్, సిక్కిం, జమ్మూ కశ్మీర్‌లోని కొన్ని ప్రాంతాలు, ఉత్తరాఖండ్, లద్దాఖ్, హిమాచల్ ప్రదేశ్, రాజస్థాన్ సహా కొన్ని రాష్ట్రాలు నిషేధిత ప్రాంతాల జాబితాలో ఉన్నాయి. విదేశాలకు చెందిన నావికులు, విమాన సిబ్బంది భారత్?లోకి ప్రవేశించేందుకు ల్యాండింగ్ పర్మిట్?, షోర్? లీవ్ పాస్, భారత వీసా ఉండాలని సూచించింది.

# షాంఘై సదస్సులో దౌత్య విజయం !

షాంఘై సదస్సు ఎలా ఉన్నా దాని ఫలితాలు మాత్రం ఇండియా కోరుకున్నట్లుగానే కనిపిస్తున్నాయి. ప్రధానంగా పాక్ ప్రధాని షహబాజ్ షరీఫ్‌కు కొంత అవమానకర పరిస్తితి తలెత్తింది. అలాగే ట్రంప్‌కు చురకు అంటించేలా మోడీ, జిన్‌పింగ్,పుతిన్‌లతో స్వేచ్ఛగా కలియతిరుగుతూ కనిపించారు. ఓ రకంగా భారత్, చైనాల మధ్య పెద్దగా సంబంధాలు లేవు. ఈ క్రమంలో తాజా సదస్సు ఓరకంగా ట్రంప్‌కు చెక్ పెట్టేలా ఉందనే భావించాలి. సుంకాలతో రెచ్చిపోతున్న ట్రంప్‌కు ఇది మింగుడు పడని వ్యవహారంగా చూడాలి. అలాగే ట్రంప్ వ్యతిరేక వర్గం కూడా ఈ సదస్సు ద్వారా అమెరికాకు తీవ్రనష్టం కలిగించే వ్యవహారంగా భావిస్తోంది. ఇదే అదనుగా కొందరు అప్పుడే విమర్శలు మొదలు పెట్టారు. ట్రంప్ భారీ సుంకాల మోతల దశలో చైనా వేదికగా సాగిన షాంఘై భేటీ ప్రాధాన్యతను సంతరించుకుంది. ఇకపోతే పాకిస్థాన్ ప్రధాని షహబాజ్ సమక్షంలోనే షాంఘై సదస్సు వేదికపై భారతదేశానికి అత్యంత కీలకమైన దౌత్య విజయం దక్కింది. భారత్‌లోని కశ్మీర్‌లో జరిగిన పహల్గామ్ ఉగ్రదాడిని ఖండిస్తూ షాంఘై సహకార శిఖరాగ్ర సదస్సు సంయుక్త తీర్మానంలో స్పందన వెలువడింది. ఇతర అంతర్జాతీయ విషయాలతో పాటు ఈ ఉగ్రదాడిని ప్రస్తావించిన షాంఘై సదస్సు విషయంలో భారతదేశానికి పూర్తి సంఘీభావం, సంపూర్ణ సహకారం ఉంటుందని ప్రకటించింది. రెండు నెలల క్రితం క్వింగ్డావో షాంఘైసదస్సులో తమ పట్టు నెగ్గకపోవడంతో వాకౌట్‌కు దిగిన భారత్ ఇప్పుడు తన పంతం నెగ్గించుకుంది. ఎప్రిల్ 22వ తేదీన పహల్గామ్ ఉగ్రదాడిని సభ్యదేశాలన్ని



ఖండిస్తున్నాయని తీర్మానంలో తెలిపారు. బాధిత కుటుంబాలకు ప్రగాఢ సంతాపం సానుభూతి వ్యక్తం చేశారు. ఇటువంటి ఉగ్రదాడులకు ప్రేరకులు పాత్రధారులు సూత్రధారులు ఎవరైనా సరైన శిక్షలకు విచారణకు అర్హులు, వారికి తగు శిక్ష పడాల్సిందే అని తెలిపారు. ఉగ్రవాదం వేర్పాటువాదం, తీవ్రవాదం పట్ల ఎటువంటి ఉపేక్ష తగదు. ఏ దేశం కూడా ఉగ్రవాద స్థావరాలకు వేదికలు కారాదు. ఈ క్రమంలో ఎక్కడైనా ప్రయత్నాలు జరిగితే అటువంటి చర్యలను ఆయా దేశాల ప్రభుత్వాలు మొగ్గలోనే తుడిచిపెట్టాల్సి ఉంటుందని ప్రకటించారు. ఉగ్రవాదానికి ఊతం ఇస్తోన్న దేశాలను కూడా ఉగ్రవాద దేశాలుగా ప్రకటించాల్సి ఉందనే భారత్ వాదనకు షాంఘై సదస్సు మద్దతు పలికింది. ఉగ్రవాదం ఏ రూపంలో ఏ కోణంలో ఉన్నా అది గర్హనీయం అవుతుంది. ఉగ్రవాద నిర్మూలనలో ద్వంద్వ ప్రమాణాలు, సాకులు వెతకడం కుదరదు. కేవలం ఈ జటిల సమస్య పరిష్కారమే లక్షంగా అంతర్జాతీయ సమాజం కలిసికట్టుగా సాగాల్సి ఉందని ఈ సదస్సు ద్వారా పిలుపు నిచ్చారు. ఇది ఓ రకంగా పాక్‌కు చెంపదెబ్బగా భావించాలి. అలాగే పాక్‌ను సమర్థించిన చైనాకు కూడా ఓ హెచ్చరికగా చూడాలి. మొత్తంగా ఈ రెండు విషయాల్లో భారత్ ఓ రకంగా దౌత్య విజయం సాధించిందనే చెప్పాలి. ఎందుకంటే అంతకు ముందు రెండు నెలల క్రితం చైనాలోని క్వింగ్డావోలో జరిగిన షాంఘై సదస్సులో ఇటువంటి ప్రకటన లేకపోవడంపై రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ వాకౌట్ జరిపారు. ఇప్పుడు షాంఘై సదస్సు ద్వారానే భారత్ వాదనకు బలం చేకూరింది. షాంఘై వేదిక పై ప్రసంగించిన ప్రధాని మోడీ ఉగ్రవాదం అణచివేతలో శషభిషలు వద్దు, దాటివేతలు, ద్వంద్వ ప్రమాణాలు పనికి రావని తేల్చిచెప్పారు. పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ పేలవ హాజరీ, చైనా అధినేత జిన్‌పింగ్, రష్యా అధినేత పుతిన్ ఇతర దేశాల అధినేతలతో జరిగిన వార్షిక సదస్సులో ప్రధాని మాట్లాడుతూ ఉగ్రవాదంపై పోరు, కలిసికట్టు- పోరు మానవీయ కోణంలో జరిపే విధ్యుక్త ధర్మంగా గుర్తు చేశారు. పాకిస్థాన్‌కు, ఉగ్రవాదానికి మద్దతు ఇస్తోన్న ఇతరులకు ప్రధాని మోడీ ఈ వేదిక నుంచి నిర్థిష్ట హెచ్చరికలు చేశారని గుర్తించాలి. ఇకపోతే ఉగ్రవాదాన్ని భారత్ తిప్పికొడుతుంది. ఈ క్రమంలోనే భారత్ మే 10వ తేదీన ఆపరేషన్ సిందూర్‌ను నిర్వహించింది. ఇతర దేశంలోని ఉగ్ర స్థావరాలను ధ్వంసం చేసిందని గుర్తు చేశారు. ఇక్కడ మిత్రదేశాల కలయికతో సాగే ఎస్‌సిఒ అంటే సెక్యూరిటీ, కనెక్టివిటి ఆపర్చ్యునిటి అని భద్రతా అనుసంధాన సమాన అవకాశాల వేదిక ఇది కావాలని పిలుపు ఇచ్చారు. ఎస్‌సిఒ మరింత కీలక శక్తి కావల్సి ఉంది. ఇక్కడ నుంచి ప్రాంతీయ సహకారానికి, ప్రపంచ శాంతి సుస్థిరత భద్రతలకు సరైన పిలుపు వెలువడాల్సి ఉందన్నారు. ఎస్‌సిఒ నుంచి నాగరికతల పరిరక్షణ వేదిక కూడా ఏర్పాటు కావల్సి ఉందని పిలుపు నిచ్చారు. ఇకపోతే చైనాలోనే జరిగిన ఈ వేదిక ద్వారా ప్రధాని మోడీ చైనా ప్రతిపాదిత బెల్ట్ రోడ్ ఇన్షియేటివ్ పట్ల నిరసన వ్యక్తం చేశారు. ఇతర దేశాల సార్వభౌమాధికారం, సమగ్రత, ప్రాదేశికతకు సవాలు విసిరే నిర్మాణాల పరస్పరం విశ్వాసం కోల్పోయే స్థితిక తీసుకువస్తాయని హెచ్చరించారు. ఈ దశలో ఆయన పాక్, చైనాలను కలిపి విమర్శించారు. ప్రధాని మోడీ తమ ప్రసంగంలో భారతదేశ ప్రగతి ప్రస్థానం వివరించారు. రిఫార్మ్ పర్‌ఫాం, ట్రాన్స్‌ఫామ్ ఆర్‌పిటితో కదులుతున్నామని, దీనిని ఈ వేదిక ద్వారా ప్రపంచానికి తెలియచేస్తానని వివరించారు. మొత్తంగా ప్రత్యక్షంగా పాకిస్థాన్‌కు, పరోక్షంగా ట్రంప్‌కు షాంఘై సదస్సు ద్వారా భారత్ గట్టి సమాధానం ఇచ్చినట్లుగా భావిస్తున్నారు. ఇది మన దౌత్య విజయంగా కూడా చూడాలి. అలాగే మన వ్యవహారాలు ఎలా ఉన్నా కలసి నాడవాలని చైనాకు కూడా సూచించారు. రష్యాతో తమ బంధం విడదీయరానిదని తేల్చి చెప్పారు. ట్రంప్ విధిస్తున్న సుంకాలను కలసికట్టుగా ఎదుర్కొనే అవకాశాలను పరోక్షంగా షాంఘై సదస్సు ప్రపంచానిక తెలిపింది.

# చొరబాట్ల పేరిట ప్రజాస్వామ్యానికి తూట్లు



కేంద్ర హెూం మంత్రి అమిత్ షా గౌహతీలో మాట్లాడుతూ, చొరబాటుదారులను రక్షించేవారు అసోంను పాలించలేరని విలక్షణమైన ప్రకటన చేశారు. రాహుల్ గాంధీ ఓట్ అధికార యాత్రను ఘుసోటియా (చొరబాటుదారుల) అధికార యాత్రగా పేరు మార్చాలంటూ ఎద్దేవా చేశారు. ఆ ప్రకటన పార్టీ వర్గాల నుంచి హర్షధ్వానాలు తెచ్చిపెట్టవచ్చు. కానీ అది ఆయన హిపోక్రసీ తప్ప మరేమీ కాదు. చొరబాటు అనే పదాన్ని అధికార రాజకీయాలకు ఒక సాధనంగా మార్చిన ఏకైక పార్టీ భారతీయ జనతా పార్టీయే. దశాబ్దాలుగా అక్రమ వలసల సమస్య అసోంను కుదిపివేస్తున్నది. ఆరేళ్లపాటు జరిగిన అసోం ఆందోళన 1995 అసోం ఒప్పందంతో ముగిసింది. ఇది రాష్ట్ర జనాభా సమతుల్యతను కాపాడేందుకు ఇచ్చిన ఓ గొప్ప హామీ పత్రం. దాని ప్రధాన నిబంధన సుస్పష్టంగా ఉంది. 1971 మార్చి 25 తర్వాత బంగ్లాదేశ్ నుంచి అసోంలోకి ప్రవేశించిన వారందరినీ, వారి మతంతో సంబంధం లేకుండా బహిష్కరించాలన్నదే ప్రధాన నిబంధన. అధికారంలో ఉన్న ఏ పారీకీ ఆ నిబంధనను నీరుగార్చే నైతిక హక్కు లేదు. అయినా, ఒప్పందాన్ని అక్షరాలా పూర్తి స్ఫూర్తితో అమలు చేస్తామని హామీతో అసోంలో అధికారంలోకి వచ్చిన బిజెపి పూర్తిగా అందుకు విరుద్ధంగా చేసింది. సుప్రీంకోర్టు పర్యవేక్షణలో నిర్వహించిన నేషనల్ రిజిస్టర్ ఆఫ్ సిటిజన్స్ (ఎన్‌ఆర్‌సి) కసరత్తు పౌరసత్వం ప్రశ్నకు చివరి జవాబుగా ప్రచారం జరిగింది. చాలా ఏళ్ల కసరత్తు తర్వాత తుది జాబితానుంచి దాదాపు 19 లక్షల మంది పేర్లు తొలగించబడ్డాయి. వీరిలో బంగ్లాదేశ్ నుంచి సరిహద్దు దాటి భారతదేశంలోకి వచ్చిన హిందువులే ఎక్కువ. బిజెపికి ఇది రాజకీయంగా అసౌకర్యంగా ఉంది. బిజెపి ఎల్లప్పుడూ ముస్లింలను చొరబాటుదారులుగా, హిందువులను శరణార్థులుగా చిత్రీకరించింది. కానీ ఎన్ఆర్‌సి వాస్తవికత ఈ అపోహను తుంగలోకి తొక్కింది. దీంతో దీనిని అంగీకరించే బదులు ఆ పార్టీ పౌరసత్వ చట్టాన్ని సవరించేందుకు తొందరపడి, అపఖ్యాతి పాలైన పౌరసత్వ సవరణ చట్టం (సిఎఎ)ను తీసుకువచ్చింది. పొరుగుదేశాల నుంచి వచ్చిన ముస్లిమేతరులకు పౌరసత్వం ఇవ్వడం ద్వారా, అసోం ఒప్పందం ప్రకారం బహిష్కరించాలని డిమాండ్ చేసిన చొరబాటుదారులను కచ్చితంగా చట్టబద్ధం చేసేందుకు బిజెపి ప్రయత్నించింది. ఆరేళ్ల పాటు రూ. 1600 కోట్లు ఖర్చు చేసిన తర్వాత సవరించిన ఎన్‌ఆర్‌సిని సవరించాలని బిజెపి పట్టుబట్టింది. ఒకపక్క అమిత్ షా చొరబాటుదారులను రక్షించడం కోసం కాంగ్రెస్‌పై విమర్శలు గుప్పిస్తుండగా, ఆయన పార్టీ ప్రభుత్వం, చట్టం ఆధారంగా కాకుండా, మతపరమైన గుర్తింపు ఆధారంగా ఎంపికచేసి రక్షించడంలో బిజీగా ఉంది. అసోం పోరాటానికి ద్రోహం జరిగింది. తమ భూమిని, సంస్కృతిని కాపాడుకునేందుకు డిమాండ్ చేస్తూ జరిగిన ఆందోళనలో వేలాది మంది అస్సామీ యువకులు ప్రాణాలను అర్పించారు. ఉద్యమానికి నాయకత్వం వహించిన ఆల్ అసోం స్టూడెంట్ యూనియన్ (ఆసు) ఈ ఒప్పందంపై చిత్తశుద్ధితో సంతకం చేసింది. ఈ రోజుకీ ఆసు 1971 తర్వాత వచ్చిన హిందువులు, ముస్లింలు అందరూ అసోం నుంచి తప్పనిసరిగా వెళ్లాలని దృఢంగా చెబుతోంది. కానీ, బిజెపి ఎన్నికల్లో ప్రయోజనం కోసం ఒప్పందాన్ని వాడుకుని, ఆ తర్వాత తన మతపరమైన ఎజెండాకు అనుగుణంగా దానిని పక్కనపెట్టింది. 2016 అసోం రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల మేనిఫెస్టోలో బిజెపి ఈ ఒప్పందాన్ని అక్షరాలా, పూర్తిగా స్ఫూర్తితో అమలు చేస్తామని వాగ్దానం చేసింది. కానీ, 9 సంవత్సరాల తర్వాత కూడా ఆ ఒప్పందం కాగితాలకే పరిమితమైంది. దానికి బదులుగా విస్తృత మోసం ఆవిష్కృతమైంది. భయాన్ని సృష్టించేందుకు ఓ కమ్యూనిటీని చొరబాటుదార్లుగా ముద్రవేయడం, అదే సమయంలో ఇతరులకు చట్టబద్ధతను కల్పించడం. ఇది పాలన కాదు రాజకీయపరమైన మోసం. అసోంలో ప్రస్తుతం నెలకొన్న కఠినమైన నిజం ఏమిటంటే, చొరబాటుదారులు అనే సాకు బెంగాలీ మాట్లాడే ముస్లింలను బయటి వ్యక్తులుగా చిత్రీకరించడానికి ఓ ఆయుధంగా మారింది. ముస్లింలే లక్ష్యంగా చేసుకుని ప్రచారం సాగిస్తూ, సామూహిక తొలగింపులు ఓటర్ల పేర్ల తొలగింపు ఘుస్పేటియాస్ అనే ముద్రవేసి ప్రచారం నిరంతరం సాగుతోంది. మరీ దారుణం ఏమిటం, ప్రభుత్వ భూముల్లో దశాబ్దాలుగా నివసిస్తున్న పేద కుటుంబాలను బుల్డోజర్ల ద్వారా వెళ్లగొట్టే కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టింది. వారికి పునరావాసం లేకుండా చేసింది. ర్యాలీలలో బిజెపి నాయకులు చొరబాటు దారులను కొట్టడం, దాడి చేయడంతోపాటు, గట్టి గుణపాఠం నేర్పిస్తామని బహిరంగంగా ప్రకటిస్తున్నారు. అధికార పక్షం అనుమతితోనే జనాల్ని రెచ్చగొట్టే పని సాగుతోంది. ఇంత చేస్తున్నా ఒక్క చొరబాటుదారుడిని కూడా దేశం నుంచి బహిష్కరించలేదు. భారత ప్రభుత్వం బంగ్లాదేశ్‌తో దౌత్యపరమైన ఒప్పందం కోసం కృషి చేయలేదు. బహిష్కరణలను అమలు చేసేందుకు ఓ యంత్రాగాన్ని ఏర్పాటు చేయలేదు. అందుకు కారణం చొరబాటుదారుడు శాశ్వత ఎన్నికల సమయంలో దిష్టబొమ్మలా చాలా ఉపయోగపడుతూ ఉండడమే. లక్షలాది మందికి ఆధార్, ఓటరు గుర్తింపు కార్డులు, రేషన్ కార్డులను జారీ చేసిన ప్రభుత్వం ఇప్పుడు ఆ పత్రాలను అదే ప్రభుత్వం పౌరసత్వం రుజువుగా అంగీకరించడానికి నిరాకరిస్తోంది. ఇది అనుమానాలకు తావు ఇస్తోంది. దీనికి ఎవరు బాధ్యత వహిస్తారు? విశ్వాసంతో ఆ పత్రాలు అంగీకరించిన సామాన్యుడా? వాటిని జారీ చేసిన అధికారులా? పేదలకు ఓటు హక్కు లేకుండా చేస్తూ బిజెపి తన నిజమైన లక్ష్యాన్ని బయటపెట్టింది. సరిహద్దుల భద్రతే కాదు, దానికి మద్దతు ఇవ్వని వర్గాల ఓటరు జాబితాపై కోతపెడుతున్నారు. ఎన్నికల కమిషన్ కూడా ఈ ఆటలో భాగస్వామిగా మారింది. పారదర్శకత లేకుండా పేర్లను కొట్టివేసింది. తటస్థంగా ఉండడానికి బదులు అధికార పార్టీకి పావుగామారి జనాభా గణన అమలు చేసేదిగా కన్పిస్తోంది. అసోం ప్రయోగం ఆ రాష్ట్రానికే పరిమితం కాదు. ఇది జాతీయ వ్యూహంలో భాగం, ఇక్కడ బిజెపి సిద్ధాంతం లేదా విధానంపై ప్రతిపక్ష పార్టీలతో పోరాడానికి ఇష్టపడదు. కానీ, ప్రజాస్వామ్య నియమాలను తారు మారు చేస్తుంది. ఇటీవలి చట్టాలు చూడండి ఏ కోర్టు కూడా వారిని దోషులుగా నిర్ధారించకపోయినా, ఒక నెల కన్నా ఎక్కువ రోజులు నిర్బంధంలో ఉన్న రాజకీయ నాయకులను అనర్హులుగా ప్రకటించడానికి అనుమతించే నిబంధన. ఇది సహజ న్యాయసూత్రాలను ఉల్లంఘించడమే. ఏ ప్రజాస్వామ్యంలోనైనా కేవలం దోషిగా నిరూపింపబడే వరకూ నిందితుడు నిర్దోషి అనే సూత్రం పవిత్రమైనది. నిర్బంధంలో ఉన్నవారిని దోషితో సమానంగా పరిగణించడం దారుణం. ప్రత్యర్థులపై ఎటువంటి కేసును నిరూపించకుండానే వారిని ఎన్నికల రంగం నుంచి వెళ్లగొట్టడానికి బిజెపి ఒక కొత్త ఆయుధాన్ని సృష్టించింది. సమాంతరంగా ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్, సిబిఐ, ఎన్ఐఎ వంటి కేంద్ర సంస్థలు ప్రతీకార చర్యలకు సాధనాలుగా దిగజారిపోయాయి. రాష్ట్రాలలో ప్రతిపక్ష నాయకులపై కేసులు నమోదు చేయడం, ఎన్నికల ముందు అరెస్ట్ చేయడం, నేరస్థులుగా పేర్కొనడం నిత్యకృత్యంగా మారాయి. కొన్ని కేసులు న్యాయస్థానం ముందు పరీక్షలకు నిలబడతాయి. కానీ అధికార పక్షం లక్ష్యం మాత్రం న్యాయకాదు. ప్రత్యర్థులను బెదిరించడం, అనర్హులను చేయడమే. ఒకప్పుడు ప్రతిష్టాత్మకంగా నిలిచిన ఎన్నికల కమిషన్ నేడు కేవలం ఓ నీడలా మారిపోయింది. అధికార పార్టీ అక్రమాలపై చర్య తీసుకోవడానికి ఇష్టపడకుండా కేవలం, ప్రతిపక్ష పార్టీలపై సాంకేతిక సాకులతో విరుచుకుపడడం సంస్థాగతంగా ఎంత దిగజారిపోయిందో సూచిస్తోంది. ఈ పరిణామాలను గమనిస్తే బిజెపి రాజకీయ ప్రాజెక్టు చర్చ ద్వారా, ప్రజాస్వామ్య ఏకాభిప్రాయం ద్వారా నిర్మింతం కాలేదని స్పష్టమవుతోంది. బిజెపి రాజకీయ ప్రాజెక్టు 1 ప్రతిపక్షాల ఓటర్లను తొలగించడం, 2 మతపరమైన చట్టం ద్వారా ఎంపిక చేసుకున్న చొరబాటు దారులను చట్టబద్ధం చేయడం, 3, వక్రీకరించిన చట్టపరమైన నిబంధనల ద్వారా ప్రతిపక్ష నాయకులను అనర్హులను చేయడం, 4 ప్రతిపక్షాలను వేధించడం, నోళ్లు నొక్కడం, ఏజెన్సీలను ఆయుధాలుగా మార్చుకోవడం, 5 తటస్థంగా నిలిచే సంస్థలను అణగదొక్కడం అన్న సూత్రాలనే అనుసరిస్తున్నట్లు కన్పిస్తోంది. ఫలితంగా అధికారపార్టీ జవాబుదారీతనం నుంచి తప్పించుకుంటోంది. ప్రతిపక్షం నిరంతరం ఆందోళనలు, ముట్టడితో రంగంలో నిలుస్తోంది. ఇది ఆరోగ్యకరమైన ప్రజాస్వామ్యం సహజ పరిణామం కాదు. నిరంకుశత్వాన్ని ఉద్దేశపూర్వకంగా రుద్దడమే. అమితి షా చొరబాటుదారులపై రంకెలు వేయవచ్చు. కానీ, అంతకంటే అతిపెద్ద చొరబాటు భారత ప్రజాస్వామ్య సంస్థలోకి నిరంకుశత్వం చొరబడడం. అందుకు అసోం నేడు ఒక ప్రయోగశాల. తర్వాత వరుసలో బీహార్, బెంగాల్, భారతదేశంలోని మిగిలిన ప్రాంతాలు ఉన్నాయి. ఒక ప్రభుత్వం ఇష్టారాజ్యంగా ఓటర్ల తొలగింపులు, ఎంపిక చేసిన చట్టాలు, ఏజెన్సీల ఆధారంగా బెదిరింపులను కొనసాగించిన నాడు ప్రజాస్వామ్యం పునాదులు బలహీనపడిపోతాయి. గుర్తింపును కాపాడుకోవడం విలువ అందరికంటే బాగా తెలిసిన అసోం ప్రజలు తమను తాము ఇలా ప్రశ్నించుకోవాలి. వారు పోరాడి, పొందాలనుకున్న రక్షణ ఇదేనా అని. ప్రస్తుతం అసోంలో ఇలాంటి పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. రేపు తమ రాష్ట్రాల్లోనూ ఇదే పరిస్థితి ఏర్పడ వచ్చునని భారతదేశంలోని మిగతా రాష్ట్రాలు గ్రహించాలి. భారత స్వాతంత్ర్య పోరాటం అత్యున్నత ఆశయాలతో సాగింది. అది మతం ఆధారంగా పౌరసత్వాన్ని నిర్వహించే, రాజకీయాల కోసం ఓటర్ల జాబితాల నుంచి అమాయకులను తొలగించే, పోటీ కారణంగా నాయకులను జైలులో పెట్టే దేశం కోసం కాదు. సహజ న్యాయం, న్యాయమైన పాలన అందించే, ప్రజాస్వామ్యం కోసం సాగిన మహాయజ్ఞం. బిజెపి తన కపటత్వం, నిరంకుశ వ్యూహాలతో ఆ దార్శికతకు ద్రోహం చేస్తోంది. నిజమైన ప్రమాదం సరిహద్దు వద్ద చొరబాటు దారుడు కాదు.

# కృత్రిమ మేధతో ఉపాధికి ఊతం

ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ ప్రస్తుతం విరివిగా వినిపిస్తున్న సాంకేతికత. రోజురోజుకు కొత్తపుంతలు తొక్కతున్నది ఈ రంగం. వ్యాపార, వాణిజ్య, సేవా రంగాల్లో ఈ కృత్రిమ మేధ చాలా ఉపయోగపడుతున్నది. కృత్రిమ మేధ అంటే యంత్రాలు, ముఖ్యంగా కంప్యూటర్ వ్యవస్థల ద్వారా మానవ మేధస్సులో జరిగే ప్రక్రియలను అనుకరించడం. డేటా సేకరణ, డేటా ఎంట్రీ, కస్టమర్ ఫోకస్డ్ బిజినెస్, ఇ- మెయిల్ ప్రతిస్పందనలు, సాఫ్ట్‌వేర్ టెస్టింగ్, ఇన్వాయిస్ జనరేషన్ వంటి యాంత్రికంగా పునరావృతం చేసే రొటీన్ పనులను ఆటోమేషన్ చేసి పనిలో విసుగుదలను తగ్గించి మనిషి మరింత సృజనాత్మకంగా చేసుకోవాల్సిన పనులకు సమయం కల్పిస్తుంది. అనేక మంది మార్కెట్ పరిశోధకులు ఎఐ సమాజంలో అనేక సానుకూల మార్పులను తీసుకువచ్చే సామర్థ్యాన్ని కలిగి ఉందని, వాటిలో మెరుగైన ఉత్పాదకత, మెరుగైన ఆరోగ్య సంరక్షణ, విద్యకు ప్రాప్యత పెరగడం వంటివి ఉన్నాయని అంటున్నారు. కానీ మనం ఇప్పుడే దానికి అనుగుణంగా మారాలి. రోబోలు, సెల్ఫ్




డ్రైవింగ్ కార్లు, స్మార్ట్ అసిస్టెంట్లు, హెల్త్ కేర్ మేనేజ్‌మెంట్, ఆటోమేటెడ్ ఫైనాన్షియల్ ఇన్వెస్ట్‌మెంట్, వర్చువల్ ట్రావెల్ బుకింగ్ ఏజెంట్, సోషల్ మీడియా మానిటరింగ్, మార్కెటింగ్ చాట్ బోట్స్ వంటి రూపాలలో కృత్రిమ మేధ ఇప్పటికే మన నిత్యజీవితంలోకి ప్రవేశించింది. అది సాంకేతిక అభివృద్ధిలో గుణాత్మకమైన, పరిమాణాత్మకమైన పెద్ద మార్పును సూచిస్తున్నది. మరికొందరు, ఎక్కువగా మానవీయంగా పునరావృతమయ్యే మానవ పని రకాల ఉద్యోగాలలో పనిచేసే వారు, ఎఐ, రోబోటిక్స్ ఒక విధ్వంసకశక్తి అని, ఉద్యోగాల భవిష్యత్తు విషయానికి వస్తే అది ఉద్యోగాలను తగ్గించడానికి మాత్రమే ఉపయోగపడుతుందని చెబుతారు. కానీ రోబోలు, ఎఐ టెక్నాలజీలు చాలా కొత్త వృత్తులను సృష్టించగలవు, సంక్లిష్ట సమస్యలను పరిష్కరించడంలో సహాయపడతాయి.

# చదరంగం క్రీడలో చిచ్చర పిడుగు శ్యామ్యూల్ స్టీఫెన్ నోబుల్ ను సన్మానించిన ఎమ్మెల్యే అమిలినేని

**ఆర్ ఎ సి ఈ అకాడమీలో శిక్షణ కోసం క్రీడాకారుడికి స్పాన్సర్ చేయనున్న ఎమ్మెల్యే అమిలినేని**





**అనంతపురం :** అనంతపురం జిల్లా కేంద్రానికి చెందిన శ్యామ్యూల్ స్టీఫెన్ నోబుల్ అనే చదరంగం క్రీడాకారుడు 2019 నుంచి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జరిగిన అండర్ 10, అండర్ 11, అండర్12, అండర్ 13 ఏజ్ గ్రూప్స్ లో స్టేట్ చాపియన్, హైదరాబాద్ లో ఇంటర్ నేషనల్ వి4 టోర్నమెంట్ లో చాంపియన్, నేషనల్ స్కూల్ 2025 జనవరిలో ఈస్ట్ గోదావరిలో జరిగిన పోటీల్లో మొదటి స్థానం సాధించాడు.. అబుదాబిలో 60 దేశాలు పాల్గొన్న బి క్యాటగిరి టోర్నమెంట్ లో చాంపియన్ గా నిలిచాడు..ఇండియా తరుపున అషియన్ కంట్రీస్ టోర్నమెంట్ లో పాల్గొనాల్సి ఉంది.తదుపరి జరిగే ఓపెన్ టోర్నమెంట్ల కోసం మెరుగైన శిక్షణ తీసుకోవడం కోసం హైదరాబాద్ లోని ఉత్తమ చెస్ అకాడమీ రామరాజు చెస్ అకాడమీ( ఆర్ ఎ సి ఈ )కి ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు 5లక్షల రూపాయలు ఎస్సార్ఫీ ట్రస్ట్ తరుపున స్పాన్సర్ చేశారు.అలాగే ఖర్చుల కోసం 50 వేల రూపాయలను అందించి ఎస్సార్ఫీ కార్యాలయంలో ఘనంగా చెస్ చిచ్చర పిడుగు శ్యామ్యూల్ స్టీఫెన్ నోబుల్ ను సన్మానించి ఉత్తమ ఆట తీరు కనపర్చి అంతర్జాతీయ పోటీల్లో చాంపియన్ గా నిలవాలని అకాంక్షించారు.ద

# ములగలంపాడు లో వైయస్ రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతి వేడుకలు



**ఏలూరు జిల్లా :**మాజీ ముఖ్యమంత్రి వర్యులు వైఎస్ రాజశేఖరరెడ్డి గారి 16 వ వర్ధంతి సందర్భంగా, లింగపాలెంలో ఏర్పాటు చేసిన మండల సమావేశంలో పాల్గొని, వైఎస్ఆర్ విగ్రహం దగ్గర నివాళు లు అర్పించిన, ములగలంపాడు గ్రామ సర్పంచ్ ఇనుగంటి రాజేష్ బాబు. మాజీ సర్పంచ్ బంటు రాఘవులు వైసిపి నాయకులు అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆశ్రమం వీధిలో ఉప ముఖ్యమంత్రి కొండ పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు





**ఏలూరు జిల్లా :**చింతలపూడి మండలం చింతలపూడి నగర పంచాయతీలో ఈ రోజున డిప్యూటీ సీఎం కొణిదల పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా చింతలపూడి లోని ఆశ్రమం వద్ద మరియు వ్యవసాయ మార్కెట్ యార్డ్ వద్ద కూటమి నాయకులు పుట్టినరోజు వేడుకలను కేక్ కట్ చేసి జరుపుకున్నారు ఈ సందర్భంగా జనసేన నాయకులు పవన్ కళ్యాణ్ గురించి పలువురు కూటమి నాయకులు మాట్లాడుతూ ఈ రాష్ట్రం చీకట్లో ఉన్న సమయంలో మినుగురు పురుగు లాగా చీకటి నుండి వెలుగులు తీసుకొచ్చి రాష్ట్రాన్ని మళ్లీ పాలలోకి తీసుకొచ్చిందని మోడీ చంద్రబాబు పవన్ కళ్యాణ్ కలయిక వల్ల కూటమి ప్రభుత్వం ఏర్పాటు జరిగిందని నాయకులు అన్నారు ఈ కార్యక్రమంలో చింతలపూడి కుటమి నాయకులు జనసేన తూము విజయ్ కుమార్ చింతలపూడి టౌన్ ప్రెసిడెంట్ తాటి అప్పారావు కొత్త పూడి. శేషగిరిరావు.సింగం ప్రసాద్ నాయకులు ప్రజలు కార్యకర్తలు అందరూ ఈ కార్యక్రమంలో భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# మారెమ్మ జాతరలో పాల్గొన్న ఎమ్మెల్యే అమిలినేనిమారెమ్మ, సేవాలాల్ మహారాజ్ లకు ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యేఅమిలినేని కి ఘన స్వాగతం





**అనంతపురం :**అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం మండలం పీటీఆర్ పల్లి ఎగువతాండా గ్రామస్థులు, టీడీపీ నాయకుడు వెంకటేష్ నాయక్ ఆహ్వానం మేరకు మారెమ్మ జాతరలో పాల్గొన్న ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు టీడీపీ నాయకులు. గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యే కు గ్రామస్థులు గజమాలతో ఘన స్వాగతం పలికారు.అనంతరం ఊరేగింపుగా మారెమ్మ అమ్మవారి ఆలయానికి చేరుకుని ప్రత్యేక పూజలు చేసి, పక్కనే ఉన్న సేవాలాల్ మహారాజ్ అలయంలో ప్రత్యేక పూజలు చేశారు.. అక్కడే స్థానికుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు..అనంతరం వెంకటేష్ నాయక్ ఇంటికి వెళ్లి విందులో పాల్గొన్నారు.

# అనారోగ్యంతో వైసీపీ నాయకుడు దోణస్వామి మృతి నివాళులర్పించిన తలారి రంగయ్య



**అనంతపురం :**కళ్యాణదుర్గం మండలం గూబనపల్లి గ్రామానికి చెందిన వైసీపీ నాయకుడు బి దోణస్వామి అనారోగ్యంతో మృతి చెందారని దోణస్వామి మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న కళ్యాణదుర్గం వైయస్సార్సీపి సమన్వయకర్త తలారి రంగయ్య గూబనపల్లి గ్రామానికి వెళ్లి దోణస్వామి పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు పార్టీ విలువైన నాయకున్ని కోల్పోయిందని తలారి రంగయ్య ఆవేదన వ్యక్తం చేశారుదోణస్వామి కుటుంబానికి వ్యక్తిగతంగా పార్టీ పరంగా అండగా ఉంటామని తెలిపారుఅంత్యక్రియలకు దగ్గరుండి ఏర్పాట్లు చేయాలని పార్టీ నాయకులకు కార్యకర్తలకు తలారి రంగయ్య సూచించారుఈ కార్యక్రమంలో ఎంపీపీలు జడ్పిటిసిలు మండల కన్వీనర్లు పార్టీ నాయకులు కార్యకర్తలు ఉన్నారు

# మహా నగరాలకే అందాలు ఆకాశహర్మ్యాలు

**(03 సెప్టెంబర్ "ప్రపంచ ఆకాశ హర్మ్యాల దినోత్సవం" సందర్భంగా)**

అత్యంత ఎత్తైన అనేక అంతస్తుల 'ఆకాశ హర్మ్యాలు' లేదా 'స్కైస్క్రాపర్స్' మహానగరాలకు ఎనలేని అందాలను అద్దుతున్నాయి. నేడు ప్రపంచ ప్రముఖ పట్టణాలన్నింటిలో అత్యద్భుతమైన బహుళ అంతస్తుల భవనాలు నిర్మించబడ్డాయి, నిర్మించబడుతూనే అన్నాయి. 1880ల్లోనే అమెరికాకు చెందిన చికాగో నగరంలో తొలిసారి బహుళ అంతస్తుల ఆకాశ హర్మ్యాల నిర్మాణం చేపట్టారు. నేడు ప్రపంచవ్యాప్తంగా ప్రముఖ మెట్రో నగరాల్లో వెలసిన బహుళ అంతస్తుల భవనాల్లో 40 లేదా అంత కన్న ఎక్కువ అంతస్తులు ఉన్న ఎత్తైన బహుళ అంతస్తుల భవనాలను ఆకాశ హర్మ్యాలు అని పిలుస్తున్నాం.

**ప్రపంచ ఆకాశ హర్మ్యాల దినోత్సవం-2025:**

అత్యద్భుతమైన నిర్మాణ విలువలు కలిగి బహుళ అంతస్తుల ఆకాశ హర్మ్యాల నిర్మాణంలో ఇమిడి ఉన్న సవాళ్లు, అద్భుత నిర్మాణ శైలి, ఇంజనీరింగ్ మహాద్భుతాలను చర్చించడానికి ప్రతి ఏట 03 సెప్టెంబర్ రోజున "ప్రపంచ ఆకాశ హర్మ్యాల దినోత్సవం (వరల్డ్ స్కైస్క్రాపర్స్ డే" పాటించడం జరుగుతోంది. ఇలాంటి 40 లేదా అంత కన్న ఎక్కువ అంతస్తులు కలిగిన ఆకాశహర్మ్యాలు రానున్న తీవ్రమైన గాలులు, భూకంపాలను కూడా తట్టుకునే పరిజ్ఞానాలతో ఆకాశహర్మ్యాల నిర్మాణం కొన సాగుతున్నది. ఆకాశహర్మ్యాల నిర్మాణంలో అపార కృషి చేసిన "లూయిస్ హెచ్. సుల్లివన్"ను "ఆకాశహర్మ్యాల పితామహుడు" గా పరిగణిస్తున్నారు. నేడు నిర్మింపబడుతున్న ఆకాశ హర్మ్యాలను ధనవంతుల అపార్ట్మెంట్స్ , వ్యాపార సంస్థలు, కార్యాలయాలు, హోటల్స్ లాంటి అవసరాలకు వాడుకోవడం జరుగుతోంది. బహుళ అంతస్తుల భవనాల్లో దాగిన ఇంజనీరింగ్ అద్భుతాలు, వీటిలో పైకి వెళ్లి చూడడమే ఒక మరుపురాని అనుభూతిగా మారింది.

**భారత్‌లో ఆకాశ హర్మ్యాల నిర్మాణాలు:**

ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన ఆకాశ హర్మ్యంగా "బుర్జ్ ఖలీఫా" నిలుస్తూ 828 మీటర్ల ఎత్తు, 163 అంతస్తులను కలిగి ఒక ప్రపంచ అత్యద్భుత కట్టడంగా నిలుస్తున్నది. రెండవ స్థానంలో కౌలాలంపూర్‌కు చెందిన "మెర్డెక్ 118" నిలుస్తూ 679 మీటర్ల ఎత్తుతో పాటు 118 అంతస్తుల నిర్మాణం జరిగింది. నేడు బారత మహానగరాల్లో ఆకాశ హర్మ్యాల సంస్కృతి క్రమంగా పెరుగుతోంది. అన్ని నగరాల కన్న ముంబాయి మహానగరంలో అధికంగా ఆకాశ హర్మ్యాలు ఉండగా, హైదరాబాదు, గుర్గావ్, థానే లాంటి మహానగరంలో కూడా ఈ కల్చర్ పెరుగుతోంది. భారత్‌లో అత్యంత ఎత్తైన ఆకాశ హర్మ్యం ముంబాయిలో 74 అంతస్తులతో 331 మీటర్ల ఎత్తైన బహుళ అంతస్తుల భవనం నిర్మాణం అయ్యింది. ఇండియాలోనే అత్యంత ఎత్తైన ఆకాశ హర్మ్యాల జాబితాలో 9వ స్థానంలో హైదరాబాద్ మెట్రో నగరంలో 244 మీటర్ల ఎత్తైన 59 అంతస్తుల బహుళ అంతస్తుల భవనం నిలిచింది.

**ఆకాశ హర్మ్యాల ప్రయోజనాలు, ప్రతికూలతలు:**

ఆకాశ హర్మ్యాల నిర్మాణంతో కొన్ని ప్రయోజనాలు, మరి కొన్ని నష్టాలు కూడా ఉండడం గమనించాలి. ఆకాశ హర్మ్యాలు చేకూర్చే ప్రయోజనాల్లో స్థల ఆదా, ఆధునిక సౌకర్యాల కల్పన, సుస్థిర నిర్మాణ శైలి, సామూహిక భావన పెరగడం లాంటివి వస్తాయి. వీటి వల్ల అధిక నిర్మాణ వ్యయం, మెయింటెనెన్స్ ఖర్చు పెరగడం, భద్రతాపరమైన ఇబ్బందులు, సంపన్నులకు మాత్రమే అందుబాటులో ఉండటం వంటి ప్రతికూలతలు ఉన్నాయి. ఆకాశ హర్మ్యాల నిర్మాణానికి ప్రత్యేక నిపుణులు అవసరం అవుతారు. సాంకేతిక సమస్యలను అధిగమించడానికి మట్టి నాణ్యత ప్రమాణాలు, గాలి వచ్చే అవకాశాలు, బరువును మోయగలిగే సామర్థ్యాలు లాంటి అంశాల్లో అధ్యయనం చేసిన అపార అనుభవం కలిగిన ఇంజినీర్లు, భవన నిర్మాణ కార్మికులు అవసరం అవుతారు. ఆకాశాన్ని ముద్దాడుతున్నట్లు కనిపించే ఆకాశ హర్మ్యాల నిర్మాణంలో భూకంపాలను తట్టుకోవడానికి, గాలి వీచినపుడు నిటారుగా నిలబడటానికి కావలసిన జాగ్రత్తలను తీసుకోవడం జరుగుతోంది.

రానున్న రోజుల్లో భవన నిర్మాణ సాంకేతిక పరిజ్ఞానం మరింత అందుబాటులోకి రావడంతో ఆకాశ హర్మ్యాల నిర్మాణం కొత్త పుంతలు తొక్కనుందనడంలో అతిశయోక్తి లేదు.

డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి

# ఈషా ఫౌండేషన్ వ్యవస్థాపకులు - ఆధ్యాత్మిక సద్గురు జగ్గీ వాసుదేవ్

**(03 సెప్టెంబర్ "సద్గురు జగ్గీ వాసుదేవ్ జన్మదినం" సందర్భంగా)**

భారతీయ మోక్షకామి, ప్రవచన కర్త, యోగి, ఆధ్యాత్మిక సద్గురు జగ్గీ వాసుదేవ్ చొరవతో లాభాపేక్ష లేని సంస్థ "ఈషా ఫౌండేషన్"ను స్థాపించి ఇండియా, అమెరికా, యూకె, లెబనాన్, సింగపూర్, ఉగాండా, ఆస్ట్రేలియా లాంటి పలు దేశాలకు విస్తరించి యోగాతో పాటు పలు సామాజిక అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. హిందూ సమాజానికి కాకుండా అన్ని మతస్థులకు అనుకూలంగా ప్రపంచ మానవాళికి జగ్గీ వాసుదేవ్ చేస్తున్న అమూల్య సేవలను గుర్తించిన భారత ప్రభుత్వం 2017లో పద్మ భూషన్ పురస్కారాన్ని పొందడం, ఐరాస సామాజిక, ఆర్థిక సంస్థకు సలహాదారుగా నియమించబడ్డారు.

**జగదీష్ వాసుదేవ్ బాల్యం :**

03 సెప్టెంబర్ 1957 రోజుల కర్నాటక రాష్ట్ర మైసూర్‌లో తెలుగు కుటుంబానికి చెందిన సుశీల-డా: వాసుదేవ్ దంపతులకు నాలుగవ, చివరి సంతానంగా జన్మించారు జగదీష్ వాసుదేవ్. తండ్రి రైల్వేశాఖలో నేత్ర వైద్యులుగా పనిచేయడం వల్ల పలు చోట్లకు బదిలీ కావడం జరిగేది. జగ్గీ అనే ముద్దు పేరుతో పిలువబడే జగదీష్ చిన్నపాటి నుంచే ప్రకృతిని ప్రేమిస్తూ, తరుచుగా అడవులను వెళ్లి ఆనందంగా గడిపే వారు. తన 11వ ఏట మల్లాడి హళ్ళి శ్రీ రాఘవేంద్ర స్వామి పరిచయం తో యోగాసనాలు నేర్చుకొని నిత్యం యోగసాధన చేస్తూ లోతైన అనుభవాలను గడించారు. పాఠశాల విద్య అనంతరం మైసూర్ యూనివర్సిటీలో బి.ఎ. ఇంగ్లీష్ పట్టా పొందారు. జగ్గీ వాసుదేవ్‌కు మోటార్లు సైకిల్‌పై షికారుకి వెళ్లడం ఇష్టంగా ఉండేది. కాలేజి చదువుల అనంతరం ఫౌల్ట్రీ, ఇటుక తయారీ, భవన నిర్మాణ రంగాల్లో లాభదాయక వ్యాపారం చేశారు.

**ఈషా యోగా సెంటర్ నిర్వహణ:**

తన 25న ఏట మధ్యాహ్నం మోటార్లు సైకిల్‌పై చాముండి కొండపైకి వెళ్ళి ఒక రాయిపై కూర్చొని నాలుగున్నర గంటల పాటు అపూర్వ ఆధ్యాత్మిక అనుభవం పొంది నేను, రాయి, చెట్టు, ప్రకృతి అంతా ఒక్కటే అంటూ ఒక్కటే అనే అనుభవానికి వచ్చారు. తన వ్యాపారాన్ని మిత్రులకు అప్పగించి ఆధ్యాత్మిక అనుభవ అంతరార్థాన్ని అవగతం చేసుకోవడానికి పలు చోట్ల తిరుగుతూ ధ్యానం, యోగాలను బోధించడానికి నిశ్చయించారు. 1983లో మైసూర్‌లో ఏడుగురితో ప్రారంభమా యోగా తరగతులు క్రమంగా పలు నగరాలకు, ప్రాంతాలకు, దేశాలకు విస్తరించడం విశేషం. 1989లో కోయంబత్తూర్‌లో యోగా శిబిరం ప్రారంభించి "ఈషా యోగ సెంటర్" ప్రారంభించి ప్రాణాయామం, యోగాసనాలు, ధ్యానం బోధించడం నిత్యకృత్యం చేసుకున్నారు. 1993లో తన శిష్యుల సహాయంతో ఒక ఆశ్రమాన్ని ఏర్పాటు చేయడానికి నిర్ణయించారు. 1994లో కోయంబత్తూర్‌కు 40 కిమీ దూరంలో వెళ్ళంగిరి పర్వత పాదాల చెంత 13 ఏకరాల భూమిని కొనుగోలు చేసి "ఈషా యోగా సెంటర్"ను ఏర్పాటు చేశారు.

**ఈషా ఫౌండేషన్ స్థాపన, విస్తరణ:**

'ఈషా' అనే సంస్కృతి పదానికి పాలకురాలు, యజమాని, ప్రభువు, రక్షించేది, నిరాకార దైవం, దివ్యత్వం లాంటి పలు అర్థాలు ఉన్నాయి. 1994లో ప్రారంభమైన ఈషా యోగా సెంటర్‌లో యోగా తరగతులు ప్రారంభం అయ్యాయి. 1999లో ధ్యాన లింగాన్ని ప్రతిష్టించడంతో ఆ ప్రాంగణాన్ని ప్రజల సందర్శనార్థం తెరువబడింది. ఏ మతానికి, విశ్వాసానికి చెందని ధ్యానలింగ యోగాలయం నేడు ధ్యానానికి మాత్రమే కేంద్రంగా నిలుస్తున్నది. ప్రవేశ ద్వారం వద్ద నిర్మించిన సర్వధర్మ స్తంభం అన్ని మతాల ఏకత్వాన్ని చాటుతూ అందరినీ ఆకర్షిస్తున్నది. సద్గురు జగ్గీ వాసుదేవ్ మతాతీత, లాభాపేక్షలేని స్వచ్ఛంద కార్యకర్తలతో నిర్వహింపబడే "ఈషా ఫౌండేషన్"ను స్థాపించారు. ఆశ్రమంలో సద్గురు యోగా తరగతులు తీసుకోవడంతో ప్రారంభమైన "ఇన్నర్ ఇంజనీరింగ్" బోధనలు నేడు విశ్వవ్యాప్తం చేయడంలో విజయవంతం అయ్యారు. వివిధ పట్టణాల్లోన కాకుండా విదేశాల్లో సహితం సత్సంగాలు నిర్వహిస్తూ, ఈషా ఫౌండేషన్ సంస్థ కేంద్రాలను ప్రారంభిస్తూ, ప్రతి ఏట మానస సరోవర్ యాత్రలను భక్తులతో పాటు నిర్వహిస్తూ ప్రజల్లో ధార్మిక భావాలను చిగిరింపజేస్తున్నారు. ఐరాస నిర్వహించే ప్రపంచ శాంతి సమావేశాల్లో పలుమార్లా ప్రసంగించారు.

**సామాజిక చైతన్య కార్యక్రమాలు:**

సామాజిక చైతన్యానికి కంకణబద్ధులైన జగ్గీ వాసుదేవ్ చొరవతో పర్యావరణ పరిరక్షణకు సంబంధించిన "ప్రాజెక్ట్ గ్రీన్ హాండ్స్' అనే హరిత రక్షణ ఉద్యమానికి పూనుకొని 20 లక్షల కార్యకర్తలతో 82 లక్షల మొక్కలు నాటించగలిగారు. గ్రామీణ పునరాభువృద్ధికి ప్రజారోగ్యం, జీవన ప్రమాణాలను పెంచడానికి యోగా కార్యక్రమాలు, వైద్య శిబిరాలు, పర్యావరణ పరిరక్షణ, సామాజిక చైతన్యం, సామూహిక క్రీడలు మొదలగు సామాజిక హిత కార్యక్రమాలను పెద్ద ఎత్తున చేపట్టడం చేపట్టి 54,000 గ్రామాల్లో 7 కోట్ల ప్రజలకు ప్రయోజనం చేకూర్చారు. ఈషా ద్వారా గ్రామీణులకు విద్య బోధనలు కొనసాగించడానికి ఏడు పాఠశాలలు నిర్వహిస్తూ గ్రామీణ పేద యువతను ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దుతున్నారు. వీరు నిర్వహించే పాఠశాలల్లో చదువుతో పాటు సంగీతం, కళలు, యోగా, వృత్తి విద్యలను కూడా సమాంతరంగా నేర్పిస్తున్నారు.78 ఏండ్ల ఆధ్యాత్మిక సద్గురు జగ్గీ వాసుదేవ్ ఇటీవల అనారోగ్యం కారణంగా ఢిల్లీలో మెదడు శస్త్ర చికిత్సను చేయించుకున్నారు. విజయకుమారిని వివాహమాడిన సద్గురు జగ్గీ వాసుదేవ్‌కు ఒక కూతురు రాధే ఉన్నారు. తన అర్ధాంగిని 1997లో కాలం చేయడం జరిగింది. పలు అంతర్జాత విశ్వవిద్యాలయాలు, ప్రఖ్యాత సంస్థల్లో అనేక ఉపన్యాసాలు ఇచ్చిన సద్గురు జగ్గీ స్థాపించిన ఈషా ఫౌండేషన్ వేదికగా 300లకు పైగా కేంద్రాల్లో 9 మిలియన్ల వాలంటీర్లతో యోగ, ధ్యానం, ప్రాణాయామం, ప్రజాహిత సేవా కార్యక్రమాలను నిస్వార్థంగా నిర్వహిస్తున్నారు. ఒక సాధారణ వ్యక్తి తన నాలుగు దశాబ్దాల కాలంలో అసాధారణ స్థాయిలో ప్రజలకు ఆరోగ్య పరిరక్షణ, విద్య బోధన, ఆర్థికాభివృద్ధి, విశ్వ శాంతి స్థాపన యజ్ఞాలను కొనసాగిస్తూ, ప్రజలను ప్రభావితం చేస్తున్న సద్గురు జగ్గీ వాసుదేవ్ నిండు నూరేళ్లు సఫల జీవితం కొనసాగించాలని కోరుకుందాం, ఆయన ఆయురారోగ్యాలకు ప్రార్థనలు చేద్దాం.

డాక్టర్: బుర్ర మధుసూదన్ రెడ్డి

# ప్రపంచ దౌత్యానికి కొత్త సందేశం ఇచ్చిన మోడీ

ప్రపంచ వాణిజ్య రంగంలో ఒక్క నిర్ణయమే ఎన్నో మార్పులను తెస్తుంది. అమెరికా-భారత్ సంబంధాలు దశాబ్దాలుగా ముందుకు సాగుతున్నా, ట్రంప్ తిరిగి అధికారంలోకి రాగానే కొత్త ఒత్తిడి సృష్టించబడింది. గ్లోబల్ రాజకీయాల నేపథ్యంలో, భారత ఆర్థిక వ్యవస్థను కుదిపేసే విధంగా కొత్త టారిఫ్‌లు అమలు చేయబడ్డాయి.పన్నుల ఈ భారంతో అనేక రంగాలు వణికిపోయాయి. చిన్న వ్యాపారాలు నుంచి పెద్ద పరిశ్రమల దాకా ప్రతిచోటా ప్రతికూల ప్రభావం మొదలైంది. వస్త్ర పరిశ్రమ, ఆభరణాలు, కెమికల్స్, ఫర్నిచర్ వంటి రంగాలు అత్యధికంగా దెబ్బతిన్నాయి. అమెరికాలో మన ఉత్పత్తులు పోటీ ఇవ్వలేని స్థితి ఏర్పడింది. ఇది కేవలం ఎగుమతులకే కాకుండా, వాటిపై ఆధారపడిన వేలకు పైగా చిన్న వ్యాపారస్తుల జీవన విధానంపైనా ప్రభావం చూపుతోంది. ఉద్యోగాల స్థిరత్వంపై కూడా ఆందోళన మొదలైంది.భారత్ తన స్థిరమైన వైఖరిని స్పష్టంగా తెలియజేసింది. చమురు కొనుగోలు ఆర్థిక అవసరమే అని ప్రధానంగా చెప్పింది. "మేడ్ ఇన్ ఇండియా" కార్యక్రమానికి మరింత ప్రోత్సాహం ఇవ్వాలని, దేశీయ మార్కెట్లను బలోపేతం చేయాలని ప్రభుత్వం ముందుకు తీసుకువెళ్తోంది. ఈ నిర్ణయాల వల్ల కొంతకాలం ఇబ్బందులు ఎదురైనా, దీర్ఘకాలంలో కొత్త మార్గాలు కనుగొనే అవకాశాలు ఉన్నాయని భావిస్తున్నారు.గత పదేళ్లలో అమెరికా-భారత్ వాణిజ్య సంబంధాలు విశ్వాసంతో ముందుకు సాగాయి. కానీ ఒక్కసారిగా వచ్చిన ఈ నిర్ణయం ఆ బంధాన్ని కదిలించింది. అయినా కూడా ఇరు దేశాలు సమాలోచనల ద్వారా పరిష్కారాన్ని కనుగొనే ప్రయత్నం చేస్తే రెండు దేశాలకూ మేలు జరుగుతుందని నిపుణులు చెబుతున్నారు. మరోవైపు, ఈ పరిస్థితి భారత్‌ను కొత్త మార్కెట్ల కోసం వెతకమని ప్రేరేపిస్తోంది. ఆసియా, ఆఫ్రికా, లాటిన్ అమెరికా వంటి ప్రాంతాల్లో కొత్త వ్యాపార అవకాశాలను చూసే ప్రయత్నం వేగం పెంచింది.ఈ పరిణామంపై ప్రధాని మోడీ ధైర్యంగా స్పందించారు. టారిఫ్ ఒత్తిడికి భారత్ తలవంచబోదని ఆయన స్పష్టం చేశారు. దేశీయ మార్కెట్ శక్తిని పెంచడం, "మేక్ ఇన్ ఇండియా" కార్యక్రమాన్ని మరింత వేగంగా అమలు చేయడం, చిన్న పరిశ్రమలకు ప్రత్యేక మద్దతు ఇవ్వడం వంటి చర్యలు చేపట్టాలని మోడీ సూచించారు. ఆయన మాటల్లో ఒక స్పష్టమైన ఆత్మవిశ్వాసం కనిపించింది. "మనం ఎవరి ఒత్తిడికీ లోనుకాకుండా, మన అవసరాలకు తగ్గట్టు నిర్ణయాలు తీసుకుంటాం" అని మోడీ వెల్లడించారు.మోడీ వైఖరి కేవలం ఒక రాజకీయ ప్రకటన మాత్రమే కాదు, వ్యూహాత్మక ఆలోచన అని



చెప్పాలి. అమెరికా లాంటి మహా దేశం నుంచి ఇలాంటి ఒత్తిడి వచ్చినా, భారత్ తన మార్గాన్ని మార్చకుండా, కొత్త అవకాశాలను అన్వేషించాల్సిన అవసరం ఉంది. ఇదే మోడీ చెప్పిన సందేశం. ఈ సందర్భంలో "సంక్షోభాలు మన బలాన్ని పరీక్షించే సమయాలు" అన్న భావన స్పష్టంగా కనిపిస్తోంది.ట్రంప్ విధానాల వలన వాణిజ్య రంగంలో ఒక్కసారిగా కుదుపు ఏర్పడింది. ముఖ్యంగా ఎగుమతి కేంద్రాలుగా ఉన్న ముంబై, సూరత్, చెన్నై వంటి నగరాల్లో ప్రభావం తక్షణమే కనిపించింది. ముంబై, సూరత్, చెన్నై వంటి పెద్ద ఎగుమతి కేంద్రాల్లో జెమ్స్, జ్యువెలరీ రంగం మొదట కుదిరిపోయింది. దానికి తోడు వస్త్ర పరిశ్రమలో ఇప్పటికే ఉన్న మాంద్యం మరింతగా పెరిగింది. ఈ టారిఫ్ ప్రభావం కేవలం పెద్ద కంపెనీలకే కాకుండా, వేలాది చిన్న వ్యాపారులపై పడింది. ఎగుమతులలో వచ్చే ప్రతి రూపాయి కష్టపడి సంపాదించిన వారి జీవితానికి ఆధారమవుతుంటే, అదనపు పన్ను వల్ల కలిగిన దెబ్బ వారిని తీవ్ర ఆందోళనలోకి నెట్టింది.ఆర్థిక నిపుణుల అభిప్రాయం ప్రకారం, ఈ టారిఫ్ కేవలం ఒక ఆర్థిక భారమే కాదు, అమెరికా ధోరణికి ఒక సంకేతం కూడా. అమెరికా తన ప్రయోజనాల కోసం ఎప్పుడైనా వాణిజ్య విధానాన్ని మార్చేస్తుందనే సందేశం ఇది. దీని వలన భారత్ కొత్త మార్కెట్లను సంప్రాప్తించే ప్రయత్నం వేగవంతం చేయక తప్పదు. లాటిన్ అమెరికా దేశాలు, ఆఫ్రికా ఖండం, ఆగ్నేయ ఆసియా దేశాలు మన వస్తువులకు కొత్త అవకాశాలుగా కనిపిస్తున్నాయి. వీటిని సద్వినియోగం చేసుకోవడమే ఇప్పుడు అత్యవసరం.మన పరిశ్రమలు లోపల నుంచి మార్పులు చేసుకోవాల్సిన అవసరం వచ్చింది. ఎగుమతులపై ఆధారపడిన రంగాలు ఇప్పుడు దేశీయ మార్కెట్ల వైపు మళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. ప్రభుత్వ విధానాలు కూడా ఈ దిశగా సాగుతున్నాయి. చిన్న వ్యాపారాలకు ప్రోత్సాహకాలు, కొత్త టెక్నాలజీలను తీసుకురావడానికి రాయితీలు, ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించే చర్యలుఇవన్నీ అమలు చేస్తేనే ఈ దెబ్బ నుంచి బయటపడగలమని నిపుణులు చెబుతున్నారు.ఈ సంక్షోభం యువతపై చూపే ప్రభావం కూడా గమనించదగ్గది. ఎందుకంటే ఎగుమతి రంగం ఎక్కువ ఉద్యోగాలను సృష్టించే విభాగం. ఆ ఉద్యోగాలపై టారిఫ్ ప్రతికూల ప్రభావం చూపవచ్చని అంచనాలు ఉన్నాయి. అయితే దీన్ని ప్రతికూలంగా కాకుండా, కొత్త ఆవిష్కరణల దిశగా నడిపితే అవకాశాలు పెరుగుతాయని భావిస్తున్నారు. స్టార్టప్‌లను ప్రోత్సహించడం, కొత్త ఉత్పత్తి రంగాలను విస్తరించడం, దేశీయ వినియోగాన్ని పెంచడంఇవన్నీ ఈ పరిస్థితిని ఎదుర్కోవడానికి ఒక మార్గం కావచ్చు. రాజకీయంగా కూడా ఈ నిర్ణయం ఒక పరీక్షగా మారింది. ఇరుదేశాల మధ్య ఉన్న విశ్వాసం ఒక్క నిర్ణయంతో కదిలినా, చర్చల ద్వారా దీన్ని సరిదిద్దే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు. భారత్ తలవంచకపోయినా, సహకారం కొనసాగించే ప్రయత్నం చేస్తుందని స్పష్టంగా కనిపిస్తోంది. ఈ ద్వంద్వ ధోరణి భవిష్యత్తులో మేలును కలిగిస్తుందని ఆశాభావం వ్యక్తమవుతోంది. సంక్షోభాలను ఎదుర్కొనే ధైర్యం భారత జాతి మనసులో ముడి పడి ఉంది. ఈ టారిఫ్ ప్రభావం మనకు ఒక పరీక్ష మాత్రమే, ఆపదలో అవకాశాలను కనుగొనే సంప్రదాయం మనకున్నదే. చిన్న పరిశ్రమల శక్తి, కొత్త మార్కెట్ల అన్వేషణ, దేశీయ వినియోగ పెంపుఈ మూడు దిశల్లో ముందడుగు వేస్తే భారత్ మరింత బలంగా ఎదుగుతుంది. ఈ సంఘటన మనను కుదిపినా, భవిష్యత్తు కోసం మరింత స్థిరత్వాన్ని ఇచ్చే పాఠంగా నిలుస్తుంది.

డా. చిటికెన కిరణ్ కుమార్

# ఆసియా కప్‌లో నంబర్ వన్‌గా సూర్యకుమార్ యాదవ్..



సెప్టెంబర్ 9 నుంచి ఆసియా కప్ ప్రారంభం కానుంది. అంతకు ముందు సూర్యకుమార్ యాదవ్ నంబర్ వన్ అయ్యే ఛాన్స్ ఉంది. 2025 ఆసియా కప్ సందర్భంగా టీమిండియా కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మతో సహా మొత్తం ఏడుగురు ఆటగాళ్లను ఓడించే అవకాశం ఉంది. టీ20 ఆసియా కప్‌లో అత్యధిక సిక్సర్లు కొట్టిన బ్యాట్స్‌మెన్ రేసు ఇది. ఇందులో సూర్యకుమార్ యాదవ్ నంబర్ 1 కావడానికి కొన్ని అడుగుల దూరంలో ఉన్నాడు. పురుషుల టీ20 ఆసియా కప్‌లో ఆఫ్ఘనిస్తాన్ బ్యాట్స్‌మన్ నజీబుల్లా జద్రాన్ అత్యధిక సిక్సర్లు (13) బాదాడు. ఈ ఆటగాడు 8 మ్యాచ్‌ల్లో 35.20 సగటుతో 176 పరుగులు కూడా చేశాడు. ఆసియా కప్‌లో భారత్ తరపున రోహిత్ శర్మ అత్యధిక సిక్సర్లు బాదాడు. రోహిత్ 9 మ్యాచ్‌ల్లో 12 సిక్సర్లు బాదాడు. అతని తర్వాత 10 మ్యాచ్‌ల్లో 11 సిక్సర్లు బాదిన విరాట్ కోహ్లీ వచ్చాడు. టీం ఇండియా కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ ప్రస్తుతం 8వ స్థానంలో ఉన్నాడు. 5 మ్యాచ్‌ల్లో 8 సిక్సర్లు బాదాడు. రాబోయే ఆసియా కప్‌లో అతను సులభంగా నంబర్ వన్ అవ్వగలడు. రాబోయే ఆసియా కప్‌లో సూర్యకుమార్ యాదవ్ కేవలం 6 సిక్సర్లు మాత్రమే కొట్టాలి. అతను నంబర్ 1 అవుతాడు. అయితే, అతని పోరాటం 12 సిక్సర్లు కొట్టి రెండవ స్థానంలో ఉన్న రహ్మానుల్లా గుర్బాజ్‌తో ఉంటుంది. ఇద్దరు ఆటగాళ్లు ఆసియా కప్‌లో ఆడుతున్నారు. నజీబుల్లా జద్రాన్‌కు ఆసియా కప్ కోసం ఆఫ్ఘన్ జట్టులో స్థానం లభించలేదు. కాబట్టి, సూర్య పోరాటం నేరుగా రహ్మానుల్లా గుర్బాజ్‌తో ఉంటుంది. ఇద్దరు ఆటగాళ్లు లాంగ్ షాట్లు ఆడటానికి ప్రసిద్ధి చెందారు. చాలా కాలం తర్వాత తిరిగి వస్తున్నందున సూర్యకుమార్ యాదవ్‌కు ఆసియా కప్ కీలక టోర్నమెంట్. ఐపీఎల్ సమయంలో సూర్యకుమార్ యాదవ్ స్పోర్ట్స్ హెర్నియాతో బాధపడ్డాడు. ఆ తర్వాత జర్మనీలో శస్త్రచికిత్స చేయించుకున్నాడు. ఇప్పుడు అతను పూర్తిగా ఫిట్‌గా ఉన్నాడు. సూర్య తన పూర్తి సామర్థ్యంతో ఆడితే, ఆసియా కప్‌లో అత్యధిక సిక్సర్లు కొట్టడం అతనికి కష్టం కాదు.

# హుక్కా తాగే వాళ్లకే ధోనీ జట్టులో చోటు



## ఇర్ఫాన్ పఠాన్ సంచలన వ్యాఖ్యలు

మిండియా మాజీ ఆల్‌రౌండర్ ఇర్ఫాన్ పఠాన్, మాజీ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోనీపై ఎప్పుడో చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు సోషల్ మీడియాలో మళ్ళీ వైరల్ అవుతున్నాయి. తన కెరీర్ పతనం వెనుక ధోనీ హస్తం ఉందని పఠాన్ చేసిన వ్యాఖ్యలు క్రికెట్ అభిమానుల మధ్య చర్చకు దారితీస్తున్నాయి. పఠాన్ ధోనీ పేరును నేరుగా ప్రస్తావించనప్పటికీ, ఆయన వ్యాఖ్యలు ధోనీని ఉద్దేశించే అన్నాడని స్పష్టంగా తెలుస్తోంది. 2009లో శ్రీలంకతో జరిగిన సిరీస్‌లో ఇర్ఫాన్ పఠాన్, తన సోదరుడు యూసుఫ్ పఠాన్‌తో కలిసి జట్టుకు ఒక విజయాన్ని అందించారు. ఆ మ్యాచ్‌లో 28 బంతుల్లో 60 పరుగులు చేయాల్సిన పరిస్థితుల్లో అద్భుతమైన ప్రదర్శన చేసి జట్టును గెలిపించారు. అలాంటి కీలక మ్యాచ్ విన్నింగ్ ప్రదర్శన తర్వాత కూడా పఠాన్‌ను జట్టు నుంచి తొలగించారు. ఈ విషయంపై ఆయన అప్పటి కోచ్ గ్యారీ కిర్‌స్టెన్‌ను అడిగారు. కిర్‌స్టెన్ రెండు కారణాలు చెప్పారని పఠాన్ వెల్లడించాడు. కొన్ని విషయాలు నా చేతుల్లో లేవు” అని కిర్‌స్టెన్ చెప్పారని, తుది జట్టు ఎంపిక కెప్టెన్ చేతుల్లో ఉంటుందని పఠాన్ అన్నాడు. ఆ సమయంలో కెప్టెన్‌గా ధోనీ ఉన్నారని, కాబట్టి నిర్ణయం ధోనీదే అని పరోక్షంగా పేర్కొన్నాడు. జట్టుకు ఏడవ స్థానంలో బ్యాటింగ్ ఆల్‌రౌండర్ అవసరమని జట్టు భావిస్తోందని కిర్‌స్టెన్ చెప్పారని పఠాన్ తెలిపాడు. తన సోదరుడు యూసుఫ్ పఠాన్ బ్యాటింగ్ ఆల్‌రౌండర్ కాగా, తాను బౌలింగ్ ఆల్‌రౌండర్‌నని, అందుకే జట్టులో ఇద్దరిలో ఒకరికే అవకాశం ఉందని పఠాన్ వివరించారు. ఈ వ్యాఖ్యలతో పాటు, ఇర్ఫాన్ పఠాన్ ఒక కీలకమైన వాక్యాన్ని జోడించారు. “ఎవరి గదిలోనో హుక్కా ఏర్పాటు చేయడం, దాని గురించి మాట్లాడటం నాకు అలవాటు లేదు. ఈ విషయం అందరికీ తెలుసు.” అని అన్నారు. ఈ వ్యాఖ్యలు ధోనీని లక్ష్యంగా చేసుకుని చేసినట్లుగా భావిస్తున్నారు. ఎందుకంటే, గతంలో ధోనీ హుక్కా తాగుతున్న వీడియోలు వైరల్ అయిన సందర్భాలు ఉన్నాయి. అలాగే, ఆస్ట్రేలియా మాజీ క్రికెటర్ జార్జ్ బెయిలీ కూడా ఒక ఇంటర్వ్యూలో ధోనీ సహచర ఆటగాళ్లతో అప్పుడప్పుడు హుక్కా తాగుతారని తెలిపారు. ఈ నేపథ్యంలో, హుక్కా తాగే ఆటగాళ్లకే ధోనీ జట్టులో ప్రాధాన్యత ఇచ్చేవారనే ప్రచారం కూడా సోషల్ మీడియాలో ఊపందుకుంది. ఈ వ్యాఖ్యల వల్ల ఇర్ఫాన్ పఠాన్ కెరీర్ అద్భుతంగా ఉన్న సమయంలోనే ముగిసిపోయిందని, మంచి ప్రదర్శన చేసినా జట్టులో చోటు దక్కలేదని అభిమానులు అంటున్నారు. పఠాన్ 2003లో అంతర్జాతీయ క్రికెట్‌లో అడుగుపెట్టి, 2007 టీ20 ప్రపంచకప్ ఫైనల్‌లో 'మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డును కూడా గెలుచుకున్నారు. కానీ, 2009 తర్వాత అతని కెరీర్ క్రమంగా క్షీణించి, 2020లో రిటైర్మెంట్ ప్రకటించారు. ఈ పాత వ్యాఖ్యలు ఇప్పుడు తిరిగి వైరల్ కావడంతో క్రికెట్ వర్గాల్లో మళ్ళీ చర్చ మొదలైంది. సౌరవ్ గంగూలీ కెప్టెన్సీలో టీమిండియా తరపున అరంగేట్రం చేసిన ఇర్ఫాన్ పఠాన్ 29 టెస్టులు, 120 వన్డేలు, 24 టీ20 మ్యాచ్‌లు ఆడాడు. 2007 టీ20 ప్రపంచ కప్ గెలవడంలో ఇర్ఫాన్ పఠాన్ కీలక పాత్ర పోషించాడు. ఆ తర్వాత భారత టీ20 జట్టులో అతనికి పెద్దగా అవకాశం రాలేదు.

# రోహిత్ శర్మ రికార్డును బద్దలుకొట్టిన మహ్మద్ వసీం



ఆసియా కప్‌నకు ముందు యుఏఈ టీ20 కెప్టెన్ మహ్మద్ వసీం అద్భుతంగా రాణించాడు. ఆఫ్ఘనిస్తాన్‌తో జరుగుతోన్న ట్రై-సిరీస్ మ్యాచ్‌లో ఈ కుడిచేతి వాటం బ్యాటర్ 37 బంతుల్లో 67 పరుగులు చేసి 6 సిక్సర్లు బాదాడు. దీంతో రోహిత్ శర్మ రికార్డును కూడా బద్దలు కొట్టాడు. అంతర్జాతీయ టీ20లో అత్యధిక సిక్సర్లు కొట్టిన కెప్టెన్‌గా మహ్మద్ వసీం నిలిచాడు. కెప్టెన్‌గా, అతని బ్యాట్ నుంచి 110 సిక్సర్లు వచ్చాయి. ఇది ప్రపంచ రికార్డు. టీ20 కెప్టెన్‌గా 105 సిక్సర్లు కొట్టిన రోహిత్ శర్మను మహ్మద్ వసీం అధిగమించాడు. టీ20 కెప్టెన్‌గా 100 కంటే ఎక్కువ సిక్సర్లు కొట్టిన ఆటగాళ్లు ఈ ఇద్దరు మాత్రమే. ముహమ్మద్ వసీం టీ20ల్లో అద్భుతమైన రికార్డును కలిగి ఉన్నాడు. ఈ కుడిచేతి వాటం బ్యాట్స్‌మన్ 80 మ్యాచ్‌ల్లో 38 కంటే ఎక్కువ సగటుతో 2859 పరుగులు చేశాడు. అతని స్ట్రైక్ రేట్ కూడా 150 కంటే ఎక్కువ. వసీం %u%20 ఇంటర్నేషనల్‌లో 3 సెంచరీలు, 23 హాఫ్ సెంచరీలు చేశాడు. ముహమ్మద్ వసీం పాకిస్తాన్‌లోని బలూచిస్తాన్‌లో జన్మించాడు. 16 సంవత్సరాల వయస్సు వరకు, ఈ ఆటగాడు పంజాబ్‌లోని మియాన్ చన్ను వీధుల్లో టేప్ బాల్ క్రికెట్ ఆడేవాడు. ఆ తర్వాత, 2017 సంవత్సరంలో, అతను యూఏఈకి వెళ్లాడు. అక్కడ అతను సేల్స్‌మ్యాన్‌గా పనిచేయడం ప్రారంభించాడు. క్లబ్ క్రికెట్ కూడా ఆడాడు. అతని ప్రతిభను ముదస్సర్ అలీ గుర్తించాడు. వసీంకు రెసిడెన్సీ వీసా కూడా లభించింది. 2023 సంవత్సరంలో, ఈ ఆటగాడు యూఏఈకి టీ20 కెప్టెన్ అయ్యాడు. అదే సంవత్సరంలో ఒక క్యాలెండర్ సంవత్సరంలో 100 సిక్సర్లు కొట్టి ప్రపంచ రికార్డు సృష్టించాడు.

# కన్నీటి పర్యంతమైన కరోలినా ముచోవా



ప్రతిష్టాత్మక టెన్నిస్ గ్రాండ్‌స్లామ్ టోర్నీ యూఎస్ ఓపెన్ 2025లో ఆసక్తికర ఘటన చోటు చేసుకుంది. చెక్ రిపబ్లిక్‌కు చెందిన టెన్నిస్ స్టార్, 11వ సీడ్ కరోలినా ముచోవా మైదానంలోనే కన్నీటి పర్యంతమైంది. ప్రేక్షకుల గ్యాలరీలో మాజీ ప్రియుడు కనిపించడంతో తీవ్ర భావోద్వేగానికి గురైంది. గత గురువారం సోరానా క్రిస్టియానాతో జరిగిన రెండో రౌండ్ మ్యాచ్‌లో ఈ ఘటన చోటు చేసుకుంది. ఈ మ్యాచ్‌లో తొలి సెట్‌లో ముచోవా 1-4తో వెనుకంజలో నిలిచిన సమయంలో అకస్మాత్తుగా సర్వ్ చేయకుండా ఆగిపోయింది. ప్రేక్షకుల వైపు సైగ చేస్తూ.. కన్నీళ్లు తుడుచుకుంటూ కనిపించింది. ఆటను తిరిగి ప్రారంభించే ముందు చైర్ అంపైర్‌కు క్షమాపణలు కూడా చెప్పింది. ఈ అనూహ్య ఘటనతో అంతా ఆశ్చర్యానికి లోనయ్యారు. ముచోవా ఎందుకు ఏడ్చిందనేది తెలియక అయోమయానికి గురయ్యారు. బాధను భరిస్తూనే ఆటను కొనసాగించిన ముచోవా అద్వితీయమైన ప్రదర్శనతో విజయాన్ని సొంతం చేసుకుంది. 7-6, 6-7, 6-4 తేడాతో మూడు సెట్లను గెలుచుకుని ముందడుగువేసింది. మ్యాచ్ అనంతరం మీడియా సమావేశంలో పాల్గొన్న ముచోవా.. ఏడ్వడానికి గల కారణాన్ని వెల్లడించింది. తన మాజీ ప్రియుడు ప్రేక్ష కుల మధ్య కూర్చుని ఉండటంతోనే భావోద్వే గానికి గురైనట్లు తెలిపింది. 'టెన్నిస్‌కు సంబ ంధించిన కారణం కాదు. నాకు ఎదురుగా నా మాజీ ప్రియుడు కూర్చున్నాడు. కొన్నిసార్లు అతను ఉండకూడని చోట కనిపిస్తాడు. నేను అతన్ని వెళ్ళిపోమని చెప్పాను. మొదట అతను వెళ్ళలేదు. కానీ తర్వాత నా బాధను చూడలేక వెళ్ళిపోయాడు. అతన్ని చూస్తూ ఆటపై దృష్టి పెట్టడం కష్టంగా అనిపించింది.'అని ముచోవా చెప్పుకొచ్చింది. ఈ టోర్నీలో ముచోవా క్వార్టర్ ఫైనల్ చేరింది. తొలి రౌండ్‌లో అమెరికా స్టార్ వీనస్ విలియమ్స్, రెండో రౌండ్‌లో సొరానా క్రిస్టియా, మూడో రౌండ్‌లో లిండా నోస్కోవా, నాలుగో రౌండ్‌లో మార్తా కోస్ట్యూక్‌ను ఓడించి టోర్నీలో ముందడుగు వేసింది.



# చరిత్ర సృష్టించిన రషీద్ ఖాన్

అఫ్గానిస్థాన్ స్టార్ స్పిన్నర్ రషీద్ ఖాన్ సంచలనం సృష్టించాడు. తాజాగా పాకిస్థాన్, యూఏఈతో జరుగుతున్న ట్రై సిరీస్‌లో రషీద్ వరల్డ్ రికార్డు కొట్టాడు. తాజాగా యూఏఈతో జరిగిన మ్యాచ్‌లో 3 వికెట్లు పడగొట్టాడు. దీంతో అంతర్జాతీయ టీ20ల్లో అత్యధిక వికెట్లు పడగొట్టిన బౌలర్‌గా రషీద్ ఖాన్ చరిత్ర సృష్టించాడు. తాజా మ్యాచ్‌లో 3 వికెట్లతో రషీద్.. 165 వికెట్లు పూర్తి చేసుకున్నాడు. దీంతో ఇంటర్నేషనల్ టీ20లో అత్యధిక వికెట్లు తీసిన బౌలర్ గా నిలిచాడు. 2015లో అరంగేట్రం చేసిన రషీద్ ఇప్పటిపరకు 98 మ్యాచ్‌ల్లో ఆడాడు. ఇందులో 6.07 ఎకనమీతో 165 వికెట్లు నేల కూల్చాడు. ఈ క్రమంలోనే న్యూజిలాండ్ స్టార్ పేసర్ టిమ్ సౌథీ 164 వికెట్లును అధిగమించాడు. 126 మ్యాచ్‌ల్లో 164 వికెట్లు పడగొట్టాడు. కాగా, 2025 ఆసియా కప్‌కు సన్నాహకంగా అఫ్గాన్, పాకిస్థాన్, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ జట్లు ముక్కోణపు సిరీస్ ఆడుతున్నాయి. టోర్నమెంట్‌లో మూడవ జట్టు యుఏఈ. సోమవారం ఆతిథ్య జట్టుతో జరిగిన మ్యాచ్‌లో రషీద్ ప్రపంచ రికార్డులో తన పేరును నమోదు చేసుకున్నాడు. ఈ మ్యాచ్‌లో యూఏఈని ఓడించడంలో అతడు బంతితో కీలక పాత్ర పోషించాడు. తన నాలుదు ఓవర్ల కోటాలో 21 పరుగులిచ్చి, మూడు వికెట్లు పడగొట్టాడు. ఈ క్రమంలోనే మూడో వికెట్‌తో, రషీద్ అదుదైన ఘనత సాధించాడు. ఇక మ్యాచ్ విషయానికొస్తే, తొలుత బ్యాటింగ్ చేసిన అఫ్గాన్ నిర్ణీత 20 ఓవర్లలో 4 వికెట్లు నష్టానికి 188 పరుగులు చేసింది.

# గిల్‌పై హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ ప్రశంసల జల్లు



టీమిండియా టెస్ట్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్‌పై హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ ప్రశంసల జల్లు కురిపించాడు. భారత క్రికెట్‌లో మోస్ట్ స్టైలిష్ బ్యాటర్ శుభ్‌మన్ గిల్ అని అభిప్రాయపడ్డాడు. ఇంగ్లండ్ పర్యటన అనంతరం టీమిండియా నెల రోజుల పాటు విశ్రాంతి దొరికింది. ఆసియా కప్ 2025తోనే టీమిండియా మళ్లీ మైదానంలోకి అడుగుపెట్టనుంది. యూఏఈ వేదికగా సెప్టెంబర్ 9 నుంచి ఈ టోర్నీ ప్రారంభం కానుండగా.. విశ్రాంతి సమయాన్ని ఆటగాళ్లతో పాటు కోచ్‌లు ఆస్వాదిస్తున్నారు. తాజాగా ఢిల్లీ ప్రీమియర్ లీగ్‌లోని ఓ మ్యాచ్‌కు గౌతమ్ గంభీర్ హాజరయ్యాడు. ఈ సందర్భంగా అతను రాపిడ్ ఫైర్ క్వశ్చన్ రౌండ్‌లో పాల్గొన్నాడు. శుభ్‌మన్ గిల్‌ను మోస్ట్ స్టైలిష్ బ్యాటర్‌గా పేర్కొన్నాడు. క్లచ్‌గా సచిన్ టెండూల్కర్, స్పీడ్‌కు జస్‌ప్రీత్ బుమ్రా, దేశీబాయ్‌గా విరాట్ కోహ్లీ, గోల్డెన్ ఆర్మ్‌గా నితీశ్ రాణా, మిస్టర్ కన్‌స్టిస్టెంట్‌గా రాహుల్ ద్రవిడ్, రన్ మెషీన్‌గా లక్ష్మణ్, మోస్ట్ ఫన్నీ ప్లేయర్‌గా రిషభ్ పంత్ పేర్లను సూచించాడు. డెత్ ఓవర్ స్పెషలిస్ట్‌గా జహీర్ ఖాన్ పేరు పేర్కొన్నాడు. డెత్ ఓవర్ స్పెషలిస్ట్‌గా బుమ్రాను ఎంచుకోవాలని ఉన్నా.. అతనికి స్పీడ్ ట్యాగ్ ఇచ్చానని తెలిపాడు. టీమిండియా వన్డే కెప్టెన్ రోహిత్ శర్మకు గంభీర్ ఎలాంటి ట్యాగ్ ఇవ్వకపోవడం గమనార్హం. గౌతమ్ గంభీర్ పర్యవేక్షణలో టీమిండియా మిశ్రమ ఫలితాలను ఎదుర్కొంది. టెస్ట్‌ల్లో ఘోర పరాజయాలు చవిచూసిన టీమిండియా.. ఛాంపియన్స్ ట్రోఫీలో మాత్రం ఛాంపియన్‌గా నిలిచింది. ఇప్పుడు ఆసియా కప్ 2025లో తమ అదృష్టాన్ని పరీక్షించుకోబోతుంది. ఆసియా కప్‌లో విజేతగా నిలిస్తే ఎలాంటి మార్పులు లేకుండా ఆ జట్టునే టీ20 ప్రపంచకప్ 2026కు సిద్ధం చేయనున్నారు. గంభీర్ హెడ్ కోచ్‌గా బాధ్యతలు తీసుకున్న తర్వాత సీనియర్ ఆటగాళ్లు ఒక్కొక్కరుగా జట్టు నుంచి నిష్క్రమిస్తున్నారు. ముందుగా రవిచంద్రన్ అశ్విన్ తప్పుకోగా.. రోహిత్, కోహ్లీ వారం వ్యవధిలోనే టెస్ట్ క్రికెట్‌కు వీడ్కోలు పలికారు.

# చెలరేగిన టీమిండియా చిచ్చర పిడుగు సంజు శాంసన్

కేరళ క్రికెట్ లీగ్‌లో సంజు శాంసన్ ప్రతిభ కొనసాగుతోంది. కొచ్చి బ్లూ టైగర్స్ తరపున ఆడుతున్న శాంసన్ మొదటి మ్యాచ్‌లో కేవలం 13 పరుగులు మాత్రమే చేశాడు. ఈ ఇన్నింగ్స్ తర్వాత, సంజు దూకుడుగా ఆడడం ప్రారంభించాడు. 2025 ఆసియా కప్ జట్టులో ఎంపికైన తర్వాత కీలకమైన సమయంలో అతను శు భ్‌మాన్ గిల్‌తో కలిసి ఓపెనింగ్ స్థానం కోసం పోటీని ఎదుర్కొంటున్నాడు. కొల్లాం సెయి లర్స్‌తో జరిగిన మ్యాచ్‌లో ఇన్నింగ్స్ ప్రారంభించిన సంజు శాంసన్ కేవలం 51 బంతుల్లో 7 సిక్సర్లు, 14 ఫోర్లతో 121 పరుగులు చేశాడు. ఆ తర్వాత, త్రిస్సూర్ టైటాన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో శాంసన్ తన అద్భుతమైన బ్యాటింగ్‌తో అందరి దృష్టిని ఆకర్షించాడు. 46 బంతుల్లో 9 సిక్సర్లు, 4 ఫోర్లతో 89 పరుగులు చేశాడు. తిరువ నంతపురం రాయల్స్‌తో జరిగిన మ్యాచ్‌లో అద్భుతమైన బ్యాటింగ్ ప్రదర్శన ప్రదర్శించిన సంజు శాంసన్ 37 బంతుల్లో 5 సిక్సర్లు, 4 ఫోర్లతో 62 పరుగులు చేశాడు. అలెప్పీ రిప్పల్స్‌తో జరిగిన మ్యాచ్‌లో సంజు శాంసన్ బ్యాట్‌తో 9 సిక్సర్లు, 2 ఫోర్లు కొట్టాడు. ఈ మ్యాచ్‌లో అతను కేవలం 41 బంతుల్లోనే 83 పరుగులు చేశాడు. అంటే సంజు శాంసన్ గత నాలుగు ఇన్నింగ్స్‌లలో 50o స్కోర్లు సాధించాడు. అలాగే, ఈసారి తన బ్యాట్‌తో 30 సిక్సర్లు, 24 ఫోర్లు కొట్టాడు.



# అతనొక ఆకాశం అంతెరుగని శూన్యం...

- సినిమా తెరలో అగ్ర హీరో,
- జనం గుండెల్లో జనసేనాని"
- వెలుగుల వైభోగం ఆయన కళ్ళలో

అభిమానుల గుండెల్లో చిరునవ్వు

- పవర్‌స్టార్ ఇమేజ్ నుండి

డిప్యూటీ ముఖ్యమంత్రి స్థానం

- చేగువేరా లో ఉన్న తెగువ తన నైజం





పవన్ కళ్యాణ్" అనే పేరు వినగానే గుండె లోపల ఏదో కదలిక మొదలవుతుంది. వెంట్రుకలు నిక్కబొడుచుకుంటాయి. స్క్రీన్ మీద ఆయన కనిపిస్తే అంతా మరచిపోయే ఉల్లాసం. ఆయన పోరాట సన్నివేశాలు చూస్తే శరీరంలో రక్తం ఉప్పొంగుతుంది. ఆయన పాటలు వింటే గూస్‌బంప్స్ తప్పవు. మొత్తం ఆయన సినిమా చూస్తే ఇంకేమీ కావాలనిపించదు. పవన్ కళ్యాణ్ సినిమాలు ఫ్యాన్స్‌కి సరదా కాదు, పండగ. హిట్, ఫ్లాప్ అనే లెక్కలతో ఆయన సంబంధం లేదు. ఎందుకంటే ఆయన ఫ్యాన్స్ కోసం "పవర్ స్టార్ తెలుగు తెరపై ఎన్నో హీరోలు వచ్చారు, వెళ్ళారు. కానీ కొందరు మాత్రం తర తరాల పాటు గుర్తుండిపోతారు. పవన్ కళ్యాణ్ ఆ జాబితాలో అగ్రస్థానం. ఆయన స్క్రీన్ మీద అడుగుపెడితే, ఆ క్షణం థియేటర్ మొత్తం కదలిపోతుంది. సీటు మీద కూర్చోవడం కష్టమవుతుంది. అభిమానుల కేరింతలు, విజిల్స్, చప్పట్లతో థియేటర్ ఓ రణరంగం అవుతుంది.

'గబ్బర్ సింగ్', 'అత్తారింటికి దారేది', 'ఖుషి' వంటి సినిమాలు కేవలం బాక్స్ ఆఫీస్ సక్సెస్‌లు కాదు, తెలుగు ప్రేక్షకుల హృదయాల్లో శాశ్వత స్థానాలు సంపాదించుకున్న మైలురాళ్ళు. ఒక పవన్ సినిమా రాబోతోందంటేనే తెలుగు రాష్ట్రాల్లో పండగ వాతావరణం. పోస్టర్లు, కటౌట్లు, బానర్లు, ఫ్లెక్సీలు వీధులన్నీ ఒకే రంగులో ముంచెత్తుతాయి – అదే పవన్ కళ్యాణ్ రంగు. ఆయనలోని మాంత్రికత ఏమిటంటే, ఆయన నటన కేవలం డైలాగులు కాదు, ఆ భావం ప్రేక్షకుడి గుండెకు తాకేలా చెప్పడం. స్క్రీన్ మీద ఆయన కోపం గర్జనలాంటిది. ఆయన చిరునవ్వు పసి పిల్లల అమాయకత్వంలాంటిది. ఆయన డాన్స్‌లో ఎనర్జీ ఉంటే, ఆయన ఫైట్స్‌లో ఆగ్రహం ఉంటుంది. పవన్ సినిమా చూడడం అంటే కొన్ని గంటలపాటు వేరే ప్రపంచంలో విహరించడం.


పవన్ ఫ్యాన్స్ ఎప్పుడూ చెబుతారు "మాకు ఆయన సినిమా హిట్, ఫ్లాప్ అనేది సంబంధం లేదు. ఆయన స్క్రీన్ మీద కనిపించడం చాలు. అదీ మాకు పండగే."ఎవరు విజయవంతం అవుతారు? ఎవరూ ఎప్పటికీ నిలుస్తారు? అనేది కేవలం హిట్లపై ఆధారపడి ఉండదు. విఫలాల్ని జీర్ణించుకునే శక్తి ఉన్నవారే చివరికి విజయ గాథలు రాస్తారు. పవన్ కళ్యాణ్ ప్రయాణం అందుకు ముద్రితమైన ఉదాహరణ.

కెరీర్ ప్రారంభ దశలోనే ఆయనను "మెగాస్టార్ తమ్ముడు" అనే లేబుల్ వెంటాడింది. కొందరు ఆయనను మెగాస్టార్ చాయలోనే ఉంటాడని రాశారు. కానీ పవన్ తనదైన ప్రత్యేకతతో, స్వతంత్రమైన ఇమేజ్‌తో నిలబడ్డాడు. "ఖుషి" వరకు ఆయన ఎదుగుదల ఒక తుఫానులాంటిది.

**పూల పాన్పు నుండి ముళ్ళ మాన్పు వరకు...**

అయితే ప్రతి ప్రయాణం మలుపులు లేకుండా సాగదు. కొన్ని సినిమాలు ఫెయిలయ్యాయి. విమర్శకులు "పవన్ కళ్యాణ్ మ్యాజిక్ అయిపోయింది" అని రాశారు. కానీ ఇక్కడే ఆయన గొప్పతనం బయటపడింది. ఒక ఇంటర్వ్యూలో ఆయన చెప్పిన మాటలు గుర్తుండిపోతాయి – "సినిమా హిట్ అవ్వకపోవచ్చు, కానీ నా అభిమానుల మీదున్న ప్రేమ ఎప్పటికీ ఫెయిల్ అవదు."అదే నిజమైంది. అభిమానులు ఆయన వెనుక ఎల్లప్పుడూ నిలబడ్డారు. బాక్స్ ఆఫీస్‌లో విఫలం అయినప్పటికీ థియేటర్లలో హౌస్‌ఫుల్ కేకలు వినిపించాయి. ఎందుకంటే అభిమానులకు సినిమా స్టోరీ, కలెక్షన్లు కాదు – ఆయన ఉనికే జీవన సాఫల్యం.

ఆయన మళ్లీ మళ్లీ రుజువు చేశారు – నిజమైన స్టార్ కేవలం విజయాలతో కాదు, విఫలాల తర్వాత లేచే ధైర్యంతో గుర్తింపు పొందుతాడు. పవన్ కళ్యాణ్ ఆ ధైర్యానికి ప్రతీక.ప్రతిభ ఉన్న ప్రతి ఒక్కరిని అందరూ



ఆరాధించరు. కొన్నిసార్లు విమర్శలు, తిరస్కారాలు ఎదురవుతాయి. పవన్ కళ్యాణ్‌కూ అదే జరిగింది.

కొన్ని సినిమాలను విమర్శించారు. ఆయన చూపించిన భావాలను కొందరు అంగీకరించలేదు. కానీ ఆయన కోపం చెందలేదు. ఆయన నమ్మిన మార్గంలో నడిచారు. ఫ్యాన్స్ మాత్రం "హిట్ ఫ్లాప్ మాకు సంబంధం లేదు. నీ ఉనికే మాకు పండగ" అని గట్టిగా నిలబడ్డారు.

పవన్ కళ్యాణ్ జీవితం కేవలం సినిమాలతో ఆగిపోలేదు. ఆయన కళ్లలో మెరిసిన కలలు ఎల్లప్పుడూ సమాజాన్ని తాకేవి. తెరమీద ఇతరులను కాపాడే హీరోగా నిలిచిన ఆయన, ఒకరోజు నిజజీవితంలోనూ ప్రజల కోసం నిలబడాలని సంకల్పించారు. అదే జనసేన పుట్టుక.

రాజకీయాలు అంటే అధికారం కోసం చేసే పోరాటం అనుకునే వారికి పవన్ ఒక విభిన్న ఉదాహరణ. ఆయన రాజకీయాలు అంటే త్యాగం, సేవ, నిజాయితీ. "నేను రాజకీయాల్లోకి రావడానికి కారణం కుర్చీలు కాదు ప్రజల కోసం చేసే సేవ" అని ఆయన గట్టిగా పలికిన మాటలు నేటికీ ప్రతి యువకుడికి స్ఫూర్తి.ఆయన ఎన్నికల్లో ఎప్పుడూ డబ్బు బలం మీద గెలవాలని ప్రయత్నించలేదు. ఆయన బలం ప్రజల విశ్వాసం. పక్కా వ్యూహాలు, నిజాయితీతో కూడిన నిర్ణయాలు, స్పష్టమైన అభిప్రాయాలు ఆయనను ఇతర రాజకీయ నాయకుల కంటే ప్రత్యేకంగా నిలబెట్టాయి.



ప్రతిసారీ పవన్ ఓడినా ఆయన వెనక్కి తగ్గలేదు. ప్రతి ఓటమి ఆయనకు పాఠమైంది. ప్రతి వైఫల్యం ఆయనలో కొత్త శక్తిని నింపింది. చివరికి ఆయన పోరాటం ఫలించింది. ఈరోజు ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో పవన్ కళ్యాణ్ ఒక కీలక శక్తిగా మారారు. ఆయన మాటల్లో చెప్పాలంటే "జనసేన ఓ పార్టీ కాదు, ఒక ఉద్యమం. నేను ఒక్కరోజు కుర్చీ కోసం కాదు, రాబోయే తరాల కోసం ఈ పోరాటం చేస్తున్నాను."పవన్ కళ్యాణ్ విజయ రహస్యం ఏమిటి? ఆయన శక్తి ఏమిటి? సమాధానం ఒక్కటే ప్రేమ. ఆయన అభిమానులు ఆయనను దేవుడిగా పూజించడం కేవలం సినిమాల వల్ల కాదు. ఆయనలోని మనసు వారిని తాకినందువల్ల.

పవన్ ప్రతి వ్యక్తిని గౌరవంగా చూడగలరు. చిన్నవారైనా, పెద్దవారైనా, అభిమానులైనా, సహచరులైనా ఆయన చూపే వినయం మనసుని కరిగిస్తుంది. ఎక్కడా అహంకారం కనిపించదు. అందుకే ఆయన చుట్టూ ఉన్నవారికి ఆయనతో ఉన్న అనుబంధం కేవలం అభిమానంగా కాకుండా, కుటుంబ బంధంలా అనిపిస్తుంది.ఒకసారి ఆయన గురించి ఒక అభిమాని చెప్పిన మాటలు ఎంతో లోతైనవి – "పవన్ అన్నయ్యంటే సినిమా హీరో కాదు. ఆయనంటే మేము కష్టాల్లో ఉన్నప్పుడు ఆదుకునే పెద్దన్నయ్య. ఆయన నవ్వితే మాకు ఆనందం. ఆయన బాధపడితే మాకు కన్నీళ్లు."

ఈ ప్రేమే ఆయన విప్లవానికి బలం. ఎన్ని అడ్డంకులు వచ్చినా అభిమానులు ఆయన వెంట ఉంటారు. ఎందుకంటే వారు ఆయనను ఫాలో అవ్వడం కేవలం ఒక సెలబ్రిటీ కోసం కాదు. వారు ఆయనను ఫాలో అవ్వడం తమలో ఉన్న మానవత్వాన్ని కాపాడుకోవడానికి.

ఈరోజు పవన్ కళ్యాణ్ ఒకేసారి మూడు రూపాల్లో నిలుస్తున్నారు – సినిమా హీరో, రాజకీయ నాయకుడు, మానవతావాది. ఈ మూడింటి కలయిక ఆయనను అపూర్వుడిగా నిలబెడుతోంది.

సినిమా రంగంలో ఆయనకు ఎప్పటికీ చెదరని ఇమేజ్ ఉంది. ఆయన వచ్చే ప్రతి సినిమా యువతకు ఎనర్జీ ఇస్తుంది. రాజకీయాల్లో ఆయన పేరు ఇప్పుడు మరింత బలపడింది. ఆయన నిర్ణయాలు, ఆయన పోరాటం రాబోయే రోజుల్లో రాష్ట్ర భవిష్యత్తును మార్చే శక్తిగా నిలుస్తుంది. అయితే అసలైన పవన్ కళ్యాణ్ అందరి మనసుల్లో ఉండే రూపం మానవతావాది. పేదవారి కోసం చేసే సహాయం, సమాజం కోసం చెప్పే మాట, కష్టాల్లో ఉన్నవారికి అందించే చేయూత% ఇవన్నీ ఆయనను మానవ రూపంలో ఒక ఆరాధ్యుడిగా నిలబెట్టాయి.

భవిష్యత్తు ఏదైనా కావచ్చు. కానీ ఒక విషయం మాత్రం ఖచ్చితం పవన్ కళ్యాణ్ పేరు తెలుగు చరిత్రలో ఎప్పటికీ నిలుస్తుంది. ఆయన కేవలం ఒక వ్యక్తి కాదు, ఒక స్ఫూర్తి.అంతిమంగా చెప్పుకోవాల్సింది ఒకటే. పవన్ కళ్యాణ్ అంటే సినిమా స్టార్ కాదు, రాజకీయ నాయకుడు కాదు, ఒక వ్యక్తి కూడా కాదు. ఆయన ఒక భావోద్వేగం. ఒక తరానికి ధైర్యం. ఒక సమాజానికి ఆశ.తెలుగు రాష్ట్రాల్లో ఎక్కడైనా ఒక కుర్రాడు కష్టాల్లో ఉన్నా, ఒక కుటుంబం నిరాశలో ఉన్నా వాళ్లకు ముందుకు నడిపించే పేరు పవన్ కళ్యాణ్. ఆయనపై ఉన్న నమ్మకం, ఆయనపై ఉన్న విశ్వాసం ఎప్పటికీ చెదరని బలంగా ఉంటుంది.పవన్ కళ్యాణ్ అంటే ఓ వాక్యం కాదు. ఆయనంటే ఒక ఉద్యమం. ఆయనంటే ఒక హృదయ స్పందన. ఆయనంటే మనమంతా కలిసే ఒక ఆత్మ.

**ప్రధాని సైతం వెదుక్కుంటూ వచ్చిన శక్తి- పవన్ కళ్యాణ్**

తెలుగు ప్రజలకు సినీ నటుడిగా పరిచయం అయిన పవన్ కళ్యాణ్, రాజకీయ రంగంలో కూడా తనదైన శైలి చూపిస్తున్నారు. ఆయన ప్రసంగం విన్నవారిలో ఎవరికైనా కలిగే భావన ఒకటే – "ఇది సాధారణ వాక్చాతుర్యం కాదు ప్రజలను కదిలించే శక్తి."

ఈ వాక్చాతుర్యమే ఆయనని కేవలం అభిమానులకే కాదు, జాతీయ స్థాయి నాయకులకు కూడా పరిచయం చేసింది.ఇదే కారణంగా ఇటీవల దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గారు వేదికపై నిలబడి పవన్ కళ్యాణ్ వైపు తిరిగి, ఆయనకు మద్దతు కావాలని స్పష్టంగా అభ్యర్థించడం విశేషంగా నిలిచింది. ఒక ప్రధాన మంత్రి సైతం ఇలా వెదుక్కుంటూ వచ్చి మద్దతు అడగడం అంటే, అది పవన్ కళ్యాణ్ వ్యక్తిత్వానికి దక్కిన అరుదైన గౌరవం.మోదీ గారు "పవన్ నహీ ఆంది " అని పేర్కొనడం, పవన్ కళ్యాణ్ ప్రభావం ఎంత దూరం వెళ్ళిందో చెప్పడానికి సరిపోతుంది.

పేదలంటే పిచ్చి, కష్టమంటే కర్తవ్యం, ధర్మమంటే దిక్సూచి – ఇవే ఆయనను ప్రత్యేకంగా నిలబెడుతున్న లక్షణాలు. సినీ హీరోగా గెలుచుకున్న హృదయాలను, రాజకీయ నాయకుడిగా నమ్మకంగా నిలబెట్టుకోవడం ఆయనకే సాధ్యమైంది.

ప్రధాని సైతం వెదుక్కుంటూ వచ్చిన ఈ శక్తి పేరు పవన్ కళ్యాణ్.

ఆయన ప్రసంగం అలజడిఆయన ఆలోచన ఆశ ఆయన అడుగు మార్పు.

**ఆంధ్రప్రదేశ్ సీఎం తో పవన్ కళ్యాణ్ భావోద్వేగ బంధం**

జనసేన అధినేత పవన్ కళ్యాణ్ రాజకీయ ప్రయాణం ఎప్పుడూ తాను నమ్మిన విలువలతోనే సాగింది. పదవి కోసం గానీ, పార్టీ మనుగడ కోసం





గానీ ఆయన త్యాగం చేయలేదు. అదే కారణంగా ఆయన తీసుకున్న నిర్ణయాలు ప్రజల్లో, రాజకీయ వర్గాల్లో ప్రత్యేక చర్చకు దారితీశాయి.

టిడిపితో ఆయన జతకట్టడం కూడా ఒక వ్యూహం కంటే, ఒక నమ్మకం. ఎన్నోసార్లు ఆయన బహిరంగంగానే చెప్పిన విషయం – "చంద్రబాబు నాయుడు పరిపాలన, ఆయన పరిపాలనలోని దృక్పథం నాకిష్టమైంది" అని. అంటే అది పదవీ లాభాల కోసం తీసుకున్న నిర్ణయం కాదు, పరిపాలన పట్ల కలిగిన గౌరవం వల్ల తీసుకున్న మైత్రి.

ఇక మరో ముఖ్య కారణం – తాను అభిమానించే నాయకుడు అన్యాయంగా జైలులో ఉన్నప్పుడు, ఆ కుటుంబాన్ని చూసి ఆయన గుండె మరిగి పోయింది. ఆ కష్టకాలంలో చంద్రబాబు కుటుంబానికి అండగా నిలబడి, ఒక సోదరుడిలా దగ్గరయ్యాడు. రాజకీయ సంబంధం కంటే ఇది ఒక ఫ్యామిలీ బాండింగ్ అయింది.ఆ సానుభూతి, ఆ దగ్గరత ఇవన్నీ కలిపి పవన్ కళ్యాణ్‌కి టిడిపితో ఉన్న బంధాన్ని ఒక భావోద్వేగ అనుబంధంగా మార్చాయి. అందుకే ఈ కూటమి లెక్కలకోసమైనది కాదు, ఒకరినొకరు నమ్ముకున్న బంధం.

"పదవుల కోసం కాదు పరిపాలనపై నమ్మకం, అన్యాయం ఎదుర్కొంటున్న కుటుంబంపై అభిమానంతో దగ్గరయ్యాను" అని పవన్ కళ్యాణ్ చెప్పిన మాటలు ఈ అనుబంధానికి సాక్ష్యం.

**అన్నయ్య తో అనుబంధం......** మన సమాజంలో అన్నదమ్ముల బంధం అనేది అమూల్యం. కానీ నేటి పరిస్థితుల్లో ఆ బంధం ఆస్తుల కోసం, పదవుల కోసం విచ్ఛిన్నం అవుతున్న దృశ్యాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. సొంత అన్నదమ్ములు ఒకరినొకరు దూషించుకునే, కోర్టుల్లో కేసులు వేసుకునే ఘటనలు తరచూ వినిపిస్తున్నాయి.

ఇలాంటి కాలంలో పవన్ కళ్యాణ్ తన అన్నయ్య చిరంజీవి గారిపై చూపించిన గౌరవం, అనుబంధం ఒక పెద్ద సందేశం. డిప్యూటీ సీఎంగా ప్రమాణ స్వీకారం చేసిన పవన్ కళ్యాణ్, తన అన్నయ్య చిరంజీవి గారి పాదాభివందనం చేయడం కేవలం కుటుంబ గౌరవం మాత్రమే కాదు – అది సమాజానికి ఒక ప్రేరణాత్మక సందేశం."అన్నదమ్ములు అంటే ఇలా ఉండాలి" అని చూపించిన ఆ దృశ్యం అందరి గుండెల్ని తాకింది.

అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా, తనకంటే పెద్ద అన్నయ్యను మొదటిస్థానంలో పెట్టడం అనేది నేటి రాజకీయాల్లో చాలా అరుదైన విషయం.

**ఆయన ఆచరణతో చెప్పిన సందేశం ఏమిటంటే**



"పదవులు తాత్కాలికం బంధాలు శాశ్వతం.
ఆస్తి కోసం కాదే అనుబంధం కోసం అన్నదమ్ములు నిలవాలి."
ఈ సంఘటన అందరికీ ఒక మేలుకొలుపు.

కుటుంబం అంటే గౌరవం, బంధం అంటే భరోసా, అన్నదమ్ములు అంటే ఆశ్రయం అని పవన్ కళ్యాణ్ చూపించి నిరూపించారు

**బాబాయే నా బెస్టుఫ్రెండ్ :రాంచరణ్**

తెలుగు సినీ ప్రపంచంలో ఎన్నో అన్నదమ్ముల జంటలు చూశాం. కానీ బాబాయి – కొడుకు అనుబంధం అంత ప్రత్యేకంగా రేఖలించబడిన ఉదాహరణలు చాలా తక్కువ. పవన్ కళ్యాణ్ %–% రామ్‌చరణ్ బంధం అలాంటి ఒక ముద్దైన కథ.రామ్‌చరణ్ చిన్ననాటి నుంచే పవన్ కళ్యాణ్ దగ్గర ఎంతో సౌలభ్యం, స్నేహం, ఆటపాటలు పంచుకున్నాడు. కుటుంబంలో 'ఫన్ మాన్' ఎవరో అంటే అందరూ పవన్ కళ్యాణ్ వైపు చూపుతారు. చరణ్ కళ్లలో పవన్ ఒకే ఒక్కరు బాబాయి మాత్రమే కాదు, బెస్ట్ ఫ్రెండ్ కూడా.సినిమా సెట్స్‌లో కానీ, ఫ్యామిలీ గెటు–గెదర్స్‌లో కానీ, వీరిద్దరి మధ్య ఉండే సంభాషణలు చుట్టూ ఉన్నవారిని నవ్వుల్లో ముంచేస్తాయి. పవన్ చేసే చిన్న చిన్న జోకులు, ఎటూ తేలికగా చెప్పే ఫన్నీ డైలాగులు, రామ్‌చరణ్ కేకలు వేస్తూ నవ్వడం ఇవన్నీ ఫ్యామిలీలో ఒక ఫ్రెష్ ఎనర్జీని తీసుకొస్తాయి.అయితే ఈ బంధం కేవలం ఫన్నీ క్షణాలకే పరిమితం కాదు. అవసరమైనప్పుడు పవన్ కళ్యాణ్ రామ్‌చరణ్‌కు ఒక స్నేహితుడిలా మార్గనిర్దేశనం చేశాడు, ఒక తండ్రిలా కాపాడాడు. "మనం ఎక్కడ ఉన్నా, ఎలాంటి స్థాయిలో ఉన్నా, మనసు మంచిగా ఉంచుకోవాలి" అనే సూత్రం పవన్ నుంచి రామ్‌చరణ్ నేర్చుకున్న అతిపెద్ద పాఠం.

'మగధీర' తర్వాత రామ్‌చరణ్ స్టార్‌డమ్ ఆకాశాన్ని తాకినా, తన బాబాయిని చూసినప్పుడు ఇంకా చిన్నపిల్లాడిలా మెలిగిపోతాడు. పవన్ కూడా చరణ్ సక్సెస్ చూసినప్పుడల్లా గర్వంగా, ఆనందంగా మెల్లిగా చిరునవ్వు చిందిస్తాడు.ఇద్దరి లైఫ్‌స్టైల్ కూడా భిన్నం. పవన్ కళ్యాణ్ ఒక సాధారణ మనిషిలా ఉండటాన్ని ఇష్టపడతాడు, రామ్‌చరణ్ గ్లోబల్ స్టార్‌గా మెరిసిపోతాడు. కానీ ఇద్దరినీ కలిపే దారమే కుటుంబం, ప్రేమ, మనసు.ఈ బాబాయి కొడుకు బంధం ఎప్పటికీ తెలుగు సినిమా అభిమానుల గుండెల్లో చిరస్మరణీయంగా నిలుస్తుంది. ఎందుకంటే ఇది కేవలం సినీ ఫ్యామిలీ స్టోరీ కాదు, ప్రతి ఇంట్లో ఉండే బాబాయి %–% కొడుకు అనుబంధాన్ని గుర్తు చేసేది.

**పవన్ కళ్యాణ్ -తెలుగు నేలలో చేగువేరా**

చేగువేరా – లాటిన్ అమెరికా ప్రజలకు విప్లవ దీపం.
పవన్ కళ్యాణ్ –తెలుగు ప్రజలకు ఆశాకిరణం.

చేగువేరా తన కాలంలో అణచివేత, అన్యాయం చూసి వైద్యుడి స్థానం వదిలి గెరిల్లా పోరాటం ఎంచుకున్నాడు. పవన్ కళ్యాణ్ కూడా అదే విధంగా సినిమా అనే సౌకర్యవంతమైన జీవితం వదిలి, ప్రజల కోసం, వారి సమస్యల కోసం, విప్లవాత్మక రాజకీయ మార్గం ఎంచుకున్నాడు. ఆయనకు విప్లవం అంటే కేవలం రక్తపాతం కాదు, చైతన్యం కలిగించడం, నిజం చెప్పడం, సమాజం మారాలని ప్రేరేపించడం.

**"పుస్తకాలు చదివే నాయకుడు"**


చేగువేరా ఒక వైద్యుడు, రచయిత, తత్త్వవేత్త.
పవన్ కళ్యాణ్ కూడా ఒక ఆలోచనా పూర్వక వ్యక్తి.

ఆయన చేతిలో తరచుగా కనిపించే పుస్తకాలు, ఆయన ప్రసంగాల్లో వినిపించే చరిత్రాత్మక ఉదాహరణలు – ఇవన్నీ ఆయనను సాధారణ నటుడిగా కాకుండా, అభ్యసించే విప్లవకారుడిగా నిలబెట్టాయి.

పవన్ కళ్యాణ్ కి మాస్ ఇమేజ్ ఉంది, అయితే ఆయన మాటల్లో కోపం కన్నా ప్రేమ ఎక్కువ ఉంటుంది.

"జనం కోసం బతకాలి, వారి కోసం త్యాగం చేయాలి" అని నమ్ముతాడు. చేగువేరా కూడా తన జీవితాన్ని "మానవత్వం కోసం" అంకితం చేశాడు. అందుకే, ఈ ఇద్దరి హృదయం ప్రజల పక్షానే కొట్టుకుంది.

చేగువేరా ఫోటో ఈ రోజు కూడా ప్రపంచ యువత గోడలపై, టీషర్ట్లపై ఉంటుంది.అదేలా పవన్ కళ్యాణ్ కూడా ప్రతి ఫ్యాన్ హృదయంలో ఒక ఐకాన్, ఒక విప్లవ చిహ్నం.ఆయన సినిమా ఫైట్ చూస్తే గూస్‌బంప్స్ వస్తాయి, ఆయన ప్రసంగం వింటే కళ్లలో కన్నీళ్లు తడుస్తాయి.ఇద్దరిలోనూ ఒకే లక్షణం – ప్రజల కోసం నిస్వార్థ పోరాటం.చేగువేరా రాజకీయం అంటే అధికారాన్ని కాపాడుకోవడం కాదు, ప్రజల కోసం బలమైన మార్పు తేవడం అని నమ్మాడు.పవన్ కళ్యాణ్ కూడా స్వచ్ఛమైన రాజకీయాల కోసం, కులం–మతం లేని సమాజం కోసం, సత్యం–న్యాయం కోసం తపన పడుతున్నాడు. ఆయనను చూసి చాలా మంది "ఇదే నిజమైన విప్లవకారుడు" అంటున్నారు.




# మార్పు మన ఇంటినుంచే మొదలు కావాలి

## నటి కృతి సనన్ వెల్లడి

హీరోయిన్ కృతి సనన్ మరో ఘనత సాధించారు. 'ఐక్యరాజ్యసమితి పాపులేషన్ ఫండ్' ఇండియాకు లింగ సమానత్వ గౌరవ రాయబారిగా ఎంపికయ్యారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ చిత్ర పరిశ్రమలో లింగ వివక్షపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఇండస్ట్రీలో హీరోలకు ఉన్నన్ని సౌకర్యాలు హీరోయిన్‌లకు ఉండవని ఆమె తెలిపారు. సౌకర్యాల విషయంలోనే కాదు.. నటీనటులను గౌరవించడంలోనూ అసమానత చూపుతారు. హీరోలకు పెద్దకార్లు, విలాసవంతమైన గదులు కేటాయిస్తారు. ఇది చాలా చిన్న విషయాలే కావచ్చు. కానీ, అలా ఎందుకు చేస్తారని బాధపడతాను. కేవలం కార్లు, సౌకర్యాల గురించే కాదు మహిళలను తక్కువ చేసి చూడడం గురించి నేను మాట్లాడుతున్నాను. హీరోలతో సమానమైన గౌరవానికి మేం కూడా అర్హులమే. షూటింగ్ విషయంలోనూ ఇలానే జరుగుతుంది. హీరోలు సెట్స్‌కు ఆలస్యంగా వస్తారు. కానీ, హీరోయిన్లు మాత్రం -టైం కంటే ముందే వెళ్లి వారి కోసం ఎదురుచూస్తూ ఉండాలి. అసిస్టెంట్ డైరెక్టర్లు నన్ను ముందే సెట్స్‌కు రావాలని పిలుస్తారు. హీరోలకు మాత్రం ఆ మాట చెప్పలేరు. ఇలాంటి ఆలోచనా విధానంలోనే మార్పు రావాలని కృతిసనన్ అభిప్రాయపడ్డారు. ఇక తన తల్లి గురించి కృతి కొన్ని విషయాలను ప్రస్తావించారు. ఆమె ఎంతో కష్టపడి ఉన్నతస్థాయికి వచ్చినట్లు- తెలిపారు. మా అమ్మ పెరిగిన వాతావరణంలో పురుషులను ఎక్కువగా గౌరవించేవారు. మహిళలు అంటే కేవలం వంట గదికే పరిమితం అని భావించేవారు. ఈత, నృత్యం నేర్చుకోవాలని ఆమె అప్పట్లో ఎన్నో కలలు కన్నది.. కానీ, కుదర్లేదు. చదువు కోసం పోరాటం చేసింది. ఇప్పుడు ఆమె ప్రొఫెసర్. ఆ పోరాటస్ఫూర్తితోనే నన్ను, నా సోదరిని పెంచింది. మాకు ఎలాంటి నిబంధనలు పెట్టకుండా స్వేచ్ఛనిచ్చిందని తెలిపారు. మార్పు ముందు ఇంట్లో నుంచే ప్రారంభం కావాలని కృతి అన్నారు.

# గంజాయి స్మగ్లింగ్ ఆధారంగా ఘాటి

## పుష్పతో పోలుస్తూ నెట్టింట కామెంట్స్




బాహుబలి, అరుంధతి తర్వాత 'ఘాటి'తో మరోసారి తన పవర్ చూపేందుకు అనుష్క సిద్ధమయ్యారు. క్రిష్ జాగర్లమూడి దర్శకత్వంలో ఆమె నటించిన ఈ చిత్రం సెప్టెంబర్ 5న ప్రేక్షకుల ముందుకురానుంది. అయితే, ఈ సినిమా ట్ఐలర్ విడుదలైన నాటినుంచి అనుష్క నటనను పుష్పలోని అల్లు అర్జున్ పాత్రతో పోలుస్తూ కొన్ని పోస్టులు వెలువెడుతున్నాయి. ఈ సినిమాలో అనుష్క గంజాయి స్మగ్లింగ్ చేసే ఘాటి శీలావతిగా కనిపించున్నారు. తాము చేస్తున్న పని తప్పని తెలుసుకొని ఆ నేర వృత్తి నుంచి బయటకొచ్చి.. గంజాయి ముఠాను నడిపించే వ్యవస్థపై తిరుగుబాటు- చేసే పవర్‌ఫుల్ పాత్రగా క్రిష్ దీన్ని తీర్చిదిద్దారు. 'పుష్ప'లోనూ ఎర్ర చందనం స్మగ్లింగ్ చేసే పాత్రలో అల్లు అర్జున్ కనిపించిన విషయం తెలిసిందే. తాజా ఇంటర్వ్యూలో అనుష్క ఈ క్రాస్ ఓవర్‌పై స్పందించారు. ఇది చాలా మంచి ఐడియా అని.. అదే జరిగితే ఆడియన్స్‌కు థ్రిల్ ఖాయమన్నారు. క్రిష్ దర్శకత్వంలో మరోసారి నటించడంపై అనుష్క స్పందించారు. వేదం సినిమాలో సరోజ పాత్ర ఇప్పుడు 'ఘాటి'లో శీలావతి.. రెండింటినీ నేను ఎప్పటికీ మర్చిపోలేను. క్రిష్ నన్ను నమ్మి ఇలాంటి అవకాశం ఇవ్వడం గౌరవంగా ఉంది. 2023లో నాకు 'ఘాటి' గురించి చెప్పారు. ఆసక్తిగా అనిపించింది. నా కెరీర్‌లో గుర్తుండిపోయే పాత్రల్లో ఇదీ ఒకటవుతుందని తెలిపారు. 'పుష్ప', 'ఘాటి'లపై దర్శకుడు క్రిష్ తాజాగా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడారు. నేను ఏ సినిమా తీసినా సొసైటీ-పై నిబద్ధతతోనే తీస్తాను. 'పుష్ప' సినిమా ఒక వ్యక్తి స్వాగ్‌ను చూపుతూ తీసిన చిత్రం. అల్లు అర్జున్ అందులో అద్భుతంగా నటించారు. సుకుమార్ దాన్ని గొప్పగా చిత్రీకరించారు. వైల్డ్‌ఫైర్ అనే దాన్ని ప్రపంచానికి చూపించారు. అది ఒకతరహా.. 'ఘాటి' మరో రకమైన చిత్రం. ప్రస్తుతం సమాజంలో గంజాయి వల్ల ఎన్నో ఘోరాలు జరుగుతున్నాయి. ఈ గంజాయి స్మగ్లింగ్ వెనక చాలా జరుగుతుంది. దీనికి ఎంతోమంది బలైపోతున్నారు. ఈ అంశంపై నేను దీన్ని రూపొందించానని తెలిపారు.

# పవన్ బర్త్ డే స్పెషల్... 'ఓజీ' నుంచి అదిరిపోయే గ్లింప్స్...



పవర్ స్టార్ పవన్ కల్యాణ్ పుట్టినరోజు సందర్భంగా ఆయన అభిమానులకు 'ఓజీ' చిత్ర బృందం అదిరిపోయే కానుకను అందించింది. ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఈ సినిమా నుంచి ఓ పవర్‌ఫుల్ గ్లింప్స్‌ను మంగళవారం విడుదల చేసింది. ఈ గ్లింప్స్, సినిమాపై ఉన్న అంచనాలను అమాంతం పెంచేసింది. ప్రస్తుతం ఈ వీడియో సోషల్ మీడియాలో ట్రెండింగ్‌లో ఉంది.
యువ దర్శకుడు సుజీత్ దర్శకత్వంలో ఈ చిత్రం గ్యాంగ్‌స్టర్ యాక్షన్ డ్రామాగా తెరకెక్కుతోంది. తాజాగా విడుదల చేసిన గ్లింప్స్‌లో పవన్ కల్యాణ్‌ను మునుపెన్నడూ చూడని రీతిలో అత్యంత పవర్‌ఫుల్‌గా చూపించారు. విజువల్స్, నేపథ్య సంగీతం సినిమా ఏ స్థాయిలో ఉండబోతోందో తెలియజేస్తున్నాయి. అభిమానుల నుంచి ఈ గ్లింప్స్‌కు అద్భుతమైన స్పందన వస్తోంది.
ఈ సినిమాలో పవన్ కల్యాణ్ సరసన ప్రియాంక అరుల్ మోహన్ హీరోయిన్‌గా నటిస్తుండగా, బాలీవుడ్ నటుడు ఇమ్రాన్ హష్మీ ప్రతినాయకుడి పాత్రలో కనిపించనున్నారు. అర్జున్ దాస్, ప్రకాశ్ రాజ్ వంటి ప్రముఖ నటులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. డీవీవీ ఎంటర్‌టైన్‌మెంట్ పతాకంపై డీవీవీ దానయ్య ఈ చిత్రాన్ని భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. తమన్ సంగీతం అందిస్తున్నారు. కాగా, ఈ చిత్రాన్ని సెప్టెంబర్ 25న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయనున్నారు.


# అనిరుధ్ చేతుల్లోకి ఖైదీ-2 సంగీతం

తమిళ హీరో కార్తీ, తమిళ దర్శకుడు లోకేష్ కనగరాజ్ కాంబోలో వచ్చిన బ్లాక్‌బస్టర్ యాక్షన్ థ్రిల్లర్ ఖైదీ . 2019లో విడుదలైన ఈ చిత్రం కార్తీ కెరీర్‌లో మంచి విజయాన్ని నమోదు చేసింది. అయితే ఈ సినిమాకు సీక్వెల్ ఎప్పుడు రాబోతుందా అని ప్రేక్షకులు ఎదురుచూస్తున్న విషయం తెలిసిందే. కూలీ సినిమా విడుదల తర్వాత ఖైదీ 2 ఉండబోతుందని దర్శకుడు లోకేష్ కనగరాజ్ ఇప్పటికే ప్రకటించాడు. దీంతో త్వరలోనే ఈ సినిమా సెట్స్ మీదకి వెళ్లనుంది. అయితే ఈ సినిమా సంగీత దర్శకుడికి సంబంధించిన ఒక విషయం ప్రస్తుతం హాట్‌టాప్‌కిగా మారడంతో పాటు- అభిమానులలో అందోళనకి గురిచేస్తుంది. ఇంతకీ ఆ విషయం ఏమిటంటే..తాజాగా ఒక ఇంటర్వ్యూలో పాల్గోన్న దర్శకుడు లోకేష్ కనగరాజ్ మాట్లాడుతూ.. తన తదుపరి సినిమాలన్నింటికీ అనిరుధ్ రవిచందర్‌తోనే కలిసి పనిచేస్తానని సంచలన ప్రకటన చేశాడు. అనిరుధ్ రిటైర్ అయ్యేంతవరకు మరొకరితో పనిచేయబోనని లోకేష్ తెలిపాడు. దీంతో లోకేష్ చేసిన వ్యాఖ్యలు 'ఖైదీ' అభిమానులను ఆందోళనకు గురిచేస్తున్నాయి. 'ఖైదీ' మొదటి భాగం బ్లాక్ బస్టర్ హిట్ కావడానికి ముఖ్య కారణం సంగీత దర్శకుడు సామ్ సి.ఎస్ అందించిన బ్యాక్‌గ్రౌండ్ స్కోర్. పాటలు లేని ఈ చిత్రానికి సామ్ అందించిన బీజీఎం ప్రాణం పోసింది. ముఖ్యంగా కార్తీ బిర్యానీ తినే సీన్‌లో వచ్చే బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అయితే సినిమాకే హైలైట్‌గా నిలిచింది. దీంతో 'ఖైదీ 2'లో కూడా సామ్ సి.ఎస్. మ్యాజిక్‌ను మరోసారి చూస్తామని అభిమానులు ఆశించారు. అయితే సడన్‌గా లోకేష్ మాత్రం నేను అనిరుధ్‌తో తప్ప ఇంకా ఎవరితో పని చేయనని చెప్పడం మూవీ లవర్స్‌ని అందోళన పరుస్తుంది. అనిరుధ్ గొప్ప సంగీత దర్శకుడే అయినప్పటికీ 'ఖైదీ' మొదటి భాగంలో సామ్ సి.ఎస్. సృష్టించిన బీజీఎం స్థాయిని ఆయన అందుకోగలరా అని అభిమానులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. దీంతో పాటు- 'ఖైదీ 2' చిత్రం మరింత ఆలస్య మయ్యే అవకాశాలు ఉన్నాయని కూడా వార్తలు వస్తున్నాయి. లోకేష్ 'కూలీ' తర్వాత రజనీకాంత్, కమల్ హాసన్‌లతో ఒక భారీ ప్రాజెక్ట్‌ను రూపొందించే పనిలో ఉన్నారని, అలాగే నటు-డిగా కూడా అరంగేట్రం చేయబోతున్నారని తెలుస్తోంది. ఈ నేపథ్యంలో 'ఖైదీ 2' ఎప్పుడు మొదలవుతుందనేది ఆసక్తికరంగా మారింది.



## బాలీవుడ్ సినిమా ప్రకటించిన వర్మ..

# మనోజ్ బాజ్‌పేయ్‌తో వర్మ హారర్ కామెడీ!




ఒకప్పుడు తన సినిమాలతో భారతీయ చిత్ర పరిశ్రమలో కొత్త ట్రెండ్ సృష్టించిన సంచలన దర్శకుడు రామ్ గోపాల్ వర్మ మళ్లీ తన పాత ఫామ్‌ను అందుకునే ప్రయత్నంలో ఉన్నారు. చాలా కాలం తర్వాత బాలీవుడ్‌లో ఓ ఆసక్తికరమైన ప్రాజెక్టును ప్రకటించారు. తన కెరీర్‌లో మైలురాయిగా నిలిచిన 'సత్య' చిత్ర హీరో మనోజ్ బాజ్‌పేయ్‌తో కలిసి ఆయన మరోసారి పనిచేయబోతున్నారు. వీరిద్దరి కలయికలో 'పోలీస్ స్టేషన్ మే భూత్' అనే హారర్ కామెడీ సినిమా రాబోతున్నట్లు వర్మ అధికారికంగా వెల్లడించారు. ఈ చిత్రంలో మనోజ్ బాజ్‌పేయ్ సరసన కథానాయికగా జెనీలియా నటించనుంది. సినిమా కథాంశాన్ని కూడా వర్మ స్వయంగా తెలిపారు. ఓ పోలీస్ స్టేషన్‌లో ఎన్‌కౌంటర్ స్పెషలిస్ట్ చేతిలో హతమైన గ్యాంగ్‌స్టర్, దెయ్యంగా మారి అక్కడే తిరుగుతుంటే ఎలాంటి విచిత్ర పరిస్థితులు ఏర్పడతాయనే ఆసక్తికరమైన పాయింట్‌తో ఈ సినిమాను తెరకెక్కిస్తున్నట్లు వివరించారు.

# 100 కోట్ల దిశగా 'లోకా' ..



కల్యాణి ప్రియదర్శన్ .. 2017లోనే వెండితెరపైకి అడుగుపెట్టింది. అప్పటి నుంచి తనకి నచ్చిన కథలను మాత్రమే ఎంచుకుంటూ ముందుకు వెళుతోంది. తండ్రి ప్రియదర్శన్ గొప్ప దర్శకుడు అయినప్పటికీ, తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపును కోరుకుంటూ అడుగులు వేస్తోంది. అందువల్లనే ఆమె కెరియర్ కాస్త స్లోగా ఉందేమో అని కూడా అనిపించకమానదు. అలాంటి కల్యాణికి ఇప్పుడు ఒక ఒక భారీ హిట్ తగిలిందనే అనుకోవాలి. ఆ సినిమా పేరే 'లోకా: చాప్టర్ 1- చంద్ర'. డొమినిక్ అరుణ్ దర్శకత్వం వహించిన ఈ సినిమా, ఆగస్టు 28వ తేదీన థియేటర్లకు వచ్చింది. కల్యాణి ప్రియదర్శన్ తో పాటు నెస్లెన్ .. శాండీ ప్రధానమైన పాత్రలను పోషించిన ఈ సినిమా, రిలీజ్ రోజునే హిట్ టాక్ తెచ్చుకుంది. కాన్సెప్ట్ కొత్తగా ఉందని చెప్పుకుంటున్నారు. జేక్స్ బిజోయ్ అందించిన నేపథ్య సంగీతం ఈ సినిమాకి ప్రధానమైన బలంగా నిలిచిందనే టాక్ వినిపిస్తోంది. విడుదలైన 4 రోజుల్లోనే ఈ సినిమా రికార్డుస్థాయి వసూళ్లను రాబట్టడం విశేషం.